# వరల్డ్ అథారిటీ (విశ్వాధికారి) బాబా యొక్క డైరెక్ట్ పిల్లలం అనే స్మృతిని ప్రత్యక్షంగా ఉంచుకుని సర్వ శక్తులను ఆజ్ఞతో నడిపించండి .... 18-1-04

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరు స్నేహ సాగరంలో లీనమై ఉన్నారు. అందరి మనస్సులో విశేషంగా బ్రహ్మాబాబా యొక్క స్మృతి ప్రత్యక్షంగా ఉంది. అమృతవేళ నుండి సాకారపాలన పొందిన రత్నాలు మరియు వెనువెంట అలౌకిక పాలన పొందిన రత్నాలు ఇద్దరి మనస్సు యొక్క స్మృతి మాలలు బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. అందరి మనస్సులో బాప్‌దాదా స్మృతి యొక్క చిత్రం కనిపిస్తుంది. మరియు బాబా యొక్క మనస్సులో పిల్లలందరి స్నేహంతో నిండిన మనస్సు ఇమిడి ఉంది. అందరి మనస్సు నుండి ఒకే స్నేహగీతం వినిపిస్తుంది - నా బాబా! అని. మరియు బాబా యొక్క మనస్సు నుండి ఇదే పాట వస్తుంది - నా మధురాతి మధురమైన పిల్లలూ! అని. స్వతహాగా వచ్చే ఈ పాట, అనంతమైన ఈ పాట ఎంతో ప్రియంగా ఉంటుంది! బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క స్నేహ స్మృతికి రిటన్‌గా మనస్సు యొక్క స్నేహంతో నిండిన కోటానుకోట్లరెట్లు ఆశీర్వాదాలు ఇస్తున్నారు.

బాప్‌దాదా చూస్తున్నారు - ఇప్పుడు కూడా దేశం లేక విదేశం యొక్క పిల్లలు స్నేహ సాగరంలో లవలీనమై ఉన్నారు. ఈ స్మృతి దినోత్సవం విశేషంగా పిల్లలను సమర్ధంగా చేసే రోజు. ఈరోజు విశేషంగా పిల్లలకు బ్రహ్మాబాబా ద్వారా కిరీటధారణ జరిగిన రోజు. బ్రహ్మాబాబా నిమిత్తపిల్లలకు విశ్వ సేవాభాద్యత అనే కిరీటాన్ని పెట్టారు. స్వయం గుప్తం అయ్యారు మరియు పిల్లలను సాకారస్వరూపంలో నిమిత్తంగా చేసి స్మృతితిలకం పెట్టారు. తన సమానంగా అవ్యక్త ఫరిస్తా స్వరూపం యొక్క ప్రకాశకిరీటాన్ని పెట్టారు. తను చేయించేవారిగా అయ్యి పిల్లలను చేసేవారిగా తయారుచేశారు. అందువలనే ఈ రోజుని స్మృతిదినోత్సవం మరియు సమర్ధ దినోత్సవం అంటారు. కేవలం స్మృతియే కాదు సర్వ స్మృతులు పిల్లలకు వరదాన రూపంలో బాబా ఇచ్చారు. బాప్‌దాదా పిల్లలందరినీ సర్వ స్మృతి స్వరూపంగా చూస్తున్నారు. మాష్టర్ సర్వశక్తివాన్ స్వరూపంలో చూస్తున్నారు. శక్తివంతులుగా కాదు, మాష్టర్ సర్వశక్తివాన్ స్వరూపంలో చూస్తున్నారు. సర్వశక్తులు బాబా ద్వారా ప్రతి పిల్లవానికి వరదాన రూపంలో లభించాయి. దివ్యజన్మ తీసుకుంటూనే బాప్‌దాదా వరదానం ఇచ్చారు - సర్వశక్తివాన్‌భవ! ఈ శక్తులను వరదాన రూపంతో కార్యంలో ఉపయోగించండి. ప్రతి పిల్లవానికి వరదానం లభించింది కానీ కార్యంలో ఉపయోగించడంలో నెంబర్‌వార్ అవుతున్నారు. ప్రతి శక్తి యొక్క వరదానాన్ని సమయానుసారం ఆజ్ఞ చేయగలుగుతున్నారా!

వరదాత యొక్క వరదాన స్వరూపంగా అయ్యి సమయానుసారం ఏ శక్తిని ఆర్డర్ చేసినా అది హాజరవ్వవలసిందే. వరదాన ప్రాప్తి యొక్క స్మృతి స్వరూపంగా అయ్యి మీరు ఆర్డర్ చేస్తే సమయానికి శక్తి కార్యంలోకి రాకపోవటం అనేది జరగదు. కానీ యజమానిగా అయ్యి మాష్టర్ సర్వశక్తివాన్ స్మృతి యొక్క సీట్‌పై సెట్ అవ్వాలి. సీట్‌పై సెట్ అవ్వకుండా ఏదీ మీ ఆజ్ఞను అంగీకరించదు. పిల్లలు అంటుంటారు - మేము బాబాని స్మృతి చేయగానే బాబా హాజరవుతారు. భగవంతుడైన యజమాని హాజరైపోతున్నారు అయితే ఇక శక్తులు ఎందుకు హాజరవ్వవు? విధిపూర్వకంగా యజమానిగా అయ్యి అధికారంతో ఆర్డర్ చేయండి. సంగమయుగంలో విశేషంగా

Created by Universal Document Converter

పరమాత్మ యొక్క సంపదయే ఈ సర్వశక్తులు. ఆస్తి ఎవరికోసం ఉంటుంది? పిల్లల కోసమే ఆస్తి ఉంటుంది. కనుక అధికారం యొక్క స్మృతి స్వరూప సీట్‌పై సెట్ అయ్యి ఆర్డర్ చేయండి, శ్రమ ఎందుకు చేస్తున్నారు? "విశ్వానికి అధికారి అయిన బాబా యొక్క డైరెక్ట్ పిల్లలం" అనే స్మృతి యొక్క నషాను ప్రత్యక్షం చేయండి.

మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి – విశ్వాధికారానికి అధికారి ఆత్మను అనే ఈ స్మృతి స్వతహాగా ఉంటుందా? సదా ఉంటుందా లేక అప్పుడప్పుడు ఉంటుందా? ఈ సమయంలో అయితే అధికారం తీసుకోవ డానికే గొడవలు జరుగుతున్నాయి మరియు మీ అందరికీ పరమాత్మ అధికారం జన్మతోనే లభించింది. కనుక మీ అధికారం యొక్క సమర్ధతలో ఉండండి. స్వయం కూడా సమర్ధంగా ఉండండి మరియు సర్వాత్మలకు కూడా సమర్ధత ఇప్పించండి. సర్వాత్మలు ఈ సమయంలో సమర్ధత అంటే సర్వశక్తులతో బికారీగా ఉన్నారు, మీ జడచిత్రాల ముందు అడుగుతున్నారు. కనుక బాబా అంటున్నారు – ఓ సమర్ధ ఆత్మలూ! సర్వాత్మలకు శక్తి, సమర్ధతను ఇవ్వండి. దీనికొరకు కేవలం ఒక విషయం యొక్క ధ్యాస ప్రతి పిల్లవానికి చాలా అవసరం – దాని కొరకు బాప్‌దాదా సైగ కూడా చేశారు, బాబా ఫలితంలో చూస్తే చాలా మంది పిల్లల యొక్క సంకల్పం మరియు సమయం వ్యర్ధంగా పోతున్నాయి. ఏవిధంగా అయితే కరెంట్ యొక్క కనక్షన్ కొద్దిగా లూజ్ అయినా లేక లీక్ అయినా కాంతి సరిగా రాదు అదేవిధంగా ఈ వ్యర్ధ లీకేజ్ సదాకాలికంగా సమర్ధంగా ఉండనివ్వదు అందువలన వేస్ట్‌ని బెస్ట్‌లోకి మార్చుకోండి. పొదుపు యొక్క స్కీమ్ తయారుచేయండి.

మొత్తం రోజంతటిలో సమయం, సంకల్పం ఎంత వేస్ట్ (వ్యర్ధం) అయ్యాయి? బెస్ట్ (సమర్ధం)ఎంత అయ్యాయి? అని శాతం పరిశీలన చేసుకోండి. ఒకవేళ 40% 20% వ్యర్ధం ఉన్నా దానికి కూడా రక్షించుకోండి. కొద్దిగానే వేస్ట్ అవుతుంది మొత్తం రోజంతా మంచిగానే ఉంటుంది అని అనుకోకండి. కానీ ఈ వ్యర్ధం అనే అలవాటు చాలా సమయం నుండి అలవాటైపోయినకారణంగా చివరి సమయంలో మోసపోతారు. ఈ వ్యర్ధం నెంబర్‌వన్‌గా అవ్వనివ్వదు, నెంబర్‌వార్‌గా చేస్తుంది. బ్రహ్మాబాబా ప్రతిరోజూ రాత్రి తన పరిశీలన యొక్క దర్బార్ పెట్టుకునేవారు. ఎవరి దర్బార్ పెట్టేవారు? పిల్లల యొక్క దర్బార్ కాదు, తన కర్మేంద్రియాల యొక్క దర్బార్ పెట్టుకునేవారు. ఆర్డర్‌తో నడిపించేవారు – ఓ మనస్సు ముఖ్యమంత్రి! నీ నడవడిక మంచిగా లేదు, ఆర్డర్‌లో నడు. ఓ సంస్కారమా! ఆర్డర్‌లో నడు. పైకి, క్రిందకి (అలజడి) ఎందుకు అవుతున్నావు, కారణం చెప్పు, నివారణ చేయి ఇలా బాబా అఫీషియల్‌గా ప్రతి రోజు దర్బార్ పెట్టుకునేవారు. ఇలా మీ యొక్క దర్బార్ పెట్టుకోండి. స్వరాజ్యం యొక్క దర్బార్ పెట్టుకోండి. కొంతమంది పిల్లలు బాప్‌దాదాతో మధురాతి మధురమైన ఆత్మిక సంభాషణ చేస్తున్నారు, వ్యక్తిగతంగా చేస్తున్నారు, చెప్పమంటారా! కొంతమంది వ్యక్తిగతంగా అడుగుతున్నారు. మేము భవిష్యత్తులో ఏమౌతాము? మా యొక్క చిత్రం ఏమిటో చెప్పండి? అని. ఆదిలో జగదంబ మాతని పిల్లలందరు తమ యొక్క చిత్రం అడిగేవారు, మా చిత్రం ఎలా ఉంటుందో ఇవ్వండి అని. ఇది ఆది రత్నాలకు జ్ఞాపకం ఉండి ఉంటుంది. అలాగే బాబాతో కూడా ఆత్మిక సంభాషణ చేస్తూ తమ యొక్క చిత్రం అడుగుతున్నారు. మీ అందరికీ కూడా మా చిత్రం ఏమిటో తెలిస్తే బావుంటుంది అనిపిస్తుంది కదా! కానీ బాప్‌దాదా చెప్తున్నారు – బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవానికి ఒక విచిత్ర

Created by Universal Document Converter

దర్పణం ఇచ్చారు, ఆ దర్పణం ఏమిటి? వర్తమాన సమయంలో మీరు స్వరాజ్యాధికారులు కదా! స్వరాజ్యాధికారులేనా? అయితే చేతులు ఎత్తండి! కొద్ది మంది ఎత్తడం లేదు అంటే కొద్దిగా ఏమైనా ఉంది? మంచిది, స్వరాజ్యాధికారులే కదా,శుభాకాంక్షలు.

స్వరాజ్యాధికారం యొక్క చార్ట్‌యే మీ భవిష్య పదవి యొక్క ముఖం చూపించే దర్పణం. ఈ దర్పణం ఉందా? అందరికీ లభించింది కదా? క్లియర్‌గా (స్పష్టంగా) ఉందా? ఏవిధమైన నల్లమచ్చలు లేవు కదా! నల్ల మచ్చలు అయితే ఉండవు కానీ అప్పుడప్పుడు అద్దం వేడినీటి దగ్గర పెడితే మంచులా ఆవిరి పట్టేస్తుంది. అప్పుడు అద్దం సరిగా కనిపించదు. స్నానం చేసే సమయంలో ఈ విషయం గురించి అందరికీ అనుభవం ఉంటుంది. అదేవిధంగా ఇప్పటి వరకు ఏదైనా ఒక కర్మేంద్రియం అయినా పూర్తి కంట్రోల్‌లో లేకపోతే కంట్రోల్‌లో ఉంటుంది కానీ  అప్పుడప్పుడు ఉండకపోతే అది ఏ కర్మేంద్రియం అయినా కళ్ళు అయినా, నోరు అయినా, చెవులు అయినా, పాదాలు అయినా అప్పుడప్పుడు పాదాలు కూడా చెడు సాంగత్యం వైపు వెళ్ళిపోతాయి, కాళ్ళు కూడా కంట్రోల్‌లో ఉండవు కదా! అందరు కలిసి కూర్చున్నప్పుడు రామాయణ, భాగవత కథలు వింటూ ఉంటారు. వ్యర్థమైనవి, మంచి విషయాలు కూడా కాదు. ఇలా సంకల్పం మరియు సమయం సహితంగా ఏ కర్మేంద్రియం అయినా కంట్రోల్‌లో లేకపోతే స్వరాజ్యంలోనే కంట్రోల్ లేకపోతే విశ్వరాజ్యాన్ని ఎలా కంట్రోల్ చేస్తారు? రాజుగా ఎలా అవుతారు? అక్కడైతే అన్నీ యాక్యురేట్‌గా (విధిపూర్వకంగా) ఉంటాయి. కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ అన్నీ స్వతహాగా సంగమ యుగం యొక్క పురుషార్థానికి ప్రాలబ్ధ రూపంలో లభిస్తాయి. కనుక సంగమయుగం అంటే వర్తమాన సమయంలో ఒకవేళ కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ తక్కువగా ఉంటే, పురుషార్థం తక్కువగా ఉంటే ప్రాలబ్ధం ఏమి లభిస్తుంది? లెక్క పెట్టటంలో తెలివైనవారు కదా! ఈ దర్పణంలో మీ ముఖాన్ని చూసుకోండి. రాజుగా అయ్యే ముఖం కనిపిస్తుందా? రాయల్ ఫ్యామిలీలోకి వచ్చే ముఖం వస్తుందా? రాయల్ ప్రజలుగా అయ్యే ముఖం వస్తుందా? సాధారణ ప్రజలుగా అయ్యే ముఖం వస్తుందా ఏ ముఖం వస్తుంది? అనేది చూసుకోండి. చిత్రం లభించిందా? ఈ చిత్రంతో పరిశీలన చేసుకోవాలి. ప్రతి రోజు పరిశీలన చేసుకోవాలి ఎందుకంటే చాలా సమయం యొక్క పురుషార్థం చాలా సమయం యొక్క రాజ్యభాగ్యాన్ని ఇస్తుంది. మీరు ఒకవేళ అంతిమ సమయంలో బేహద్ వైరాగ్యం వచ్చేస్తుంది అని ఆలోచిస్తే అప్పుడది చాలా సమయం యొక్క పురుషార్థం అవుతుందా లేక కొద్ది సమయం యొక్క పురుషార్థం అవుతుందా? చాలా సమయం అని అనరు కదా! 21 జన్మలు పూర్తి రాజ్యాధికారి అవుతారా? సింహాసనంపై కూర్చోకపోయినా కానీ రాజ్యాధికారి అవుతారు కదా! ఇక్కడ చాలా సమయం యొక్క పురుషార్థానికి అక్కడ చాలా సమయం యొక్క ప్రాలబ్ధానికి సంబంధం ఉంది. అందువలన ఇప్పుడు ఇంకా వినాశనం యొక్క తారీఖు నిర్ణయం అవ్వలేదు ఎప్పుడవుతుందో తెలియదు అని సోమరిగా అవ్వవద్దు. 8 సంవత్సరాలలో అవుతుందో, 10 సంవత్సరాలలో అవుతుందో తెలియదు ముందు తయారైపోతాము ఇలా ఆలోచించకండి. విశ్వం యొక్క అంతిమ సమయం గురించి ఆలోచించే ముందు మీ జన్మ యొక్క అంతిమ సమయం గురించి ఆలోచించండి. ఈ సమయంలో నాకు మృత్యువు వస్తుంది అని ఎవరి దగ్గరైనా తారీఖు ఉందా! ఎవరి దగ్గరైనా ఉందా? లేదు కదా! విశ్వం యొక్క అంతిమం అనేది సమయానికి అయిపోతుంది కానీ మొదట మీ అంతిమ సమయం గురించి ఆలోచించుకోండి.

Created by Universal Document Converter

జగదంబ సరస్వతి యొక్క స్లోగన్ స్మృతి తెచ్చుకోండి ఆ స్లోగన్ ఏమిటి? ప్రతి ఘడియ అంతిమ ఘడియగా భావించండి. అకస్మాత్తుగా జరుగుతుంది. తారీఖు చెప్పరు. విశ్వం యొక్క వినాశనానికి మరియు మీ యొక్క అంతిమ సమయానికి తారీఖు చెప్పరు. అన్నీ అకస్మాత్తుగా జరిగే ఆటలు. కనుక స్వరాజ్యాధికారి రాజులూ! మీ యొక్క దర్బార్ పెట్టుకోండి. ఆర్డర్‌తో నడిపించుకోండి.

భవిష్యత్తులో లా అండ్ ఆర్డర్ రాజ్యం నడుస్తుంది అని మహిమ ఉంది. అక్కడ స్వతహాగానే ఉంటుంది. లవ్ మరియు లా రెండు బ్యాలెన్స్‌గా ఉంటాయి. స్వతహాగా ఉంటాయి. రాజా ఇది లా అని లా పాస్ చేయరు. ఈరోజులలో అందరు లా తయారు చేస్తున్నారు పోలీస్ వారు కూడా లా (నియమం) తీసుకుంటున్నారు కానీ అక్కడ లవ్ మరియు లా బ్యాలెన్స్‌గా ఉంటాయి. ఇప్పుడు సర్వశక్తివాన్ సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. ఈ కర్మేంద్రియాలు, శక్తులు, గుణాలు అన్నీ మీకు చిత్తం ప్రభూ! అంటూ హాజరవుతాయి. మోనం చేయవు. ఇప్పుడేమి చేస్తారు? మరలా స్మృతిదినోత్సవం సమయానికి ఏ సమారోహం జరుపుకుంటారు? ప్రతి జోన్ వారు సమారోహం జరుపు కుంటున్నారు కదా! సన్మానం యొక్క సమారోహాలు చాలా జరుపుకున్నారు. ఇప్పుడు సదా ప్రతి సంకల్పం మరియు సమయం యొక్క సఫలత సమారోహం జరుపుకోండి. వ్యర్థం సమాప్తి అవ్వాలి ఎందుకంటే మీరు సఫలతామూర్తి అవ్వటం ద్వారా ఆత్మలకు తృప్తి యొక్క సఫలత లభిస్తుంది. నిరాశతో ఉన్న నలువైపుల ఆశాదీపం వెలుగుతుంది. దేనిలోనైనా సఫలత వస్తే జ్యోతి వెలిగిస్తారు కదా! ఇప్పుడు విశ్వంలో ఆశాదీపం వెలిగించండి. ప్రతి ఆత్మలో ఏదోక నిరాశ ఉంది. నిరాశల కారణంగా అలజడిలో, భయంలో ఉన్నారు. కనుక ఓ అవినాశి దీపాలు! ఇప్పుడు ఆశా దీపాల దీపావళి జరుపుకోండి. మొదట స్వయం తర్వాత సర్వుల సేవ చేయాలి. విన్నారా! బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహం చూసి సంతోషిస్తున్నారు. స్నేహం విషయంలో శాతం బావుంది. మీరు ఇంత శ్రమ చేసి ఇక్కడకి ఎందుకు చేరుకున్నారు మిమ్మల్ని రైలు తీసుకువచ్చిందా? విమానం తీసుకువచ్చిందా? స్నేహం తీసుకు వచ్చింది. స్నేహం అనే విమానం ద్వారా చేరుకున్నారు. స్నేహంలో అయితే పాస్ అయిపోయారు. ఇప్పుడు సర్వశక్తివాన్ స్థితిలో మాస్టర్‌గా అవ్వాలి దానిలో పాస్ అవ్వాలి. ఈ ప్రకృతి, ఈ మాయ, ఈ సంస్కారాలు మీకు దాసీ అయిపోతాయి యజమాని ఏ ఆజ్ఞ ఇస్తారు అని ఎదురు చూస్తాయి.బ్రహ్మాబాబా కూడా యజమాని అయ్యి లోలోపలే సూక్ష్మ పురుషార్థం చేశారు ఆయన ఎలా సంపన్నంగా అయ్యారు అనేది మీకు తెలిసిందా? చిలుక ఎగిరిపోయింది. పంజరం ఎలా తెరుచుకుంది. సాకార ప్రపంచం యొక్క, సాకార తనువు యొక్క పంజరం తెరుచుకుంది చిలుక ఎగిరిపోయింది. ఇప్పుడు బ్రహ్మాబాబా కూడా చాలా దయ మరియు ప్రేమతో పిల్లలను తొందరగా రండి! ఇప్పుడే రండి! ఇప్పుడే రండి!! అని ఆహ్వానం చేస్తున్నారు. రెక్కలైతే లభించాయి కదా! అందరు ఒక సెకనులో మీ మనస్సులో ఈ డ్రిల్ చేయండి. ఇప్పుడిప్పుడే చేయండి. అన్ని సంకల్పాలు సమాప్తి చేయండి. ఓ బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా మేము నీ సమానంగా అవ్యక్త రూపధారి అయిపోయాము అని ఈ డ్రిల్ చేయండి. (డ్రిల్ చేయించారు)

**నలువైపుల ఉన్నటువంటి స్నేహి నుండి సమర్థులైన పిల్లలకు, నలువైపుల ఉన్నటువంటి సరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారి పిల్లలకు, నలువైపుల ఉన్న టువంటి మాస్టర్ సర్వశక్తివాన్ సీట్‌పై సెట్ అయ్యి ఉండే తీవ్ర పురుషార్థి పిల్లలకు, సదా యజమాని అయ్యి ప్రకృతిని, సంస్కారాలను,**

Created by Universal Document Converter

శక్తులను, గుణాలను ఆర్డర్ చేసే విశ్వ రాజ్యాధికారి పిల్లలకు, బాబా సమానంగా సంపూర్ణత మరియు సంపన్నత తీసుకువచ్చే దేశ, విదేశాలలో ప్రతి స్థానంలో కోనకోనల్లో ఉండే పిల్లలకు సమర్థ దినోత్సవం యొక్క బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మేము పూర్వీకులం మరియు పూజ్య ఆత్మలం అనే స్వమానంలో ఉంటూ విశ్వంలో ప్రతి ఆత్మని పాలన చేయండి. ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి... 2-2-04

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సర్వశ్రేష్ఠ ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు పూర్వీకులు మరియు పూజ్యులు కూడా! అందువలనే ఈ కల్పవృక్షానికి మీరందరు వేర్లు మరియు కాండం కూడా. కాండానికి మొత్తం చెట్లు యొక్క కొమ్మలతో, ఆకులతో స్వతహాగానే సంబంధం ఉంటుంది. అందరు మిమ్మల్ని మీరు అటువంటి శ్రేష్ఠాత్మగా, మొత్తం వృక్షానికి పూర్వీకులుగా భావిస్తున్నారా? ఎలా అయితే బ్రహ్మబాబాని గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ (తాతముత్తాతలకు కూడా తాత) అంటారో అదేవిధంగా మీరందరు కూడా ఆయనకి సహయోగి మాస్టర్ గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్స్. పూర్వీకులైన వారికి ఎంత స్వమానం ఉంటుంది! ఈ నషాలో ఉంటున్నారా? మొత్తం విశ్వంలో ఏ ధర్మాత్మలైనా కానీ సర్వాత్మలకు మీరు కాండం రూపంలో ఆధారమూర్తులు మరియు పూర్వీకులు. పూర్వీకులైన కారణంగా పూజ్యులు కూడా! పూర్వీకుల ద్వారా సర్వాత్మలకు స్వతహాగా శక్తి లభిస్తూ ఉంటుంది. పూర్వీకుల పని ఏమిటి? పూర్వీకుల పని - సర్వులను పాలన చేయటం. లౌకికంలో కూడా పూర్వీకుల ద్వారానే శారీరక శక్తి యొక్క పాలన, స్థూలభోజనం ద్వారా లేదా చదువు ద్వారా శక్తి నింపే పాలన జరుగుతుంది.. పూర్వీకులైన మీరు సర్వాత్మలను బాబా ద్వారా లభించిన శక్తుల ద్వారా పాలన చేయాలి. ఇప్పుడు సమయం అనుసరించి సర్వాత్మలను శక్తుల ద్వారా పాలన చేసే అవసరం ఉంది. ఈరోజులలో ఆత్మలలో దు:ఖం మరియు అశాంతి యొక్క అల ఉంది. మరి పూర్వీకులు మరియు పూజ్యాత్మలైన మీకు మీ వంశావళిపై దయ రావటంలేదా? ఈ రోజులలో వాతావరణంలో ఏదైనా అశాంతి యొక్క వాయుమండలం ఉంటే విశేషంగా మిలట్రీ వారు లేక పోలీసులు అలర్ట్ (సిద్ధం) అయిపోతారు అదేవిధంగా ఈ రోజులలో వాతావరణంలో పూర్వీకులైన మీరు స్వయాన్ని విశేషసేవకి నిమిత్తంగా భావిస్తున్నారా! మొత్తం విశ్వంలో ఆత్మలకు మేము నిమిత్తులము అనే స్మృతి ఉంటుందా? మొత్తం విశ్వంలో ఆత్మలకు ఈ రోజు మీ యొక్క శక్తి అవసరం. ఇలా మిమ్మల్ని మీరు బేహద్ విశ్వం యొక్క పూర్వ ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారా? విశ్వసేవ జ్ఞాపకం వస్తుందా లేక మీ సెంటర్స్ యొక్క సేవ జ్ఞాపకం వస్తుందా?

ఈరోజులలో ఆత్మలు పూర్వీకులైన మిమ్మల్ని పిలుస్తున్నారు. ప్రతి ఒక్కరు తమ తమ భిన్న భిన్న దేవీదేవతలను పిలుస్తున్నారు - రండి, దయ చూపించండి, కృప చూపించండి అని. మరి భక్తుల యొక్క పిలుపు వినిపిస్తుందా? వినిపిస్తుందా, లేదా? ఏ ధర్మాత్మలైనా కానీ వారిని కలుసు కుంటునప్పుడు మిమ్మల్ని మీరు సర్వాత్మలకు పూర్వీకులుగా భావించి కలుసుకుంటున్నారా?

Created by Universal Document Converter

వీరు కూడా పూర్వీకులైన మన కొమ్మలు, రెమ్మలు అని అనుభవం అవుతుందా! వారికి కూడా పూర్వీకులు అయిన మీరే శక్తిని ఇవ్వాలి. కల్పవృక్షం యొక్క చిత్రం ఎదురుగా తెచ్చుకోండి, మీ స్థానం ఎక్కడ ఉందో మిమ్మల్ని మీరు చూసుకోండి. వేర్లలో కూడా మీరే ఉన్నారు, కాండంలో కూడా మీరే ఉన్నారు. వెనువెంట పరంధామంలో కూడా పూర్వాత్మలైన మీ స్థానం బాబా వెంట మరియు బాబాకి సమీపంగా ఉంటుంది. తెలుసు కదా! ఈ నషాతో ఏ ఆత్మనైనా కలుసుకుంటే ప్రతి ధర్మాత్మను వీరు మనవారు అనే దృష్టితో చూస్తారు. పూర్వీకులం అనే నషాతో, స్మృతితో, వృత్తితో, దృష్టితో కలుసుకుంటే వారికి కూడా వీరు మనవారు అనే భావన అభ్యాసం అవుతుంది ఎందుకంటే మీరు అందరికీ పూర్వీకులు. ఈ విధమైన స్మృతితో సేవ చేస్తే ప్రతి ఆత్మ వీరు మా యొక్క పూర్వీకులు లేక ఇష్టులు మరలా మేము ఇప్పుడు కలుసుకుంటున్నాము అని అనుభవం అవుతుంది. అలాగే పూజ్యస్థితిలో కూడా మీకు జరిగే ఉన్నతమైన పూజ ఏ ధర్మాత్మకి, మహాత్మకి జరగదు. దేవీదేవతలైన మీ సమాన విధిపూర్వక పూజ జరగదు. పూజ్యులుగా అవుతారు కానీ మీ వంటి విధిపూర్వకమైన పూజ జరగదు. మీకు విధిపూర్వకమైన కీర్తన చేస్తారు, హారతి ఇస్తారు. పూర్వీకులైన మీరే ఈవిధమైన పూజ్యులుగా అవుతారు. మిమ్మల్ని మీరు ఈ విధంగా భావిస్తున్నారా? ఈవిధమైన నషా ఉందా? ఉందా నషా? ఎవరైతే మేము పూర్వీకులం అనే నషా మరియు స్మృతి ఉంటుంది అని భావిస్తున్నారో వారు చేతులు ఎత్తండి! ఉంటుందా? మంచిది. ఉంటుంది అనేవారు చేతులు ఎత్తారు చాలా మంచిది. ఇప్పుడు రెండవ ప్రశ్న అడుగుతున్నాను. సదా ఉంటుందా? ఉంటుందా? బాప్‌దాదా పిల్లలందరినీ ప్రతి ప్రాప్తిలో అవినాశిగా చూడాలనుకుంటున్నారు. అప్పుడప్పుడు కాదు. ఎందుకు? పిల్లలు జవాబు చాలా చతురంగా చెప్తున్నారు ఏమంటున్నారు? ఉంటుంది, మంచిగా ఉంటుంది కానీ... అప్పుడప్పుడు కొంచెం, కొంచెం ... అంటూ నెమ్మదిగా చెప్తున్నారు. బాబా కూడా అవినాశి, ఆత్మలైన మీరు కూడా అవినాశి కదా, ప్రాప్తులు కూడా అవినాశి, అవినాశి బాబా ద్వారా లభించే జ్ఞానం కూడా అవినాశి కనుక ధారణ ఎలా ఉండాలి? అవినాశిగా ఉండాలా లేక అప్పుడప్పుడు ఉండాలా? బాప్‌దాదా ఇప్పుడు సమయం యొక్క పరిస్థితి అనుసరించి సదా బేహద్ సేవలో బిజీగా చూడాలను కుంటున్నారు. ఎందుకంటే సేవలో బిజీగా ఉండటం ద్వారా అనేక రకాలైన అలజడుల నుండి రక్షించబడతారు. సేవ చేస్తున్నారు, ప్లాన్ తయారు చేస్తున్నారు మరియు ప్లాన్ ప్రకారం ప్రత్యక్షంలోకి కూడా తీసుకువస్తున్నారు, సఫలత కూడా పొందుతున్నారు కానీ బాప్‌దాదా ఒకే సమయంలో మూడు రకాలైన సేవలు కలిసి ఉండాలి అని కోరుకుంటున్నారు. కేవలం వాచా సేవయే కాదు, మనసాసేవ మరియు కర్మణా అంటే సంబంధ, సంపర్కాల యొక్క సేవ కూడా ఉండాలి. సేవాభావం ఉండాలి మరియు భావనతో కూడిన సేవ ఉండాలి. ఈ సమయంలో వాచా సేవ యొక్క శాతం ఎక్కువగా ఉంది, మనసా, సేవ ఉంది కానీ వాచా యొక్క శాతం ఎక్కువగా ఉంది. ఒకే సమయంలో మూడు సేవలు వెనువెంట జరగటం ద్వారా సేవలో ఎక్కువ సఫలత లభిస్తుంది.

బాప్‌దాదా విన్నారు – ఈ గ్రూప్‌లో రకరకాల వర్గాల వారు వచ్చారు అని. సేవ యొక్క ప్లాన్స్ మంచిగా తయారు చేస్తున్నారు, మంచిగా చేస్తున్నారు కానీ మూడు సేవలు కలవటం ద్వారా సేవ యొక్క వేగం మరియు వృద్ధి జరుగుతుంది. నలువైపుల నుండి పిల్లలు వచ్చారు ఇది చూసి బాప్‌దాదాకి సంతోషం అనిపిస్తుంది. క్రొత్త క్రొత్త పిల్లలు ఉత్సాహ, ఉల్లాసాలతో చేరుకున్నారు.

Created by Universal Document Converter

ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరినీ సదా నిర్విఘ్నరూపంలో చూడాలను కుంటున్నారు, ఎందుకు? ఎప్పుడైతే నిమిత్తంగా అయిన మీరు నిర్విఘ్న స్థితిలో స్థితులవుతారో అప్పుడే విశ్వంలో సర్వాత్మలను సమస్యల నుండి నిర్విఘ్నంగా చేయగలరు. దీనికొరకు విశేషంగా రెండు విషయాలపై అండర్‌లైన్ చేసుకోండి. చేస్తున్నారు కానీ ఇంకా అండర్‌లైన్ చేసుకోండి (ధ్యాస పెట్టుకోండి). ఒకటి – ప్రతి ఆత్మను ఆత్మికదృష్టితో చూడండి. ఆత్మ యొక్క అసలైన సంస్కారం యొక్క స్వరూపంలో చూడండి. ఎటువంటి సంస్కారం కలిగిన ఆత్మ అయినా కానీ మీకు ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభకామన, పరివర్తన చేయాలనే శ్రేష్ఠభావన, వారి యొక్క సంస్కారాలను కూడా కొద్ది సమయానికి పరివర్తన చేసేస్తాయి. ఆత్మిక భావాన్ని ప్రత్యక్షం చేయండి. ఆదిలో చూశారు కదా – సంఘటనలో ఉంటూ ఆత్మికదృష్టి, ఆత్మికవృత్తి ఉండేది. ఆత్మ ఆత్మతో కలుసుకుంటున్నాము, మాట్లాడుతున్నాము అనే భావనలో ఉండేవారు ఆ దృష్టి యొక్క పునాది ఎంత పక్కా అయ్యింది! ఇప్పుడు సేవ యొక్క విస్తారంలో, సంబంధంలో ఆత్మిక భావంతో నడవటం, మాట్లాడటం, సంపర్కంలోకి రావటం అనేది గుప్తం అయిపోయింది. సమాప్తి అవ్వలేదు కానీ గుప్తం అయిపోయింది. ఆత్మిక స్వమానం ఆత్మకు సహజంగా సఫలత ఇప్పిస్తుంది ఎందుకంటే మీరందరు ఇక్కడ ఎవరెవరు వచ్చి కలుసు కున్నారు? కల్పపూర్వం యొక్క దేవాత్మలు, బ్రాహ్మణాత్మలు కలిసారు. బ్రాహ్మణాత్మ రూపంలో కూడా శ్రేష్ఠాత్మలు, దేవాత్మల లెక్కలో చూసినా కూడా శ్రేష్ఠాత్మలే. ఆ స్వరూపంతో సంబంధ, సంపర్కంలోకి రండి. ప్రతి సమయం పరిశీలన చేసుకోండి – దేవాత్మ, బ్రాహ్మణాత్మనైన నా యొక్క శ్రేష్ఠ కర్తవ్యం ఏమిటి, శ్రేష్ఠ సేవ ఏమిటి? ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. మీ యొక్క జడచిత్రాలు ఏమి సేవ చేస్తున్నాయి? ఎటువంటి ఆత్మ అయినా ఆశీర్వాదాలు తీసుకోవడానికి వెళ్తుంది మరియు తీసుకుని వస్తుంది. ఏ ఆత్మ అయినా ఒకవేళ పురుషార్ధం కష్టమనిపిస్తున్నా సహజ పురుషార్ధం ఏమిటంటే మొత్తం రోజంతా దృష్టి వృత్తి మాట, భావన అన్నింటిలో "ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి" మీ యొక్క టైటిల్ వరదాని, మహాదాని కనుక సేవ చేస్తూ కార్యంలో సంబంధ, సంపర్కంలోకి వస్తూ కేవలం ఇదే కార్యం చేయండి – ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి ఇది కష్టమా? సహజమా? ఎవరైతే సహజం అని భావిస్తున్నారో వారు చేతులు ఎత్తండి! ఎవరైనా మిమ్మల్ని వ్యతిరేకిస్తే? ఆశీర్వాదాలు ఇస్తారా? ఇస్తారా? మీ దగ్గర ఇంత ఆశీర్వాదాల స్టాక్ ఉందా? వ్యతిరేఖం ఉంటుంది ఎందుకంటే వ్యతిరేఖతయే స్థితికి చేరుస్తుంది. అందరి కంటే ఎక్కువ వ్యతిరేకత బ్రహ్మబాబాకి వచ్చింది. మరియు స్థితిలో ఎవరు నెంబర్‌వన్ అయ్యారు? బ్రహ్మయే పొందారు కదా! ఏది ఏమైనా నేను బ్రహ్మబాబా సమానంగా ఆశీర్వాదాలు ఇవ్వాలి అని భావించాలి. బ్రహ్మబాబా ముందు వ్యర్థం మాట్లాడేవారు, వ్యర్థ పనులు చేసేవారు లేరా ఏమిటి? ఉన్నా కానీ బ్రహ్మబాబా ఆశీర్వాదాలు ఇచ్చారు, ఆశీర్వాదాలు తీసుకున్నారు, ఇముడ్చుకున్నారు. పిల్లలు కదా మారతారు అనుకునేవారు. అలాగే మీరు కూడా ఇదే వృత్తి, దృష్టి పెట్టుకోండి – వీరు కల్పపూర్వం మన పరివారమే, బ్రాహ్మణ పరివారమే. నేను మారి వీరిని మార్చాలి అని అనుకోండి. వీరు మారితే నేను మారతాను అనుకోవటం కాదు. నేను మారి వారిని మార్చాలి ఇది నా బాధ్యత. అప్పుడే ఆశీర్వాదాలు వస్తాయి. ఇప్పుడు సమయం చాలా తొందరగా పరివర్తన వైపు వెళ్ళిపోతుంది అతిలోకి వెళ్తుంది కానీ సమయ పరివర్తనకు ముందు విశ్వపరివర్తక శ్రేష్ఠాత్మలైన మీరు స్వపరివర్తన

Created by Universal Document Converter

ద్వారా సర్వులను పరివర్తన చేసే ఆధారమూర్తులుగా అవ్వండి. మీరు విశ్వానికి ఆధారమూర్తులు, ఉద్ధారమూర్తులు. ప్రతి ఒక ఆత్మ ఇదే లక్ష్యం పెట్టుకోండి - నేను నిమిత్తంగా అవ్వాలి అని.

కేవలం మూడు విషయాలు స్వయంలో సంకల్పమాత్రంగా కూడా ఉండకూడదు. ఇది పరివర్తన చేసుకోండి. ఒకటి - పరచింతన, రెండు- పరదర్శనం. స్వదర్శనానికి బదులు పరదర్శనం చేయకండి. మూడు- పరమతం లేక పరసాంగత్యం, చెడు సాంగత్యం. శ్రేష్ఠ సాంగత్యం చేయండి ఎందుకంటే సాంగత్యదోషం అనేది చాలా నష్టం చేస్తుంది. మొదటే బాబా చెప్పారు-పరోపకారి అవ్వండి మరియు ఈ మూడు విషయాలు కట్ చేయండి. పరదర్శనం, పరమతం అంటే చెడు సాంగత్యం, పర అంటేనే వ్యతిరేక సాంగత్యం. పరోపకారి అవ్వండి అప్పుడే ఆశీర్వాదాలు వస్తాయి మరియు ఆశీర్వాదాలు తీసుకోగలరు. ఎవరు ఏమిచ్చినా కానీ మీరు ఆశీర్వాదాలు ఇవ్వండి. ఇంత ధైర్యం ఉందా? ఉందా ధైర్యం? బాప్‌దాదా నలువైపుల ఉన్న సెంటర్స్ వారందరికీ చెప్తున్నారు - మీరందరు ఒకవేళ ధైర్యం పెట్టుకుని ఎవరు ఏమిచ్చినా కానీ మేము ఆశీర్వాదాలు ఇస్తాము అని "ఈ సంవత్సరం ఎగ్స్ట్రా ధైర్యం, ఉత్సాహం ఉంచుకుంటే బాబా సహాయం చేస్తారు. ఎగ్స్ట్రా (అదనపు) సహాయం చేస్తారు." కానీ ఆశీర్వాదాలు ఇస్తేనే చేస్తారు. దీనిలో మిక్స్ చేయకండి. బాప్‌దాదా దగ్గరికి మొత్తం రికార్డ్ వస్తుంది కదా! సంకల్పంలో కూడా ఆశీర్వాదాలు తప్ప ఇంకేమి రాకూడదు. ధైర్యం ఉందా? ఉంటే చేతులు ఎత్తండి! చేయవలసి ఉంటుంది. కేవలం చేతులు ఎత్తడం కాదు. చేస్తారా? మధువనం వారు, టీచర్స్ చేస్తారా? మంచిది, ఎగ్స్ట్రా మార్కులు జమ చేసుకుంటారా? శుభాకాంక్షలు. బాప్‌దాదా దగ్గరికి ఎడ్వాన్స్ పార్టీ వారు మాటిమాటికి వస్తున్నారు. వారు అంటున్నారు మాకైతే ఎడ్వాన్‌పార్టీ యొక్క పాత్ర ఇచ్చావు ఆ పాత్ర అభినయిస్తున్నాము కానీ మా యొక్క సహయోగులు ఎడ్వాన్ స్టేజ్ (ఉన్నతస్థితి) ఎందుకు తయారు చేసుకోవటం లేదు? అని. ఇప్పుడు ఏమి సమాధానం, చెప్పను? ఎడ్వాన్స్ స్టేజ్ మరియు ఎడ్వాన్స్ పార్టీ యొక్క పార్ట్ రెండు కలిసినప్పుడే సమాప్తి అవుతుంది. వారు అడుగుతున్నారు మరి నేను ఏమి సమాధానం చెప్పను? ఎన్ని సంవత్సరాలలో తయారవుతారు? అన్నీ జరుపుకున్నారు. సిల్వర్‌జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ, డైమండ్ జూబ్లీ అన్నీ జరుపుకున్నారు కదా? ఇప్పుడు ఎడ్వాన్స్‌స్టేజ్ యొక్క ప్రోగ్రామ్ జరుపుకోండి. దాని యొక్క తేదీ నిర్ణయించండి. పాండవులు దాని యొక్క తేదీ చెప్పండి? చెప్పండి, ఏదోకటి చెప్పండి. ఆలోచిస్తున్నారా? నిర్వైర్‌భాయ్‌ని అడుగు తున్నారా? ప్రోగ్రామ్ చేస్తారా లేక అకస్మాత్తుగా తయారైపోతారా? మీ దాదీని అడుగుతున్నారా? దాదీ వంక చూస్తున్నారు దాదీ ఏదోకటి చెప్పండి అని. మీరు చెప్పండి. రమేష్‌భాయ్‌ని అడుగుతున్నారా? (చివరికి తయారైపోతాము అని చెప్తున్నారు) ఆ చివరి సమయం కూడా ఎప్పుడు చెప్పండి? (మీరు తారీఖు చెప్పండి మేము ఆ తారీఖుకు తయారైపోతాము అని చెప్తున్నారు) మంచిది బాప్‌దాదా అయితే ఒక సంవత్సరం ఎగ్స్ట్రా సమయం ఇచ్చారు. ధైర్యం ఉంటే ఎగ్స్ట్రా సహాయం లభిస్తుంది. ఇది చేస్తారు కదా, ఇది చేసి చూపించండి అప్పుడు బాబా తేదీ నిర్ణయిస్తారు. (మీ డైరెక్షన్ ఉంటే ఈ 2004లో ఈ విధంగా చేస్తాము అని చెప్పారు) అంటే ఇప్పుడు ఇంకా తయారవ్వలేదు అని తెలుస్తుంది. అయితే ఇప్పుడు ఎడ్వాన్స్ పార్టీ వాళ్ళు ఒక సంవత్సరం ఉండాలి కదా! మంచిది, ఇప్పటి నుండే చేయాల్సిందే అనే లక్ష్యం పెట్టుకోండి ఇది చాలా సమయం అనే ఖాతాలో కలుస్తుంది.. ఎందుకంటే చాలా సమయం యొక్క లెక్క ఉండాలి కదా! ఒకవేళ అంతిమంలో చేస్తే చాలా సమయం యొక్క లెక్క

Created by Universal Document Converter

మంచిగా ఉండదు. అందువలన ఇప్పటి నుండి అటెంన్షన్ ప్లీజ్. (దయ ఉంచి ధ్యాస పెట్టుకోండి)

ఒక సెకనులో మీ యొక్క పూర్వస్థితిలో స్థితులై పరంధామ నివాసీ బాబా వెంట లైట్‌హౌస్ అయ్యి విశ్వానికి లైట్ ఇస్తున్నారా? ఒక సెకనులో నలువైపుల ఉన్న దేశ, విదేశాలలో మురళి వినేవారు, బాబాని చూసేవారు లైట్‌హౌస్ అయ్యి విశ్వంలో నలువైపుల ఉన్న సర్వాత్మలకు లైట్ మరియు శక్తులను ఇవ్వండి.

నలువైపుల ఉన్న పూర్వీకులు మరియు పూజ్యాత్మలకు, సదా దాత అయ్యి సర్వులకు ఆశీర్వాదాలు ఇచ్చే మహాదాని ఆత్మలకు, సదా ధృఢత ద్వారా స్వ పరివర్తన ద్వారా సర్వులను పరివర్తన చేసే విశ్వ పరివర్తక ఆత్మలకు, సదా లైట్‌హౌస్ అయ్యి సర్వాత్మలకు లైట్ ఇచ్చే సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనస్సు యొక్క ఆశీర్వాదాలతో కూడిన నమస్తే.

## శివరాత్రి జన్మదినోత్సవం యొక్క విశేష స్లోగన్ – సర్వులకు సహయోగం ఇవ్వండి మరియు సహయోగిగా చేయండి, సదా అఖండ బండారాగా ఉండాలి ..... 17-2-04

ఈరోజు స్వయం బాప్‌దాదా తన పిల్లలతో వజ్రతుల్య జన్మదినం అయిన శివజయంతి జరుపుకునేటందుకు వచ్చారు. పిల్లలైన మీరందరు పారలౌకిక, అలౌకిక తండ్రి యొక్క పుట్టినరోజు జరుపుకునేటందుకు వచ్చారు, మీ పుట్టినరోజు జరిపేటందుకు బాబా వచ్చారు. ఓహో నా యొక్క శ్రేష్ఠభాగ్యవాన్ పిల్లలు! ఓహో!! అని బాబా పిల్లల యొక్క భాగ్యం చూసి సంతోషిస్తున్నారు. విశ్వం యొక్క అంధకారం తొలగించుకునేటందుకు బాబా వెంట అవతరించారు. మొత్తం కల్పంలో ఇటువంటి పుట్టినరోజు ఎవరికీ జరగదు, పిల్లలైన మీరు పరమాత్మతో పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ అలౌకిక అతి ప్రియమైన, అతీతమైన జన్మదినోత్సవం భక్తి ఆత్మలు కూడా జరుపుకుంటున్నారు కానీ పిల్లలైన మీరు కలయిక జరుపుకుంటున్నారు మరియు భక్తి ఆత్మలు కేవలం మహిమ చేస్తున్నారు. పిలుస్తూ ఉంటారు. బాప్‌దాదా భక్తులు యొక్క మహిమ మరియు పిలుపు విని వారికి కూడా నెంబర్‌వార్‌గా భావన యొక్క ఫలం ఇస్తూనే ఉంటారు. కానీ భక్తులు మరియు పిల్లలు ఇద్దరిలో చాలా తేడా ఉంది. మీరు చేసిన శ్రేష్ఠకర్మ, శ్రేష్ఠభాగ్యం యొక్క స్మృతిచిహ్నం చాలా మంచిగా జరుపుకుంటున్నారు అందువలనే బాప్‌దాదా భక్తుల యొక్క భక్తిలీల చూసి వారికి కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే వారు కూడా స్మృతిచిహ్నాన్ని మంచిగా కాపీ చేశారు. వారు కూడా ఈరోజు వ్రతం పెట్టుకుంటారు, కొద్ది సమయానికి పెట్టు కుంటారు. అల్పకాలికంగా ఆహారం యొక్క శుద్ధత కొరకు వ్రతం పెట్టు కుంటారు. మీరు సంపూర్ణ పవిత్రత యొక్క వ్రతం పెట్టుకుంటున్నారు, ఆహార వ్యవహారాలు, మాట, కర్మ అన్నింటిలో పూర్తి జన్మ కొరకు వ్రతం తీసుకుంటు న్నారు. ఎప్పటి వరకు సంగమయుగం యొక్క జీవితంలో జీవించి ఉంటామో అంతవరకు మనసా, వాచా, కర్మణాలో పవిత్రంగా అవ్వవలసిందే. కేవలం తయారవ్వటమే కాదు కానీ అందరినీ తయారుచేయాలి. భక్తుల యొక్క బుద్ధి కూడా తక్కువ

Created by Universal Document Converter

కాదు. చాలా మంచిగా స్మృతిచిహ్నాన్ని కాపీ చేశారు. మీరందరు వ్యర్థం సమర్పణ చేసి సమర్థంగా అయ్యారు అంటే మీ యొక్క అపవిత్ర జీవితాన్ని సమర్పణ చేశారు, మీ సమర్పణకు స్మృతిచిహ్నంగానే అక్కడ బలి ఇస్తారు. కానీ స్వయాన్ని బలి చేసుకోరు మేకను బలి ఇస్తారు. చూడండి వారు ఎంత మంచిగా కాపీ చేశారో మేకనే ఎందుకు బలి ఇస్తారు? దీనిని కాపీ చేయటం కూడా చాలా సుందరంగా ఉంది. మేక ఏమంటుంది? మే, మే అంటుంది కదా! మీరు ఏమి సమర్పణ చేశారు! మై, మై అంటే నేను, నేను అనేది సమర్పణ చేశారు. దేహాభిమానం యొక్క నేను, నాది అనేది సమర్పణ చేశారు ఎందుకంటే ఈ నాది అనేదానిలోనే దేహాభిమానం వస్తుంది. దేహాభిమానం అన్ని వికారాలకు బీజం. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - సర్వ సమర్పణ అవ్వటంలో ఈ దేహాభిమానం యొక్క నేను అనేదే విఘ్నం వేస్తుంది. సాధారణమైన నేను అనేది అంటే నేను దేహాన్ని, నా దేహ సంబంధీకులు, దేహపదార్థాలు .. ఇవి త్యాగం చేయటం సహజమే. ఇదైతే చేసేశారు కదా? ఇది కూడా చేయలేదా! ఎంత ముందుకు వెళ్తున్నారో అంతగా అతి సూక్ష్మమైన నేను అనే భావన కూడా వస్తుంది. పైపైకి కనిపించే నేను అనే భావన సమాప్తి అవ్వటం సహజమే కానీ లోతైన నేను అనే భావన ఉండకూడదు. పరమాత్మ ద్వారా జన్మసిద్ధ అధికార రూపంలో విశేషతలు లభిస్తాయి. బుద్ధి యొక్క వరదానం, జ్ఞాన స్వరూపంగా అయ్యే వరదానం, సేవ యొక్క వరదానం లేక విశేషతలు ఇవన్నీ ప్రభువు యొక్క ప్రసాదం ఒకవేళ వీటిలో నేను అనే భావన వస్తే అదే సూక్ష్మమైన నేను అనే భావన. నేను ఏది చేస్తున్నానో, నేను ఏది చెప్తున్నానో అదే మంచిది, అదే జరగాలి ఇలా రాయల్ నేను అనే భావన ఎగిరేకళలో భారంగా అవుతుంది. బాబా చెప్తున్నారు ఈ నేను అనేది సమర్పణ చేయాలి మరియు ప్రభువు ఇచ్చిన ప్రసాదంలో నాది, నేను అనేది ఉండదు. ఏదైనా ప్రభు ప్రసాదం, ప్రభు వరదానం, ప్రభు ఇచ్చిన విశేషత. కనుక మీరందరు ఎంత లోతుగా సమర్పణ అయ్యారు? పరిశీలన చేసుకోండి - సాధారణ నేను అనే భావన మరియు సూక్ష్మ నేను అనే భావన రెండూ సమర్పణ చేశానా? అని. చేసేశారా? లేక చేస్తున్నారా? చేయవలసిందే. మీరు నవ్వుతూ అంటూ ఉంటారు కదా చనిపోవలసి వస్తుంది అని. కానీ ఇలా చనిపోవటం అంటే భగవంతుని ఒడిలో జీవించడం. ఇక్కడ చనిపోవటం చనిపోవటం కాదు. 21 జన్మలు దేవాత్మల ఒడిలో జీవించడం. అందువలన సంతోషంతో సమర్పణ అవుతు న్నారు కదా? అరవటం లేదు కదా? లేదు. భక్తిలో కూడా జంతువు అరిస్తే ఆ బలి దేవతలు స్వీకరించరు అంటారు కదా! హద్దు యొక్క నేను, నాది అనేది సంతోషంతో సమర్పణ చేయాలి అదే జన్మజన్మల వారసత్వానికి అధికారిగా చేస్తుంది.

పరిశీలించుకోండి - వ్యర్థ సంకల్పం, వ్యర్థ మాట, వ్యర్థ నడవడిక పరివర్తన చేసుకోవటంలో సంతోషంతో చేసుకుంటున్నారా లేక కష్టంతో చేసుకుంటున్నారా? ప్రేమతో పరివర్తన అవుతున్నారా లేక శ్రమతో పరివర్తన అవుతున్నారా? పిల్లలైన మీరందరు జన్మ తీసుకుంటూనే మీ జీవితం యొక్క వృత్తి ఇదే - విశ్వ పరివర్తన చేసే విశ్వ పరివర్తకులు. ఇదే బ్రాహ్మణ జీవితం యొక్క వృత్తి పక్కాయే కదా! పక్కా అయితే చేతులు ఊపండి. జెండా ఊపు తున్నారు చాలా మంచిది. ఈ రోజు జెండా ఎగురవేసే రోజు కదా! చాలా మంచిది. కానీ ఈ విధంగా జెండా ఊపటం కాదు, ఈ విధంగా జెండా ఊపటం సహజమే కానీ మనస్సు యొక్క జెండా ఊపాలి. మనస్సుని పరివర్తన చేసుకోవాలి. ధైర్యం ఉంది కదా? చాలా ధైర్యం ఉంది, చాలా మంచిది. బాప్‌దాదా ఒక శుభ

Created by Universal Document Converter

విషయం చూశారు అది ఏమిటి? తెలుసు కదా! బాప్‌దాదా ఈ సంవత్సరానికి విశేష బహుమతి ఇచ్చారు-ఈ సంవత్సరం కొద్దిగా అయినా ధైర్యం పెట్టుకుంటే ఏ కార్యంలో అయినా, అనగా స్వ పరివర్తనలో అయినా, విశ్వసేవలో అయినా, ఏ కార్యం అయినా ధైర్యంతో చేస్తే బాబా నుండి ఎగ్స్ట్రా సహాయం లభించే వరదానం లభించింది. బాప్‌దాదా సంతోషకరవార్త లేక దృశ్యం ఏమి చూశారు! ఈ సంవత్సరం శివజయంతి సేవలో నలువైపుల చాలా, చాలా, చాలా మంచి ధైర్యంతో మరియు ఉత్సాహ, ఉల్లాసాలతో ముందుకు వెళ్తున్నారు. భలే చప్పట్లు కొట్టండి. సదా ఇలా చప్పట్లు కొడతారా లేక శివరాత్రి రోజే కొడతారా! సదా కొడుతూ ఉండాలి. మంచిది. నలువైపుల నుండి మధువనానికి సమాచారం వ్రాస్తున్నారు మరియు బాప్‌దాదా వతనంలో కూడా చూస్తున్నారు. ఉత్సాహ, ఉల్లాసాలతో ఉన్నారు మరియు ప్లాన్ కూడా మంచిగా తయారు చేశారు. సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలే విశ్వంలో కూడా ఉత్సాహ ఉల్లాసాలను పెంచుతాయి. నిమిత్త దాదీ యొక్క కలం అద్భుతం చేసింది కదా! మంచి ఫలితం వచ్చింది. అందువలనే బాప్‌దాదా ఇప్పుడు ఒకొక్క సెంటర్ యొక్క పేరు చెప్పటంలేదు  కానీ విశేషంగా అన్ని వైపుల సేవ యొక్క ఫలితం చూసి బాప్‌దాదా ప్రతి సేవాధారి పిల్లల యొక్క విశేషత మరియు పేరు పేరున కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లలు తమ, తమ స్థానాలలో ఉంటూ చూస్తూ సంతోషిస్తున్నారు. విదేశంలో కూడా సంతోషిస్తున్నారు ఎందుకంటే మీరందరు విశ్వాత్మలకు ఇష్ట దేవీదేవతలు కదా!

బాప్‌దాదా పిల్లల యొక్క సభ చూసినప్పుడు మూడు రూపాలతో చూస్తున్నారు - వర్తమాన స్వరాజ్యాధికారి, ఇప్పుడు కూడా రాజులు. లౌకికంలో కూడా తండ్రి పిల్లలను నా రాజా పిల్లలు అంటారు. బీదవారైనా కానీ నా రాజా! అంటారు. కానీ బాబా వర్తమాన సంగమయుగంలో కూడా ప్రతి పిల్లవాడిని స్వరాజ్యాధికారి రాజా పిల్లలుగా చూస్తున్నారు. రాజులే కదా! కనుక వర్తమానంలో స్వరాజ్యాధికారులు, భవిష్యత్తులో విశ్వ రాజ్యాధికారులు మరియు ద్వాపరయుగం నుండి కలియుగ అంతిమం వరకు పూజకు అధికారులు-బాప్‌దాదా ఈ మూడు రూపాలతో ప్రతి ఒక పిల్లవాడిని చూస్తున్నారు. సాధారణంగా చూడటంలేదు. మీరు ఎలా ఉన్నా కానీ బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాడిని స్వరాజ్యాధికారి రాజా పిల్లవానిగా చూస్తున్నారు. రాజయోగులే కదా? ఎవరైనా  ప్రజాయోగులు ఉన్నారా? ప్రజాయోగులా? కాదు కదా! అందరు రాజయోగులే. రాజయోగి అంటే రాజు. అటువంటి స్వరాజ్యాధికారి పిల్లల యొక్క పుట్టినరోజు జరిపేటందుకు స్వయం బాబా వచ్చారు. డబల్‌విదేశీయులైన మీరు పుట్టినరోజు జరుపుకునేటందుకు విదేశం నుండి వచ్చారు. డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి! అందరి కంటే ఎక్కువ దూరదేశం ఎవరిది? అమెరికాయా లేక ఇంకా దూరదేశం ఏదైనా ఉందా? మరియు బాప్‌దాదా ఎక్కడి నుండి వచ్చారు? బాప్‌దాదా పరంధామం నుండి వచ్చారు. పిల్లలంటే ఇష్టం కదా! కనుక మీ యొక్క జన్మదినోత్సవం ఎంత శ్రేష్టమైనది అంటే స్వయం భగవంతుడు కూడా రావల్సి వస్తుంది. (పుట్టినరోజు యొక్క ఒక బ్యానర్ అన్ని భాషలలో తయారుచేసి చూపిస్తున్నారు) మంచిగా తయారుచేశారు. అన్ని భాషలలో వ్రాసారు. బాప్‌దాదా అన్ని  దేశాలలోని అన్ని భాషల  పిల్లలకు పుట్టినరోజు యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. చూడండి బాబా యొక్క శివజయంతి జరుపుతున్నారు కానీ బాబా ఎవరు? బిందువు కదా! బిందువు యొక్క జయంతి, అవతరణ జరుపుతున్నారు. అందరికంటే వజ్రతుల్య జయంతి ఎవరిది? బిందువు యొక్క జయంతి కదా! బిందువుకి ఎంతో గొప్పతనం ఉంది! అందువలనే

Created by Universal Document Converter

బాప్‌దాదా సదా చెప్తారు - మూడు బిందువులను సదా జ్ఞాపకం ఉంచుకోండి. ఎనిమిది నెంబర్, ఏడు నెంబర్ అయితే ఎంతో కష్టంతో వ్రాయవలసి ఉంటుంది, బిందువు రాయటం ఎంతో సహజం! కనుక మూడు బిందువులను సదా స్మృతి ఉంచుకోండి. మూడు బిందువుల గురించి మంచిగా తెలుసు కదా! మీరు కూడా బిందువు, బాబా కూడా బిందువు, బిందువు యొక్క పిల్లలు కూడా బిందువు మరియు ఈ సృష్టి రంగస్థలంలో కర్మ చేయడానికి వచ్చారు ఈ సృష్టి రంగస్థలం డ్రామా. కనుక డ్రామాలో ఏ కర్మ చేసినా, జరిగిపోయిన దానికి బిందువు పెట్టండి. ఫుల్‌స్టాప్ అంటే ఏమిటి? బిందువే కదా! అందువలనే మూడు బిందువులను సదా స్మృతి ఉంచుకోండి. మొత్తం అద్భుతం చూడండి, ఈ రోజులలో అన్నింటికంటే గొప్పతనం దేనికి ఉంది? ధనానికి ఉంది. పైసలకే గొప్పతనం ఉంది కదా! తల్లి, తండ్రి కూడా అవసరం లేదు, ధనమే అంతా. చూడండి - ఒకటి ముందు ఒక బిందువు (సున్న) పెడితే ఏమౌతుంది! 10 అవుతుంది. రెండు బిందువులు పెడితే 100 అవుతుంది. మూడు పెడితే 1000 అవుతుంది. అంటే బిందువు యొక్క అద్భుతం కదా! పైసలలో కూడా బిందువుకే గొప్పతనం ఉంది మరియు శ్రేష్టాత్మగా అవ్వటంలో కూడా బిందువుకే గొప్పతనం ఉంది. మరియు చేసిచేయించేవాడు కూడా బిందువు. అన్ని వైపుల నుండి బిందువుకే గొప్పతనం వచ్చింది కదా! కనుక బిందువునే స్మృతి చేయండి, విస్తారంలోకి వెళ్ళకండి. బిందువు అవ్వండి, బిందువుని స్మృతి చేయండి మరియు బిందువు పెట్టండి అంతే. ఇదే పురుషార్ధం. కష్టమా? లేక సహజమా? ఎవరైతే సహజం అని భావిస్తున్నారో వారు చేతులు ఎత్తండి! బిందువు పెట్టడం సహజమే. ఏదైనా సమస్య వస్తే బిందువు పెడుతున్నారా లేక ప్రశ్నార్ధకం పెడుతున్నారా? ప్రశ్నార్ధకం పెట్టకూడదు, బిందువు పెట్టాలి. ప్రశ్నార్ధకం ఎంత వంకరగా ఉంటుంది! వ్రాసి చూడండి ఎంత వంకరగా ఉంటుంది మరియు బిందువు ఎంత సమజంగా ఉంటుంది! కనుక బిందువు అవ్వటం వస్తుందా? వస్తుందా? అందరు తెలివైనవారే.

బాప్‌దాదా విశేషంగా సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలకు శుభాకాంక్షలు ఇచ్చారు, చాలా మంచిగా చేస్తున్నారు, చేస్తూ ఉంటారు కానీ ఇక ముందు కొరకు ప్రతి సమయం, ప్రతిరోజు మిమ్మల్ని మీరు విశ్వసేవాధారిగా భావించండి. మీకు జ్ఞాపకం ఉందా - బ్రహ్మాబాబా సంతకం ఏ రకంగా చేసేవారు? ఇట్లు విశ్వసేవాధారి అని చేసేవారు. మీరు విశ్వసేవాధారులా లేక ఈ శివరాత్రి సేవతో విశ్వసేవ సమాప్తి అయిపోతుంది! లక్ష్యం పెట్టుకోండి - నేను విశ్వసేవాధారిని కనుక ప్రతి శ్వాసలో, ప్రతి సెకను సేవ చేయాలి అని. ఎవరు సంపర్కంలోకి వచ్చినా వారికి దాత అయ్యి ఏదోకటి ఇవ్వాలి. ఎవరూ ఖాళీ చేతులతో వెళ్ళకూడదు. అఖండ బండారా సదా ప్రతి సమయం తెరుచుకునే ఉండాలి.తక్కువలో తక్కువ ప్రతి ఆత్మ పట్ల శుభభావం, శుభభావన తప్పకుండా ఇవ్వండి.శుభభావంతో చూడండి, వినండి, సంబంధంలోకి రండి మరియు ఆ ఆత్మకి శుభభావనతో సహయోగం ఇవ్వండి. ఇప్పుడు సర్వాత్మలకు మీ యొక్క సహయోగం చాలా, చాలా అవసరం. కనుక సహయోగం ఇవ్వండి మరియు సహయోగిగా చేయండి. ఏదోక సహయోగం మనస్సు ద్వారా అయినా, మాట ద్వారా అయినా, సంబంధ, సంపర్కాల ద్వారా అయినా సహయోగం ఇవ్వండి. ఈ శివరాత్రి జన్మదినోత్సవం యొక్క విశేష స్లోగన్ (సూక్తి) స్మృతి ఉంచుకోండి - "సహయోగం ఇవ్వండి మరియు సహయోగిగా చేయండి". తక్కువలో తక్కువ ఎవరు సంబంధంలోకి, సంపర్కంలోకి వచ్చినా, ఎవరొకరు సంబంధంలోకి వస్తారు వారికి [illegible]

Created by Universal Document Converter

చేయకపోయినా కానీ ప్రతి ఒక్కరికీ దిల్‌ఖుష్‌మిఠాయి (మనస్సుని సంతోషం చేసే మిఠాయి) తప్పకుండా తినిపించండి. ఇక్కడ బండారీలో తయారుచేసే మిఠాయి కాదు. మనస్సుని సంతోషం చేయండి. మనస్సుని సంతోషం చేయటం అంటే దిల్‌ఖుష్‌మిఠాయి తినిపించటం. తినిపిస్తారా! దీనిలో అయితే ఏ శ్రమ లేదు. ఎగ్స్ట్రా సమయం అవసరం లేదు, శ్రమ అవసరం లేదు. శుభభావనతో దిల్‌ఖుష్‌మిఠాయి తినిపించండి. మీరు కూడా సంతోషంగా ఉండాలి, వారు కూడా సంతోషం అవ్వాలి ఇంకేం కావాలి! సంతోషంగా ఉండాలి, సంతోషం ఇవ్వాలి. ఎప్పుడు కూడా మీ అందరి ముఖం మరీ గంభీరంగా ఉండకూడదు. అతి గంభీరత బావుండదు. నవ్వు అయితే ఉండాలి కదా! గంభీరంగా ఉండాలి కానీ మరీ గంభీరంగా ఉండేవారు ఎక్కడకి మాయం అయిపోయారో తెలియదు అన్నట్లుగా ఉంటారు. వారు చూస్తున్నా అలానే ఉంటారు, మాట్లాడుతున్నా అలానే మాట్లాడుతారు కానీ ఆ ముఖం మంచిగా ఉండదు. ముఖం సదా నవ్వుతూ ఉండాలి. ముఖం సీరియస్ చేసుకోకూడదు. ఏమి చేయము, ఎలా చేయము అని సీరియస్ అయిపోతున్నారు కదా! చాలా శ్రమ పడుతున్నాము, చాలా కష్టపడుతున్నాము అని సీరియస్ అయిపోతున్నారు కానీ ఎంత ఎక్కువ పనియో అంత ఎక్కువ నవ్వుతూ ఉండాలి. నవ్వటం వస్తుంది కదా? వస్తుంది. మీ జడచిత్రాలు చూడండి ఎప్పుడైనా సీరియస్‌గా కనిపిస్తాయా? ఒకవేళ సీరియస్‌గా ఉంటే ఆర్టిస్ట్ మంచిగా చేయలేదు అంటారు కదా! అలాగే మీరు కూడా సీరియస్‌గా ఉంటే వీరికి జీవించే కళ తెలియదు అంటారు. అందువలన ఏం చేస్తారు? టీచర్స్ ఏం చేస్తారు? మంచిది, చాలా మంది టీచర్స్ వచ్చారు, శుభాకాంక్షలు, సేవ యొక్క శుభాకాంక్షలు.

ఒక సెకనులో మీ యొక్క పూర్వస్థితి మరియు పూజ్య స్వరూపం ప్రత్యక్షం చేయగలగు తున్నారా? అదే దేవీ, దేవతల స్వరూపం యొక్క స్మృతిలో మిమ్మల్ని మీరు చూసుకుంటున్నారా? ఏ దేవత అయినా లేక దేవీ అయినా, సంగమయుగంలో నేను పూర్వ ఆత్మను మరియు ద్వాపరయుగం నుండి పూజ్యాత్మను, సత్యయుగం, త్రేతాయుగంలో రాజ్యాధికారిని ఇలా ఒక సెకనులో అన్ని సంకల్పాలు సమాప్తి చేసి మీ యొక్క పూర్వ మరియు పూజ్యస్థితిలో స్థితులవ్వండి.

నలువైపుల నుండి గ్రీటింగ్ కార్డులు మరియు ఉత్తరాలు చాలా బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. మీ అందరి కార్డులు బ్రాహ్మణాత్మలందరు చూసి సంతోషిస్తున్నారు. ఎవరైతే కార్డులు, ఉత్తరాలు పంపారో ఆ ప్రియమైన, గారాభమైన పిల్లలకు బాబా యొక్క జన్మదినం మరియు మీ యొక్క జన్మదినం యొక్క శుభాకాంక్షలు విశేషంగా సమ్ముఖంగా కూర్చున్న వారి కంటే ముందుగా ఇస్తున్నారు. చాలా మనస్సుతో పంపిస్తున్నారు. మనస్సు యొక్క విషయాలు మనోభిరామునికే తెలుస్తాయి. కొంతమంది భారతదేశం యొక్క సెంటర్స్ వారు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మరియు బాప్‌దాదాకి విశేషంగా స్మృతి పత్రాలు పంపారు, సందేశాలు పంపారు, ఫోన్ చేశారు బాప్‌దాదా ఎంత మంది పేర్లని చెప్తారు కానీ ఎవరైతే ఉత్సాహ, ఉల్లాసాలతో సమాచారం పంపించారో వారందరినీ కూడా బాప్‌దాదా సమ్ముఖంగా దృష్టిలో ప్రత్యక్షం చేసుకుని ఉత్సాహ, ఉల్లాసాలకు రిటన్‌గా చాలా, చాలా మనస్సు యొక్క ప్రియస్మృతులు ఇస్తున్నారు. సేవలో సదా ఇలా ఉత్సాహ, ఉల్లాసాలతో ఎగురుతూ ఉండండి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి అలౌకిక దివ్య అవతరణ పిల్లలకు, బాబా యొక్క జన్మదినం మరియు పిల్లల జన్మదినోత్సవం యొక్క ఆశీర్వాదాలు మరియు ప్రియస్మృతులు. మనోభిరామమైన**

Created by Universal Document Converter

బాబా యొక్క మనస్సులో కుడిభుజాలైన సేవాధారి పిల్లలు సదా ఇమిడి ఉంటారు. ఈ విధమైన హృదయసింహాసనాధికారి శ్రేష్టాత్మలకు, సదా బిందువు యొక్క గొప్పతనాన్ని తెలుసుకునే శ్రేష్ట బిందుస్వరూప పిల్లలకు, సదా మీ యొక్క స్వమానంలో స్థితులై సర్వులకు ఆత్మిక సన్మానం (గౌరవం) ఇచ్చే స్వమానధారి ఆత్మలకు, సదా దాత యొక్క పిల్లలు మాస్టర్ దాత అయ్యి ప్రతి ఒక్కరికి మీ యొక్క అఖండ బండారా నుండి ఏదోకటి ఇచ్చే మాస్టర్ దాత పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా, చాలా, కోటానుకోట్ల, కోహినూరు వజ్రం కంటే కూడా విలువైన ప్రభు రత్నాలైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రియమైన బాప్‌దాదా తన హస్తాలతో వేదికపై జెండా ఎగరవేశారు మరియు పిల్లందరికీ 68వ త్రిమూర్తి శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇచ్చారు.

మీ అందరి మనస్సులో అయితే బాబా స్మృతి యొక్క జెండా ఎగురుతూనే ఉంటుంది. ఈ జెండా అయితే స్మృతిచిహ్న రూపంలో ఎగరవేస్తున్నారు కానీ మీ అందరి మనస్సులో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగురుతుంది. ప్రతి ఒక్కరి మనస్సు సదా ఏమంటుంది? ప్రతి శ్వాస ఏమి పాడుతుంది? నా బాబా అని. మరియు బాప్‌దాదా కూడా ప్రతి సెకను ఏమి పాడతారు? నా యొక్క మధురాతి, మధురమైన పిల్లలూ! ప్రతి ఆత్మ యొక్క మనస్సులో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగిరే రోజు సమీపంగా తీసుకురావాలి. ప్రతి మనస్సు నా బాబా అనాలి. పొందవలసిందంతా పొందాను ఈ పాటకు డ్యాన్స్ చేయాలి. ఆ రోజు కూడా దూరంగా లేదు. ఓహో! బాబా! ఓహో!!, ఓహో బాబా యొక్క ప్రియమైన పిల్లలు ఓహో!! ఈ ధ్వని వస్తుంది.

ఈరోజు బాప్‌దాదా కేవలం ఈ జెండా చూడటం లేదు ప్రతి ఒక్కరి మనస్సులో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరటం చూస్తున్నారు. మీ మనస్సులో ఎగిరే ఉంది. ఇప్పుడు ఎగరవేయవలసిన అవసరం లేదు ఎగురుతూ ఉంది. ఒకే బాబాని ప్రపంచంగా చేసుకున్నారు. అంతే కదా లేక ఇక ఏదైనా ఉందా! బాబాయే ప్రపంచం కదా! బాబా యొక్క సంస్కారాలే నా సంస్కారాలు అనుకోవాలి. బాబా ప్రపంచమే మన ప్రపంచం బాబా సంస్కారాలే మన సంస్కారాలు కదా? దేశ విదేశాలలోని పిల్లలకు చాలా, చాలా పుట్టినరోజున జెండా ఎగరవేసే శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## బలహీన సంస్కారాల యొక్క సంస్కారం చేసి సత్యమైన హోలీ జరుపుకోండి అప్పుడే ప్రపంచ పరివర్తన అవుతుంది .... 5-3-04

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి రాజపాలన పొందే పిల్లలను చూస్తున్నారు. ఈ పరమాత్మ పాలన కోట్లలో కొద్దిమంది శ్రేష్టాత్మలకే లభిస్తుంది. బాప్‌దాదా ప్రతి పిల్లవాని మూడు రాజ్య సింహాసనాలను చూస్తున్నారు. ఈ మూడు సింహాసనాలు మొత్తం కల్పంలో ఈ సంగమయుగంలోనే లభిస్తాయి మరియు పిల్లలైన మీకే లభిస్తాయి. మూడు సింహాసనాలు కనిపిస్తున్నాయా? 1.భ్రుకిటి సింహాసనం, దీనిపై ఆత్మ మెరుస్తూ ఉంది. 2.పరమాత్మ హృదయ

Created by Universal Document Converter

సింహాసనం. హృదయసింహాసనాధికారులు కదా! మరియు 3. భవిష్య విశ్వ సింహాసనం. హృదయసింహాసనాధికారి అవ్వటం ద్వారా అందరి కంటే భాగ్యవంతులుగా అయ్యారు. పరమాత్మ హృదయసింహాసనం అదృష్టవంతులైన మీకే లభిస్తుంది. భవిష్య రాజ్య సింహాసనం అయితే లభిస్తుంది. కానీ అధికారిగా ఎవరు అవుతారు? ఈ సమయంలో స్వరాజ్యాధికారి అయిన వారే విశ్వరాజ్యాధికారిగా అవుతారు. స్వరాజ్యం లేకపోతే విశ్వరాజ్యం కూడా లభించదు. ఎందుకంటే ఈ సమయం యొక్క స్వరాజ్యాధికారం ద్వారానే విశ్వరాజ్యం లభిస్తుంది. విశ్వ రాజ్యం యొక్క సర్వ సంస్కారాలు ఈ సమయంలోనే తయారవుతాయి. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు సదా స్వరాజ్యాధికారిగా అనుభవం చేసుకుంటున్నారా? భవిష్యరాజ్యం యొక్క మహిమ మీకు తెలుసు కదా! ఒకే ధర్మం, ఒకే రాజ్యం, లా అండ్ ఆర్డర్, సుఖ, శాంతి, సంపత్తితో నిండుగా ఉండే రాజ్యం ఉంటుంది. ఎన్నిసార్లు ఈ స్వరాజ్యం మరియు విశ్వ రాజ్యం చేశారు అనేది స్మృతి ఉందా? ఎన్ని సార్లు ఈ రాజ్యం చేశారో జ్ఞాపకం ఉందా? స్పష్టంగా జ్ఞాపకం వస్తుందా? జ్ఞాపకం చేయటం ద్వారా జ్ఞాపకం వస్తుందా? నిన్న రాజ్యం చేశారు మరియు రేపు రాజ్యం చేయాలి. ఇలా స్పష్టంగా స్మృతి ఉందా? ఈ స్పష్ట స్మృతి ఉన్న ఆత్మ ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారిగా ఉంటుంది. స్వరాజ్యాధికారులేనా? సదా ఉన్నారా లేక అప్పుడప్పుడు ఉంటున్నారా? ఏమంటారు? సదా స్వరాజ్యాధికారులేనా? డబల్ విదేశీయుల యొక్క టర్న్ కదా! సదా స్వరాజ్యాధికారులేనా? పాండవులు సదా ఉంటున్నారా? సదా అనే మాట అడుగుతున్నారు బాబా ఎందుకు? ఈ ఒక జన్మలో, చిన్న జన్మలో ఒకవేళ సదా స్వరాజ్యాధికారి కాకపోతే 21 జన్మలు సదా స్వరాజ్యం ఎలా లభిస్తుంది? 21 జన్మల రాజ్యాధికారి అవ్వాలా లేక అప్పుడప్పుడు అవ్వాలా? ఏది మంజూరు చేస్తారు? సదా అవుతారా? అవుతారా సదా రాజ్యాధికారి? చేతులు ఊపండి. మంచిది 21 జన్మలు రాజ్యాధికారి అవ్వాలి. రాజ్యాధికారి అంటే రాయల్ ఫ్యామిలీలో కూడా రాజ్యాధికారి అవ్వాలి. సింహాసనంపై అయితే కొద్దిమందే కూర్చుంటారు కదా కానీ అక్కడ సింహాసనాధికారికి ఎంత గౌవరం ఉంటుందో అంతగానే రాయల్‌ఫ్యామిలీలో వారికి కూడా గౌరవం ఉంటుంది. వారిని కూడా రాజ్యాధికారి అంటారు. కానీ దానికి ఇప్పటి లెక్కతో సంబంధం ఉంటుంది. ఇప్పుడు అప్పుడప్పుడు ఉంటే అక్కడ కూడా అప్పుడప్పుడు ఉంటుంది. ఇప్పుడు సదా ఉంటే అక్కడ కూడా సదా ఉంటుంది. బాప్‌దాదా సంపూర్ణ అధికారం తీసుకోవటం అంటే వర్తమానం మరియు భవిష్యత్తు యొక్క పూర్తి 21 జన్మలకు రాజ్యాధికారిగా అవ్వటం. డబల్ విదేశీయులు పూర్తి అధికారం తీసుకునేవారా లేక సగం లేక కొద్దిగా తీసుకునేవారా? ఏమి చేస్తారు? పూర్తి అధికారం తీసుకోవాలా? పూర్తిగా తీసుకోవాలి. ఒక జన్మ కూడా తక్కువ అవ్వకూడదు. అయితే ఏమి చేయాలి? ఏమి చేయాలి? బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాడిని సంపూర్ణ అధికారిగా చేస్తున్నారు. అయ్యారు కదా! పక్కాయేనా? అవుతామా, అవ్వమా అనే ప్రశ్న ఉందా? ఉందా? అవుతామా, లేదా అనే ప్రశ్న అప్పుడప్పుడు వస్తుందా? తయారవ్వల్సిందే. పక్కాయేనా? తయారవ్వల్సిందే అనేవారు చేతులు ఎత్తండి! తయారవ్వల్సిందే కదా? మంచిది, ఇక్కడగా ఉన్న మీరందరు ఏ మాలలో మణులుగా అవుతారు? 108 మాలలో వారి అవుతారా? ఇక్కడ ఎంతమంది ఉన్నారు? అందరు 108లోకి వస్తారా? ఇక్కడైతే 1800 మంది ఉన్నారు. 108 మాలను పెంచమంటారా? మంచిది, 16 వేలు అయితే మంచిగా అనిపించదు. 16 వేలలోకి వస్తారా? వెళ్ళరు కదా! ఈ నిశ్చయము ఉందా

Created by Universal Document Converter

మరియు నిశ్చితం అయిపోయింది అని ఉందా? మేము తయారవ్వకపోతే ఎవరు తయారవుతారు అనే నషా ఉందా? మీరు తయారవ్వకపోతే ఇంకెవ్వరు తయారవ్వరు కదా! మీరే తయారయ్యేవారు కదా! మీరే కదా చెప్పండి! పాండవులు మీరే తయారయ్యేవారు కదా! మంచిది, వెనుక ఉన్నవారు తయారయ్యేవారము అని అనుకుంటున్నారు కదా! మీ నిశ్చయం చూసి బలిహారం అవుతున్నారు. ఓహో! ఓహో!! ప్రతి ఒక పిల్లవాడు ఓహో! ఓహో!! అని ఓహో! ఓహో!! అనిపించుకునేవారే కదా! ఓహో! ఓహో!! (వాహ్, వాహ్) అంటున్నారా లేక ఎందుకు (వై) అంటున్నారా? అప్పుడప్పుడు ఎందుకు (వై) అంటున్నారా? లేదు కదా? 1. వై (ఎందుకు) 2. వాహ్ (ఓహో) 3. క్రై (ఏడవటం). మీరు ఓహో!ఓహో!! అనేవారు కదా!

బాప్‌దాదాకి డబల్ విదేశీయులంటే విశేషమైన గర్వం ఉంది. ఎందుకు? భారతవాసీయులైతే బాబాని భారతదేశంలోకి పిలిచారు. కానీ డబల్ విదేశీయులంటే గర్వం ఎందువలన ఉంది అంటే డబల్ విదేశీయులు బాప్‌దాదాని తమ సత్యమైన ప్రేమ యొక్క బంధనలో బంధించారు. ఎక్కువ మంది సత్యతతో ఉంటారు. కొంతమంది దాచేస్తారు కానీ చాలామంది తమ యొక్క బలహీనతలను సత్యతతో బాబా ముందు పెడతారు. బాబాకి అన్నింటికంటే ఇష్టమైనది - సత్యత. అందువలనే భక్తిలో కూడా గాడ్ ఈజ్ ట్రూత్ (సత్యమే భగవంతుడు) అంటారు. అన్నింటికంటే ఇష్టమైన విషయం సత్యత. ఎందుకంటే ఎవరిలో సత్యత ఉంటుందో వారిలో స్వచ్ఛత ఉంటుంది. స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉంటారు. అందువలనే బాప్‌దాదాని డబల్ విదేశీయుల సత్యమైన ప్రేమ అనే తాడు లాగుతూ ఉంది. కొంతమంది కొంచెం, కొంచెం కల్తీ చేస్తున్నారు. కానీ డబల్ విదేశీయులు మీ సత్యత యొక్క విశేషతను వదలకండి. సత్యతశక్తి ఒక లిఫ్ట్ వలె పనిచేస్తుంది. అందరికీ సత్యత ఇష్టమనిపిస్తుంది. పాండవులకు ఇష్టమనిపిస్తుందా? మధువనం వారికి కూడా ఇష్టమనిపిస్తుంది. మధువనం వారు చేతులు ఎత్తండి! దాదీ మిమ్మల్ని భూజాలు అంటారు కదా! మధువనం వారు, శాంతివనం వారు అందరు చేతులు ఎత్తండి! మధువనం వారికి సత్యత ఇష్టమనిపిస్తుందా? ఎవరిలో సత్యత ఉంటుందో వారికి బాబాని స్మృతి చేయటం సహజం అవుతుంది.ఎందుకు? బాబా కూడా సత్యమైనవాడు కదా! ఎవరైతే సత్యంగా ఉంటారో వారికి తొందరగా బాబా స్మృతి వస్తుంది. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. ఒకవేళ ఇప్పటికీ స్మృతిలో శ్రమ అనిపిస్తుంది అంటే సూక్ష్మ సంకల్పంలో కానీ, స్వప్నంలో కానీ సత్యత యొక్క లోపం ఉన్నట్లు అర్థం చేసుకోండి. ఎక్కడ సత్యత ఉంటుందో అక్కడ సంకల్పం చేయగానే బాబా వెంటనే హాజరైపోతారు. అందువలనే బాప్‌దాదాకి సత్యత అంటే చాలా ఇష్టం.

బాప్‌దాదా పిల్లలందరికీ ఇదే సైగ చేస్తున్నారు - 21 జన్మల పూర్తి వారసత్వం తీసుకోవాలంటే ఇప్పటి స్వరాజ్యాన్ని పరిశీలన చేసుకోండి. ఇప్పుడు మీరు ఎంతగా స్వరాజ్యాధికారి అవుతారో అంతగానే అధికారం లభిస్తుంది. కనుక ఒకే రాజ్యం అని మహిమ ఉంది కదా రెండు రాజ్యాలు ఉండవు కదా! అలాగే వర్తమాన స్వరాజ్యం యొక్క స్థితిలో సదా ఒకే రాజ్యం ఉంటుందా? అనేది పరిశీలన చేసుకోండి. స్వరాజ్యం ఉందా లేక అప్పుడప్పుడు పరరాజ్యం కూడా నడుస్తుందా? అప్పుడప్పుడు ఒకవేళ మాయా రాజ్యం ఉంటే పరరాజ్యం అంటారా లేక స్వరాజ్యం అంటారా? సదా ఒకే రాజ్యం ఉంటుందా, పరాధీనం అవ్వటం లేదు కదా? అప్పుడప్పుడు మాయ రాజ్యం, అప్పుడప్పుడు స్వ రాజ్యం నడుస్తుందా? ఇలా నడుస్తుంది అంటే ఇప్పుడు ఇంకా సంపూర్ణ
Created by Universal Document Converter

వారసత్వం లభించలేనట్లే, ఇప్పుడింకా లభిస్తుంది. కనుక ఒకే రాజ్యం ఉందా? అని పరిశీలన చేసుకోండి. ఒకే ధర్మం అంటే ధారణ. విశేషమైన ధారణ ఏమిటి? పవిత్రత యొక్క ధారణ ఉండాలి. ఒకే ధర్మం అంటే సంకల్పం, స్వప్నంలో కూడా పవిత్రత ఉందా? సంకల్పంలో కానీ స్వప్నంలో కానీ ఒకవేళ అపవిత్రత యొక్క ఛాయ ఉంటే ఏమంటారు? ఒకే ధర్మం ఉన్నట్లా? పవిత్రత సంపూర్ణంగా ఉందా? పరిశీలన చేసుకోండి. ఎందుకు? సమయం చాలా వేగంగా వెళ్ళిపోతుంది. సమయం వేగంగా వెళ్తున్నప్పుడు స్వయం నెమ్మదిగా వెళ్తే గమ్యానికి చేరుకోలేరు కదా! అందువలనే మాటిమాటికి పరిశీలన చేసుకోండి. ఒకే రాజ్యం ఉందా? ఒకే ధర్మం ఉందా? లా అండ్ ఆర్డర్ ఉందా? లేక మాయ తన యొక్క ఆర్డర్‌పై నడిపిస్తుందా? పరమాత్మ పిల్లలు శ్రీమతం యొక్క లా అండ్ ఆర్డర్‌లో నడిచేవారు కానీ మాయ యొక్క ఆర్డర్‌లో నడిచేవారిగా ఉండకూడదు. కనుక పరిశీలన చేసుకోండి – భవిష్యత్తు యొక్క అన్ని సంస్కారాలు ఇప్పుడే కనిపించాలి ఎందుకంటే అవి ఇప్పుడే నింపుకోవాలి. అక్కడ నింపుకోవటం కాదు, ఇక్కడే నింపుకోవాలి. సుఖం ఉందా? శాంతి ఉందా? సంపత్తివాన్‌గా ఉన్నారా? సుఖం అనేది ఇప్పటి సాధనాల ఆధారంగా లేదు కదా? అతీంద్రియసుఖం ఉందా? సాధనాలు ఇంద్రియాలకు ఆధారం. అతీంద్రియసుఖం సాధనాల ఆధారంగా లభించదు. అఖండశాంతి ఉందా? ఖండితం అవ్వటంలేదు కదా? ఎందుకంటే సత్యయుగీ రాజ్యం యొక్క మహిమ ఏమిటి? అఖండ శాంతి, స్థిర శాంతి ఉంటుంది అని. సంపన్నత ఉందా? సంపత్తి ద్వారా ఏమి వస్తుంది? సంపన్నత వస్తుంది. సర్వ సంపత్తి ఉందా? గుణాలు, శక్తులు, జ్ఞానం ఇవే మీ సంపత్తి (సంపద). వారి యొక్క గుర్తు ఏమిటి? సంపత్తితో సంపన్నంగా ఉన్న వారి యొక్క గుర్తు ఏమిటి? సంతుష్టంగా ఉంటారు. సర్వ ప్రాప్తులకు ఆధారం – సంతుష్టత. అసంతుష్టత అప్రాప్తికి సాధనం. కనుక పరిశీలన చేసుకోండి. ఒక విశేషత కూడా తక్కువ అవ్వకూడదు. ఇంతగా పరిశీలన చేసుకుంటున్నారా? చేసుకుంటున్నారా? మొత్తం ప్రపంచం ఇప్పుడు మీ సంస్కారాల ద్వారానే తయారవుతుంది. ఇప్పటి సంస్కారాలు భవిష్య ప్రపంచాన్ని తయారుచేస్తాయి. మీరందరు ఏమంటున్నారు? మీరెవరు? విశ్వపరివర్తకులు కదా! అవునా? విశ్వపరివర్తకులేనా? విశ్వపరివర్తనకు ముందు స్వ పరివర్తన ఉండాలి. కనుక ఈ అన్ని సంస్కారాలు మీలో పరిశీలన చేసుకోండి. దీని ద్వారా నేను 108 మాలలలోకి వస్తానా లేక ముందు వస్తానా, వెనుక వస్తానా అనేది అర్థం చేసుకోండి. ఈ పరిశీలన అనేది ఒక దర్పణం, ఈ దర్పణంలో మీ యొక్క వర్తమానం మరియు భవిష్యత్తుని చూసుకోండి. చూసుకుంటున్నారా?

ఇప్పుడు హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా! హోలీ జరుపు కునేటందుకు వచ్చారు, మంచిది. హోలీ యొక్క అర్థం వర్ణన చేశారు కదా! చేశారు కదా? బాప్‌దాదా ఈరోజు విశేషంగా డబల్ విదేశీయులకు చెప్తున్నారు, డబల్ విదేశీయులు కూడా వెంట ఉన్నారు. ఇది చాలా మంచిగా ఉంది. మదువనం వారితో కలిసి చెప్తున్నాను. ఎవరైతే వచ్చారో బొంబాయి నుండి వచ్చినా, ఢిల్లీ నుండి వచ్చినా కానీ ఈ సమయంలో అందరు మధువనం నివాసీయులే డబల్ విదేశీయులు కూడా ఈ సమయంలో ఎక్కడ ఉన్నారు? మధువనం నివాసీయులు కదా! మధువనం నివాసీయులుగా అవ్వటం మంచిది కదా! పిల్లలందరిలో ఇక్కడ ఎదురుగా కూర్చున్న పిల్లలైనా, నలువైపుల తమ, తమ స్థానాలలో కూర్చున్న పిల్లలైనా అందరిలో బాప్‌దాదా ఒక పరివర్తన కోరుకుంటున్నారు అది ఏమిటో ధైర్యం ఉంటే బాప్‌దాదా చెప్తారు. ధైర్యం ఉందా? ధైర్యం

Created by Universal Document Converter

ఉందా? ఉందా ధైర్యం? చేయవలసి ఉంటుంది. చేతులు ఎత్తాము అయిపోయింది ఇలా కాదు, చేయాలి. చేతులు ఎత్తడం సహజమే కానీ మనస్సుతో ఎత్తాలి. ఈరోజు కేవలం ఈ చేతులు ఎత్తడం కాదు, మనస్సుతో ఎత్తాలి.

డబల్ విదేశీయులు సమీపంగా కూర్చున్నారు కదా! దగ్గరవారికి మనస్సులోని విషయాలు చెప్తారు కదా! ఎక్కువమందికి బాప్‌దాదాతో, సేవతో చాలా ప్రేమ ఉంది. బాబా యొక్క ప్రేమ లేకుండా ఉండలేకపోతున్నారు మరియు సేవ లేకుండా కూడా ఉండలేకపోతున్నారు. ఈ సర్టిఫికెట్ చాలా మందికి మంచిగా ఉంది. బాప్‌దాదా నలువైపుల చూస్తున్నారు. కానీ .... కానీ అనే మాట వస్తుంది. చాలా మంది నుండి ఇదే ధ్వని వస్తుంది ఏదోక పాత సంస్కారం అది కావాలనుకోవటంలేదు కానీ ఆ పాత సంస్కారం మాటిమాటికి ఇప్పటికీ ఆకర్షితం చేస్తుంది. హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. హోలీ యొక్క అర్థం ఏమిటంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని. హోలీ అంటే అయిపోయింది. కొద్దిగా ఏ సంస్కారం ఉన్నా 5 శాతం ఉన్నా, 10 శాతం ఉన్నా, 50 శాతం ఉన్నా ఎంత ఉన్నా తక్కువలో తక్కువ 5 శాతం ఉన్నా ఈ రోజు సంస్కారాల యొక్క హోలీ జరుపుకోండి. సంస్కారం అనేది మధ్యమధ్యలో మనల్ని అలజడి చేస్తుంది ఇలా అందరు భావిస్తున్నారు కదా? హోలీ అంటే ఒకటి - అంటిస్తారు, రెండు - రంగులు జల్లుతారు. రెండు రకాలైన హోలీ ఉంటుంది. మరియు హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని అర్థం. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ఈ రోజు ఏవైతే పాత సంస్కారాలు ఉండిపోయాయో వాటి కారణంగా ప్రపంచం కూడా పరివర్తన అవ్వటంలేదో ఆ బలహీన సంస్కారాలను అంటించాలి అంటే అంతిమ సంస్కారం చేయాలి. అంటించడాన్ని కూడా సంస్కారం అంటారు కదా! మనుష్యులు చనిపోయినప్పుడు కూడా అంతిమ సంస్కారం ద్వారా సదాకాలికంగా సమాప్తి చేస్తారు కదా! ఈరోజు సంస్కారాలను కూడా సంస్కారం చేస్తారా? చేస్తారా? మీరు అంటారు కదా ఆ సంస్కారం కావాలి అనుకోవటంలేదు కానీ ఆ సంస్కారం వస్తుంది ఏమి చేయము? అని. ఇలా ఆలోచిస్తున్నారా? మంచిది, సరే అది పొరపాటుగా మీ దగ్గరికి వచ్చింది, ఒకవేళ ఎవరికైనా ఇచ్చేసిన వస్తువు తిరిగి మీ దగ్గరికి వస్తే ఏం చేస్తారు? జాగ్రత్తగా దానిని బీరువాలో పెట్టి ఉంచుతారా? ఒకవేళ వచ్చినా కానీ మనస్సులో పెట్టుకోకూడదు. ఎందుకంటే మనస్సులో బాబా కూర్చున్నారు కదా! బాబాతో పాటు ఆ సంస్కారాలను కూడా ఉంచుకుంటే మంచిగా అనిపిస్తుందా? మంచిగా అనిపించదు కదా! అందువలన ఒకవేళ పొరపాటుగా వచ్చినా కానీ బాబా, బాబా అనండి. అంతే అది సమాప్తి అయిపోతుంది. బిందువు పెట్టగలరు. బాబా ఎవరు? బిందువు కదా! కనుక మనస్సుతో బాబా అంటే బిందువు పెట్టగలరు. అలా కాకుండా బాబా తీసుకో, తీసుకో అని మీ దగ్గరే ఉంచుకుని బాబాని జ్ఞాపకం చేస్తే ఎలా తీసుకుంటారు? మొదట మీరు దానిని మీ వస్తువుగా భావించకుండా ఉంటే అప్పుడు బాబా దానిని తీసుకుంటారు. ఇతరుల వస్తువులను తీసుకునేవారిని ఏమంటారు? హోలీ జరుపుకుంటారా? జరుపుకుంటారా? హోలీ అంటే అయిపోయింది. ధృఢసంకల్పం పెట్టుకోండి, ఇలా మాటిమాటికి తొలగించుకుంటూ ఉంటే అది తొలగిపోతుంది. లోపల పెట్టుకోకండి. ఏమి చేయము, ఎలా చేయము, తొలగటంలేదు అనుకోవద్దు. తొలగించుకోవలసిందే. ధృఢసంకల్పం చేస్తారా? ఎవరైతే చేస్తారో వారు ఇప్పుడు చేతులు ఎత్తండి! పైపైకి ఎత్తటం కాదు, మనస్సుతో ఎత్తాలి. (కొంతమంది ఎత్తటం లేదు) ఇక్కడ

Created by Universal Document Converter

ఎత్తటం లేదు. చాలా మంచిది, శుభాకాంక్షలు,శుభాకాంక్షలు. ఒకవైపు ఎడ్వాన్స్‌పార్టీ వారు మాటిమాటికి బాబాని అడుగుతున్నారు - ఎప్పటి వరకు? ఎప్పటి వరకు? ఎప్పటి వరకు? అని. రెండవవైపు ఇప్పుడు ప్రకృతి కూడా పరివర్తన చేయండి అని అడుగుతుంది. బ్రహ్మాబాబా కూడా పరంధామం యొక్క ద్వారాన్ని ఎప్పుడు తెరుస్తారు? అని అడుగుతున్నారు. వెంట వెళ్ళాలి కదా! ఇక్కడే ఉండిపోరు కదా! వెంట వెళ్ళాలి, వెంట వెళ్ళి గేట్ తెరుస్తారు. తాళం బ్రహ్మాబాబా తీస్తారు కానీ వెంట ఉంటారు కదా! ఇప్పుడు ఇది పరివర్తన చేయండి. అసలు దానిని రానివ్వకూడదు. అది మన వస్తువు కాదు, రావణుని వస్తువు ఎందుకు పెట్టుకుంటున్నారు! ఇతరుల వస్తువు ఎవరైనా ఉంచుకుంటారా? కనుక ఇది ఎవరిది? రావణుడివి కదా! రావణుని వస్తువులు మీరెందుకు ఉంచుకుంటు న్నారు? ఉంచుకుంటారా? ఉంచుకోకూడదు కదా? పక్కాయేనా? పక్కాయేనా? మంచిది. రంగుల యొక్క హోలీ భలే జరుపుకోండి కానీ మొదట ఈ హోలీ జరుపుకోవాలి. మీరు చూస్తున్నారు కదా, మీ యొక్క మహిమ - దయా స్వరూపులు. కదా? మీరు దయాస్వరూప దేవీ దేవతలు కదా? కదా? దయ రావటంలేదా? మీ యొక్క సోదరీ, సోదరులు ఇంత దు:ఖంతో ఉన్నారు కదా వారిని చూసి మీకు దయ రావటంలేదా? దయ వస్తుందా? కనుక సంస్కారాలను మార్చుకోండి అప్పుడు ప్రపంచం కూడా పరివర్తన అయిపోతుంది. సంస్కారాలను మార్చుకోనంత వరకు ప్రపంచాన్ని పరివర్తన చేయలేరు. కనుక ఏమి చేస్తారు?

ఈరోజు శుభవార్త విన్నారు అందరికీ దృష్టి ఇవ్వాలి అని. మంచి విషయమే. బాప్‌దాదా పిల్లల యొక్క ఆజ్ఞాకారియే కానీ ... కానీ అనే శబ్దం విని నవ్వుతున్నారు, భలే నవ్వండి. దృష్టి ద్వారా సృష్టి మారుతుంది అని చెప్తారు. కనుక ఈరోజు యొక్క దృష్టి ద్వారా సృష్టిని పరివర్తన చేయాలి. ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు, సంపన్నత లేక ఏదైతే ప్రాప్తి లభిస్తుందో దాని యొక్క అభ్యాసం చాలా సమయం నుండి ఉండాలి. సమయానికి అయిపోతుంది అనుకోకండి. చాలా సమయం యొక్క రాజ్యభాగ్యం తీసుకోవాలంటే చాలా సమయం సంపన్నత కూడా ఉండాలి. మంచిగా ఉన్నారు కదా? డబల్ విదేశీయులు సంతోషంగా ఉన్నారా?

ఇప్పుడు శాంతివనం యొక్క బేహద్ ఇంటిలో ఉన్నారు కదా! ప్రతి స్థానానికి లాభం ఉంది. పైన స్థానానికి లాభం ఉంది, శాంతివనానికి లాభం ఉంది. ఇక్కడ పరివారానికి, దాదీలకు సమీపంగా ఉన్నారు మరియు అక్కడ బాప్‌దాదా యొక్క కర్మభూమికి సమీపంగా ఉంటారు. కానీ మంచిగా అనిపిస్తుందా లేక లేదా? పైన స్థానం కొంచెంగా జ్ఞాపకం వస్తుందా? బాప్‌దాదాకి ఇదే ఆనందంగా ఉంది డబల్ విదేశీయులు ఒకే సమయంలో చాలా సంఖ్యను పెంచుతున్నారు. సంఖ్య కారణంగా పైన ఉండలేకపోతున్నారు కదా! సంఖ్య పెంచడం సంతోషం యొక్క విషయమే కదా! మరియు ఒకే సమయంలో అందరు ఒక చోట ఉండటం ఇది కూడా ఒక అనుభవం కదా! మరియు అందరికంటే ముందు మధువనం నివాసీయులు డబల్ విదేశీయులకు ధన్యవాదాలు చెప్పాలి ఎందుకంటే డబల్ విదేశీయుల సమయంలో మధువనం నివాసీయులకు అవకాశం ఇచ్చారు. మధువనం వారు చప్పట్లు కొట్టండి. మదువనం వారు ఎంత సంతోషపడుతున్నారో చూడండి. లేకపోతే పూర్తి సీజన్‌లో మధువనం నివాసీయులకు అవకాశం ఎక్కడ లభించింది, డబల్ విదేశీయులు అవకాశం ఇచ్చారు కనుక బాప్‌దాదా కూడా ధన్యవాదాలు ఇస్తున్నారు.

**మాతలతో** - మాతలు చాలా తెలివైనవారు. బాప్‌దాదా మాతలకు ముందుకు వెళ్ళే అవకాశం

Created by Universal Document Converter

ఇచ్చారు. ఆ అవకాశాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు కనుక చాలా, చాలా శుభాకాంక్షలు. చాలా మంచి శక్తి అవతారాలుగా ఉన్నారు. మీ సంఘటనను ఇంకా పెంచుకోండి. ఎక్కడైనా మాతల యొక్క సంఖ్య ఎక్కువగా ఉంది. డబల్ విదేశీయులలో ఇప్పుడు కూడా మాతల సంఖ్య ఎక్కువగా ఉంది, భారతవాసీయులలో కూడా మాతల సంఖ్య ఎక్కువగా ఉంది. మొత్తం కల్పంలో ఇప్పుడు మీకు అవకాశం లభించింది కనుక మీ అవకాశాన్ని మంచిగా తీసుకున్నారు. (సెంటర్ నివాసీయులు మరియు ఎన్.సి.ఓ. మీటింగ్ యొక్క సోదరీ సోదరులతో మాట్లాడుతున్నారు) చాలా మంచిది.

**సేవాకేంద్ర నివాసీయులు** అంటే పుణ్యం యొక్క ఖాతా పెంచుకునే వారు. ఎవరు వచ్చినా వారికి బాబా యొక్క పరిచయం చెప్పి బాబా వారిగా చేస్తున్నారు ఈ పుణ్యం జమ అయిపోతుంది. కనుక సేవాకేంద్ర నివాసీయులు సదా మిమ్మల్ని మీరు నేను పుణ్యాత్మను, పుణ్యం జమ చేసుకోవడానికి అవకాశం లభించింది అని భావించాలి. ఎంతెంత పుణ్యం జమ అవుతూ ఉంటుందో అంతగా కొద్దిగా స్వప్నంలో అయినా కొద్దిగా పాపరేఖ ఏదైనా ఉండిపోయినా అది సమాప్తి అయిపోతుంది. ఇది పుణ్యాత్మల యొక్క గ్రూప్. కుమారులు, పాండవులు కూడా సేవకు నిమిత్తం అయ్యారు. ఇది మంచి అవకాశం లభించింది. సదా సేవను పెంచడానికి నిమిత్తంగా అయ్యి వచ్చారు. పాండవులు, శక్తులు ఇద్దరికీ బాప్‌దాదా సేవ యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది. చిన్న పిల్లలు కూడా అద్భుతం చేసి చూపిస్తారు. పెద్దవారు చేయలేని సేవ చిన్న పిల్లలు చేస్తారు. ఎందుకంటే పిల్లలపై అందరికీ ప్రేమ ఉంటుంది కదా! చాలా మంచిగా చేశారు, చాలా మంచిది. మంచిది, బాప్‌దాదా చెప్పిన విషయం మర్చిపోకండి, జ్ఞాపకం ఉంచు కోండి. ఇప్పుడు పాత సంస్కారాల యొక్క సమాప్తి సమారోహం జరుపుతారు. ఆ సమారోహానికి మిమ్మల్ని పిలుస్తాను కానీ ఎవరైతే చేస్తారో వారినే పిలుస్తారు. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి మూడు సింహాసనాధికారి పిల్లలకు, విశేషాత్మలకు, సదా స్వరాజ్యాధికారి విశేషాత్మలకు, సదా దయాహృదయులుగా అయ్యి ఆత్మలకు సుఖం, శాంతి యొక్క బిందువు ఇచ్చే మహాదాని ఆత్మలకు, సదా ధృడత మరియు సఫలత యొక్క అనుభవం చేసుకునే బాబా సమానమైన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఈ సంవత్సరం విశేష జీవన్ముక్తి సంవత్సరంగా జరుపుకోండి ఏకత మరియు ఏకాగ్రత ద్వారా బాబాని ప్రత్యక్షం చేయండి..... 20-3-04

ఈరోజు స్నేహసాగరుడైన బాప్‌దాదా నలువైపుల ఉన్న స్నేహి పిల్లలను చూస్తున్నారు. బాబాకి కూడా పిల్లలపై మనస్పూర్వక అవినాశి స్నేహం ఉంది మరియు పిల్లలకు కూడా బాబాపై మనస్పూర్వక స్నేహం ఉంది. ఈ పరమాత్మ స్నేహం, మనస్సు యొక్క స్నేహం కేవలం బాబా మరియు పిల్లలకే తెలుసు. బ్రాహ్మణాత్మలైన మీరే పరమాత్మ స్నేహానికి పాత్రులు. భక్తి ఆత్మలు పరమాత్మ స్నేహం కొరకు దాహంతో ఉన్నారు, పిలుస్తున్నారు. భాగ్యవాన్ బ్రాహ్మణాత్మలైన మీరు పరమాత్మ ప్రేమకు పాత్రలుగా అయ్యారు. బాప్‌దాదాకి తెలుసు పిల్లలకు విశేషమైన ప్రేమ ఉంది ఎందుకు? ఎందుకంటే ఈ సమయంలోనే సర్వఖజానాలకు యజమాని అయిన బాబా ద్వారా

Created by Universal Document Converter

సర్వ ఖజానాలు లభిస్తున్నాయి. ఈ ఖజానాలు కేవలం ఈ ఒక జన్మకే కాదు కానీ అనేక జన్మల వరకు అవినాశిగా మీ వెంట వస్తాయి. బ్రాహ్మణాత్మలైన మీరు ప్రపంచం వారి వలె ఖాళీ చేతులతో వెళ్ళరు, సర్వ ఖజానాలతో ఉంటారు. ఇటువంటి అవినాశి ఖజానాల ప్రాప్తి యొక్క నషా ఉంటుంది కదా! మరియు పిల్లలందరు అవినాశి ఖజానాలను జమ చేసుకున్నారు కదా! జమ యొక్క నషా, జమ యొక్క సంతోషం సదా ఉంటుంది కదా! ప్రతి ఒక పిల్లవాని ముఖంలో ఖజానాల జమ యొక్క మెరుపు కనిపిస్తుంది. బాబా ద్వారా ఏమి ఖజానాలు లభించాయో తెలుసు కదా? ఎప్పుడైనా మీ జమ ఖాతాను పరిశీలన చేసుకుంటున్నారా? బాబా అయితే పిల్లలందరికీ ప్రతి ఖజానా అఖండంగా ఇస్తారు. కొంతమందికి తక్కువ, కొంతమందికి ఎక్కువ ఇవ్వటంలేదు. ప్రతి పిల్లవాడు అఖండమైన అనంతమైన, అవినాశి ఖజానాలకు యజమానులు. పిల్లలుగా అవ్వటం అంటే ఖజానాలకు యజమానిగా అవ్వటం. బాప్‌దాదా ఎన్ని ఖజానాలు ఇచ్చారు అనేది చూస్కోండి.

1. అన్నింటికంటే మొదటి ఖజానా - జ్ఞానధనం. అందరికీ జ్ఞానధనం లభించిందా? లభించిందా లేక లభించాలా? మంచిది, జమ కూడా చేసుకున్నారా? లేక కొద్దిగా జమ చేసుకుని కొద్దిగా పోగొట్టుకున్నారా? జ్ఞానధనం అంటే తెలివైన వారిగా అయ్యి, త్రికాలదర్శిగా అయ్యి కర్మ చేయాలి. నాలెడ్జ్‌ఫుల్ అవ్వాలి. ఫుల్ నాలెడ్జ్ మరియు మూడు కాలాల యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకుని జ్ఞానధనాన్ని కార్యంలో ఉపయోగించాలి. ఈ జ్ఞాన ఖజానాను ప్రత్యక్ష జీవితంలో, ప్రతి కార్యంలో ఉపయోగించడం ద్వారా విధి ద్వారా సిద్ధి లభిస్తుంది. కొన్ని బంధనాల నుండి ముక్తి జీవన్ముక్తి లభిస్తుంది. అనుభవం చేసుకుంటున్నారా? సత్యయుగంలోనే జీవన్ముక్తి లభిస్తుంది అని కాదు, ఇప్పుడు కూడా అనగా ఈ సంగమయుగీ జీవితంలో కూడా అనేక హద్దు యొక్క బంధనాల నుండి ముక్తి లభిస్తుంది. జీవితం బంధనముక్తంగా అవుతుంది. ఎన్ని బంధనాల నుండి ఫ్రీ అయ్యారో తెలుసు కదా! ఎన్ని రకాలైన హా! హా!! కారాల నుండి ముక్తి అయ్యారు! మరియు సదా హా! హా!! కారాలు సమాప్తి అయ్యి, ఓహో! ఓహో!! అంటున్నారు. ఒకవేళ ఏదైనా విషయంలో కొద్దిగా అయినా నోటినుండి కాకపోయినా సంకల్పంలో అయినా, స్వప్నంలో అయినా మనస్సులో హా, హా కారాలు వస్తే జీవన్ముక్తులుగా కాలేనట్లే. ఓహో! ఓహోహో!! ఇలా ఉన్నారా? మాతలు హా, హా కారాలు చేయటంలేదు కదా? లేదు కదా? అప్పుడప్పుడు చేస్తున్నారా? పాండవులు చేస్తున్నారా? భలే నోటితో అనకపోయినా కానీ సంకల్పంలో అయినా ఏ విషయంలో అయినా వస్తే ఎగరలేరు. హా! అంటే బంధన. ఎగిరేకళ అంటే జీవన్ముక్తులుగా బంధన ముక్తులుగా ఉండటం. కనుక పరిశీలన చేసుకోండి. ఎందుకంటే బ్రాహ్మణాత్మలు ఏమైనా బంగారపు లేదా వజ్రపు త్రాళ్ళతో బంధించబడి ఉంటే, బ్రాహ్మణాత్మలు స్వయం బంధనముక్తులుగా కానంత వరకు సర్వాత్మల కొరకు ముక్తి యొక్క గేట్ తెరవలేరు. మీరు బంధనముక్తులుగా అవ్వటం ద్వారా సర్వాత్మల కొరకు ముక్తి యొక్క గేట్ (ద్వారం) తెరవగలరు. గేట్ తెరిచేటువంటి మరియు సర్వాత్మలను దు:ఖం, అశాంతి నుండి ముక్తి చేసే బాధ్యత మీపై ఉంది. కనుక ఎంత వరకు మీ భాద్యత నిలుపుకుంటున్నారో పరిశీలన చేసుకోండి. మీరందరు బాప్‌దాదాతో పాటుగా విశ్వపరివర్తన కార్యం యొక్క బాధ్యత తీసుకున్నారు. బాధ్యతధారులే కదా! "బాబా కావాలనుకుంటే ఏదైనా చేయగలరు. కానీ బాబాకి పిల్లలపై ప్రేమ ఉంది, కనుక ఒంటరిగా చేయాలనుకోవటం లేదు". పిల్లలైన మీరందరు బాబా వెంటే అవతరించారు. శివరాత్రి జరుపుకున్నారు కదా! ఏమంది

Created by Universal Document Converter

జరుపుకున్నారు? కేవలం బాప్‌దాదా ఒక్కరిదే జరిపారా? మీ అందరిదీ కూడా జరుపుకున్నారు కదా! బాబాకి ఆది నుండి అంతిమం వరకు సహయోగులు. ఆది నుండి అంతిమం వరకు సహయోగులం అనే నషా ఉంటుందా? భగవంతునికి సహయోగులు. కనుక బాప్‌దాదా ఈ సంవత్సరం యొక్క సీజన్ అంతిమంలో పిల్లల నుండి ఇదే కోరుకుంటున్నారు, ఏమి కోరుకుంటున్నారో చెప్పమంటారా? చేయవలసి ఉంటుంది. కేవలం వినటం కాదు, చేయవలసి ఉంటుంది. టీచర్స్ సరేనా? టీచర్స్ చేతులు ఎత్తండి? టీచర్స్ విసనకర్రలతో విసురుకుంటున్నారు, వేడిగా అనిపిస్తుందా! మంచిది, టీచర్స్ అందరు మీరు చేసి మరియు చేయిస్తారా? మంచిది, విసురుకుంటున్నారు మరియు చేతులు కూడా ఊపుతున్నారు. చాలా మంచిది. బాప్‌దాదా ఈ సీజన్ యొక్క సమాప్తి సమారోహంలో ఒక క్రొత్త రకమైన దీపావళి జరుపుకోవాలనుకుంటున్నారు. అర్థమైందా! మీరందరు దీపావళి జరుపుకోవడానికి తయారుగా ఉన్నారా? ఎవరు తయారుగా ఉన్నారో వారు చేతులు ఎత్తండి! అలాగే అనటం కాదు. బాప్‌దాదాని సంతోషం చేయటం కోసం చేతులు ఎత్తడం కాదు, మనస్సుతో ఎత్తాలి. బాప్‌దాదా తన మనస్సు యొక్క ఆశలను సంపన్నం చేసే దీపం వెలగాలి అని కోరుకుంటున్నారు. బాప్‌దాదా ఆశాదీపాల దీపావళి జరుపుకోవాల నుకుంటున్నారు. ఏమి దీపావళి జరుపుకోవాలో అర్థమైందా? స్పష్టమైందా? పాండవులకు స్పష్టమైందా? బాప్‌దాదా ఆశల యొక్క దీపం ఏమిటి? గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం సీజన్ కూడా సమాప్తి అయిపోయింది. బాప్‌దాదా చెప్పారు – మీరందరు ఏమి సంకల్పం చేశారో జ్ఞాపకం ఉందా? కొంతమంది ఆ సంకల్పాన్ని సంకల్పం వరకు పూర్తి చేశారు, కొంతమంది సంకల్పాన్ని సగం పూర్తి చేశారు, కొంతమంది ఆలోచిస్తూ, ఆలోచన వరకు ఉండిపోయారు. క్రొత్త విషయమేమి కాదు, పాతవిషయమే – స్వపరివర్తన ద్వారా సర్వుల పరివర్తన. విశ్వం యొక్క విషయం వదిలేయండి, బాప్‌దాదా స్వ పరివర్తన ద్వారా బ్రాహ్మణ పరివారం యొక్క పరివర్తన చూడాలను కుంటున్నారు. ఇప్పుడిక వీరు ఇలా ఉన్నారు, వారు అలా ఉన్నారు ఇలాంటి విషయాలు బాబా వినాలనుకోవటం లేదు. వీరు మారితే నేను మారతాను, వీరు చేస్తే నేను చేస్తాను .... అని అనుకోవద్దు దీనిలో విశేషంగా బ్రహ్మాబాబా పిల్లలకు చెప్తున్నారు నా సమానంగా అర్జునులుగా అవ్వండి. దీనిలో మొదట నేను అనుకోండి, ఫలానా వారు అని కాదు. నేను కళ్యాణకారిని అని భావించాలి. హద్దు యొక్క నేను అనేది క్రిందకి పడేస్తుంది. దీనిలో ముందు నేను అనాలి. ఎవరు చేస్తారో వారే అర్జునులు అనే మహిమ ఉంది కదా! అర్జునుడు అంటే నెంబర్ వన్. నెంబరువారీ కాదు నెంబర్‌వన్. మీరు మొదటి నెంబర్‌గా అవ్వాలనుకుంటున్నారా లేక రెండవ నెంబర్‌గా అవ్వాలనుకుంటున్నారా? కొన్ని కార్యాలలో బాప్‌దాదా చూస్తున్నారు, నవ్వు వచ్చే విషయమే, పరివారం యొక్క విషయం చెప్తున్నాను. పరివారం కూర్చున్నారు కదా! బాప్‌దాదా దగ్గరికి సమాచారం వస్తుంది. కేవలం విశేషాత్మల కొరకు కొన్ని ప్రోగ్రామ్స్ జరుగుతాయి అటువంటి సమయాలలో బాప్‌దాదా దగ్గరికి కొన్ని సంకల్పాలు చేరుకుంటున్నాయి, దాదీల దగ్గరికీ కూడా చేరుకుంటున్నాయి ఎందుకంటే సాకారంలో దాదీలు ఉంటారు కదా! బాప్‌దాదా దగ్గరికి ఏమి సంకల్పాలు చేరుకుంటున్నాయి? ఈ కార్యక్రమంలో నా పేరు కూడా ఉండాలి, నేను మాత్రం ఏమి తక్కువ, నా పేరు ఎందుకు లేదు? ఇలా సంకల్పాలు వస్తున్నాయి. అదేవిధంగా బాబా చెప్తున్నారు – అర్జునులుగా అయ్యే విషయంలో కూడా మీ పేరు ఎందుకు ఉండకూడదు?

Created by Universal Document Converter

ఉండాలి కదా? మహారథులు కూర్చున్నారు కదా చెప్పండి! మీ పేరు ఉండాలా? బ్రహ్మాబాబా అన్నీ చేసి చూపించారు, వారు చేయటంలేదు, వీరు చేయటం లేదు అని ఎవ్వరినీ చూడలేదు. మొదట నేను అనుకునేవారు. దీనిలో ఎవరైతే మొదట నేను అనుకుంటారో వారు రాయల్ రూపం యొక్క నేను అనే దాని గురించి చెప్పాను కదా దాని నుండి ముక్తి అవుతారు. ఈ సీజన్ యొక్క సమాప్తిలో బాప్‌దాదా యొక్క ఆశ ఇదే - ప్రతి ఒక పిల్లవాడు అనగా ఎవరైతే బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులుగా పిలవబడుతూ, అంగీకరిస్తూ, తెలుసుకున్నారో ఆ ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ సంకల్పంలో కూడా ఏదైతే హద్దు యొక్క బంధన ఉంటుందో దాని నుండి కూడా ముక్తి అవ్వాలి. బ్రహ్మాబాబా సమానంగా బంధనముక్తులుగా, జీవన్ముక్తులుగా అవ్వాలి. సాధారణ జీవితం యొక్క ముక్తులుగా అవ్వటం కాదు. ఈ సంవత్సరం బ్రాహ్మణ శ్రేష్ఠ జీవన్ముక్తి సంవత్సరంగా జరుపుకోండి. ప్రతి ఒక బ్రాహ్మణాత్మ తన యొక్క సూక్ష్మ బంధనాల గురించి తెలుసుకున్నంతగా ఎవరు తెలుసుకోలేకపోతున్నారు. బాప్‌దాదాకి అయితే తెలుసు ఎందుకంటే బాప్‌దాదా దగ్గర టీ.వీ ఉంది. దేహం యొక్క టీ.వీ కాదు, మనస్సు యొక్క టి.వీ ఉంది. ఇప్పుడు సీజన్ సమాప్తి అయిపోయింది మరలా సీజన్ ఉంటుంది కదా! ఉంటుందా లేక శెలవు ఇమ్మంటారా? ఒక సంవత్సరం శెలవు ఇమ్మంటారా? వద్దా? శెలవు ఇమ్మంటారా? ఒక సంవత్సరం శెలవు ఇమ్మంటారా? వద్దా, పాండవులు చెప్పండి - ఒక సంవత్సరం శెలవు ఇమ్మంటారా? (దాదీజీ నెలలో 15 రోజులు శెలవు అని చెప్పారు) మంచిది, చాలా మంచిది, అందరు చెప్తున్నారు ఎవరైతే శెలవు వద్దు అంటారో వారు చేతులు ఎత్తండి! మంచిది, పైన గ్యాలరీలో ఉన్నవారు చేతులు ఊపటంలేదు. మంచిది, చాలా మంచిది. బాప్‌దాదా సదా పిల్లలు చెప్పిన దానికి హాజీ, హాజీ (అలాగే, అలాగే) అంటారు. అయితే పిల్లలు బాబా చెప్పినదానికి ఎప్పుడు హాజీ (అలాగే బాబా) అంటారు? బాబా అయితే హాజీ అన్నారు కనుక బాబా కూడా ఒక షరతు పెడుతున్నారు, ఆ షరతుకి అంగీకారమేనా? అందరు హాజీ అనండి. పక్కాయేనా? కొద్దిగా అయినా పెదచెవిన పెట్టరు కదా! ఇప్పుడు అందరి ముఖాలు టి.వీలో చూపించండి. పిల్లలందరు హాజీ, హాజీ అనేవారు అని బాబాకి కూడా ఆనందం అనిపిస్తుంది.

బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ఈ కారణంగా లేదా ఆ కారణంగా ఈ బంధన .... ఇలా కారణాలు చెప్పకూడదు, సమస్యగా కాదు, సమాధాన స్వరూపంగా అవ్వాలి మరియు సహయోగులను కూడా తయారు చేయాలి ఎందుకంటే సమయం యొక్క పరిస్థితిని చూస్తున్నారు కదా! భ్రష్టాచారంయొక్క వార్తలు ఎంతగా పెరిగిపోతున్నాయి! భ్రష్టాచారం, హత్యాచారం అతిలోకి వెళ్ళిపోతున్నాయి. కనుక శ్రేష్టాచారం యొక్క జెండా మొదట ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సులో ఎగరవేయాలి అప్పుడు విశ్వంలో ఎగురవేయగలరు. ఎన్ని శివరాత్రులు జరుపుకున్నారు! ప్రతి శివరాత్రికి ఇదే సంకల్పం చేస్తున్నారు - విశ్వంలో బాబా యొక్క జెండా ఎగరవేయాలి అని. విశ్వంలో బాబా యొక్క ప్రత్యక్షత జెండా ఎగరవేసేముందు ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సులో లేదా హృదయసింహాసనంలో సదా బాబా యొక్క జెండా ఎగరవేయాలి. ఈ జెండా ఎగరవేయడానికి కేవలం రెండు మాటలను కర్మలోకి తీసుకురావాలి. సంకల్పంలో, బుద్ధిలో ఉండటం కాదు, కర్మలోకి తీసుకు రావాలి. మనస్సులో, కర్మలో, సంబంధంలో, సంపర్కంలోకి తీసుకురావాలి. కష్టమైన మాటలు కాదు, సాధారణమైన మాటలు. అవి 1. నవ్వుల సంబంధం, సంపర్కంలో

Created by Universal Document Converter

పరస్పరం ఏకతగా ఉండాలి. అనేక సంస్కారాలు ఉంటాయి. అనేకతలో ఏకత ఉండాలి. 2. ఏదైతే శ్రేష్ఠ సంకల్పం చేస్తున్నారో, అది బాప్‌దాదాకి చాలా మంచిగా అనిపిస్తుంది, మీరు సంకల్పం చేసినప్పుడు ఆ సంకల్పం విని, చూసి బాబా చాలా ఆనందం అయిపోతున్నారు ఓహో పిల్లలు! ఓహో!! ఓహో శ్రేష్ఠ సంకల్పం! ఓహో!! అనుకుంటున్నారు. కానీ కానీ .... అనేది వస్తుంది. రాకూడదు కానీ వస్తుంది. చాలా మందికి 90 శాతం సంకల్పం చాలా మంచిగా ఉంటుంది. ఈరోజు ఈ పిల్లవాని సంకల్పం చాలా మంచిగా ఉంది అని బాప్‌దాదా అనుకుంటున్నారు, ఉన్నతి అవుతారు అనుకుంటున్నారు కానీ మాటలో సగం తక్కువ అయిపోతుంది, కర్మలో మూడు వంతులు తగ్గిపోతుంది మిక్స్ అయిపోతుంది. కారణం ఏమిటి?

సంకల్పంలో ఏకాగ్రత, ధృడత లేదు. సంకల్పంలో ఏకాగ్రత ఉంటే ఏకాగ్రత అనేది సఫలతకు సాధనం. దానిలో తేడా వచ్చేస్తుంది. కారణం ఏమిటి? బాబా ఫలితంలో ఒకే విషయం చూశారు అదేమిటంటే - ఇతరులను ఎక్కువగా చూస్తున్నారు. మీరు చెప్తారు కదా - ఒక వ్రేలుతో ఇతరులను చూపిస్తున్నాము అంటే నాలుగు వ్రేలు మనల్ని చూపిస్తున్నాయి అని. ఆ నాలుగు చూడటం లేదు ఆ ఒకటే చూస్తున్నారు. అందువలనే ధృఢత, ఏకాగ్రత, ఏకత చలిస్తున్నాయి. వారు చేస్తే నేను చేస్తాను ఇలా రెండవ నెంబర్ వారిగా అయిపోతున్నారు. లేకపోతే మీ స్లోగన్ మార్చేసుకోండి. స్వపరివర్తనయే విశ్వపరివర్తన అనడానికి బదులు విశ్వ పరివర్తనయే స్వపరివర్తన అని అనండి. లేకపోతే ఇతరుల పరివర్తనతో స్వపరివర్తన అనండి. మార్చేస్తారా? మార్చరా? ఇప్పుడు బాప్‌దాదా కూడా ఒక షరతు పెడుతున్నారు అంగీకారమేనా? బాప్‌దాదా 6 నెలలలో ఫలితం చూస్తారు అప్పుడు వస్తాను లేకపోతే రాను. బాబా హాజీ అన్నారు కనుక పిల్లలు కూడా హాజీ అనాలి కదా! ఏది ఏమైనా కానీ బాప్‌దాదా చెప్తున్నారు - స్వపరివర్తన కోసం ఈ హద్దు యొక్క నేను అనేది చనిపోవాలి. శరీరంతో చనిపోవటం కాదు, నేను, నాది అనేదానితో చనిపోవాలి. నేను సత్యం, నేను ఇది, నేనేమి తక్కువ, ఈ నేను అనే దానితో చనిపోవాలి. ఇలా చనిపోవటం కూడా చాలా మధురమైన మృత్యువు. ఇది చనిపోవటం కాదు, 21జన్మలు రాజ్యభాగ్యంతో జీవించడం. అంగీ కారమేనా? టీచర్స్‌కి అంగీకారమేనా? డబల్ విదేశీయులకు అంగీకారమేనా? డబల్ విదేశీయులు ఏ సంకల్పం చేసినా చేయటంలో ధైర్యం పెట్టుకుంటారు. ఈ విశేషత వారిలో ఉంది. మరియు విదేశీయులు డబల్ ధైర్యం పెట్టుకుంటే భారతవాసీయులు త్రిబుల్ (మూడు రెట్లు) ధైర్యం పెట్టుకునేవారు. కనుక అర్ధమైందా! బాప్‌దాదా ఇదే చూడాలనుకుంటున్నారు. బాప్‌దాదా శ్రేష్ఠ ఆశల దీపం ప్రతి పిల్లవానిలో వెలుగుతూ చూడాలని బాప్‌దాదా అనుకుంటున్నారు. ఇప్పుడు ఈ దీపావళి జరుపుకోండి. 6 నెలల తర్వాత జరుపుకోండి బాప్‌దాదా ఈ దీపావళి ప్రోగ్రామ్ చూసిన తర్వాత తన ప్రోగ్రామ్ చెప్తారు. చేయవలసిందే. మీరు చేయకపోతే వెనుక వచ్చేవారు చేస్తారా ఏమిటి! 16 వేల మాలలోకి, 108 మాలలోకి పాతవారే రావలసి ఉంటుంది. క్రొత్తవారైతే వెనుక వస్తారు. కొంతమంది లాస్ట్ సో ఫాస్ట్ కూడా ఉంటారు. కొంతమంది లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్ వచ్చేస్తారు. కొంతమంది దీనికి ఉదాహరణగా ఉంటారు కానీ కొద్ది మందే ఉంటారు. మిగిలిన వారు మీరే ఉంటారు, ప్రతి కల్పం మీరే తయారయ్యారు, మీరే తయారవ్వాలి. విదేశంలో కూర్చున్నా, దేశంలో కూర్చున్నా, ఎక్కడ కూర్చున్నా కానీ ఎవరైతే చాలా సమయం పక్కా నిశ్చయబుద్ధిగా ఉంటారో వారు తప్పక అధికారులు అవుతారు. బాప్‌దాదా చాలా సమయం

Created by Universal Document Converter

యొక్క మంచి పురుషార్థులను, సంపూర్ణ పురుషార్థులు కాకపోయినా మంచి పురుషార్థులను వదిలి వెళ్ళరు, వెంటే తీసుకువెళ్తారు. కనుక మేమే తయారయ్యాము, అవుతాము మరియు మేమే వెంట ఉంటాము అని పక్కా నిశ్చయంతో ఉండండి. పక్కాయేనా? శుభ చింతకులుగా, శుభ చింతనతో, శుభభావన, పరివర్తన యొక్క భావన, సహయోగం ఇచ్చే భావన, దయాహృదయం యొక్క భావనలను ప్రత్యక్షం చేయండి. ఇప్పుడు గుప్తంగా ఉంచారు, ప్రత్యక్షం చేయండి. శిక్షణ ఎక్కువ ఇవ్వకండి, క్షమించండి. శిక్షణ ఇవ్వటంలో ఒకరికంటే ఒకరు తెలివైన వారు కానీ క్షమతో శిక్షణ ఇవ్వండి. మురళి వినిపించడం, కోర్సు చెప్పటం ఈ ప్రోగ్రామ్స్ ద్వారా భలే శిక్షణ ఇవ్వండి కానీ పరస్పరం కార్యవ్యవహారంలోకి వస్తునప్పుడు క్షమతో శిక్షణ ఇవ్వండి. కేవలం శిక్షణ ఒకటే ఇవ్వటం కాదు, దయాభావంతో శిక్షణ ఇస్తే మీ దయాభావం ద్వారా ఇతరులలో బలహీనత క్షమించబడుతుంది. అర్ధమైందా! చాలామంది చాలా రకాలైన సేవలు చేశారు మరియు ఇప్పుడు కూడా చేస్తున్నారు కానీ బాప్‌దాదా ఒక సైగ చేస్తున్నారు - (క్వాంటిటీ) సంఖ్యను పెంచేసేవ మరియు (క్వాలిటీ) లక్షణాలు కలిగిన వారి సేవ రెండు రకాలైన సేవలు చేయండి కానీ లక్షణాలు కలిగిన వారి సేవకు సహయోగులు అవ్వండి. సేవావేదికపైకి లక్షణాలు కలిగిన వారిని తీసుకురండి. క్వాలిటీ మరియు క్వాంటిటీ రెండు సేవలు ఉండాలి. అంతే కానీ సంఖ్య వెనకపడి లక్షణాలు కలిగిన వారిని మర్చిపోకండి. ఎందుకంటే సమయం సమీపంగా వస్తుంది. లక్షణాలు కలిగినవారి కార్యం ద్వారానే బాబా యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. సందేశం ఇవ్వటం కూడా అవసరమే. సందేశవాహకులుగా అవ్వటం కూడా అవసరం.

మంచిది, ఇప్పుడు వినటం అంటే నింపుకోవటం, నింపుకోవటం అంటే స్వరూపంలోకి తీసుకు రావటం. ఇప్పుడు 6 లక్షల బ్రాహ్మణ పరివారం ఒకరికొకరు సదా స్నేహిగా, సహయోగిగా మరియు సదా ధైర్యం పెంచుకునే వారిగా ఉండాలి.

ఇప్పుడు ఒక్క సెకనులో మనస్సుకి యజమానిగా అయ్యి మనస్సుని ఎంత సమయం కావాలంటే అంత సమయం ఏకాగ్రం చేయగలుగుతున్నారా? చేయగలుగుతున్నారా? ఇప్పుడు ఈ ఆత్మిక వ్యాయామాన్ని చేయండి. పూర్తిగా మనస్సు ఏకాగ్రం అయిపోవాలి. సంకల్పంలో కూడా అలజడి ఉండకూడదు. అచంచలంగా ఉండాలి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి సర్వ అవినాశి అఖండ ఖజానాల యజమానులకు, సదా సంగమయుగీ శ్రేష్ఠ బంధనముక్త ఆత్మలకు, జీవన్ముక్తి స్థితిలో స్థితులయ్యే వారికి, సదా బాప్‌దాదా యొక్క ఆశలను సంపన్నం చేసేవారికి, సదా ఏకత మరియు ఏకాగ్రత శక్తి సంపన్న మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

**దూరంగా కూర్చున్న నలువైపుల ఉన్నటువంటి పిల్లలకు, బాబాకి ప్రియస్మృతులను పంపించిన పిల్లలకు, ఉత్తరాలు పంపిన పిల్లలకు కూడా బాప్‌దాదా చాలా చాలా మనస్పూర్వక ప్రేమ సహిత ప్రియస్మృతులు. చాలామంది పిల్లలు మధువనం యొక్క రిఫ్రెష్‌మెంట్ కొరకు మంచి మంచి ఉత్తరాలు పంపారు వారికి కూడా విశేష ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# ఒకే బాబాని ప్రత్యక్షం చేసేటందుకు ఏకీరస స్థితిని తయారు చేసుకోండి స్వమానంలో ఉండండి మరియు సర్వులకి సన్మానం ఇవ్వండి ...... 15-10-04

ఈ రోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో మూడు భాగ్య సితారలు మెరుస్తున్నట్లు చూస్తున్నారు. 1.పరమాత్మ పాలన యొక్క భాగ్య సితార 2. పరమాత్మ చదువు యొక్క భాగ్య సితార 3. పరమాత్మ వరదానాల యొక్క భాగ్యసితార. ఈ మూడు సితారలను సర్వుల మస్తకంలో చూస్తున్నారు. మీరు కూడా మెరిసే మీ భాగ్య సితారలను చూసుకుంటున్నారా? కనిపిస్తున్నాయా? ఇటువంటి శ్రేష్ఠ భాగ్యసితారలు విశ్వంలో ఎవరి యొక్క మస్తకంలో కనిపించవు. ఈ భాగ్య సితారలు అయితే అందరి మస్తకంలో మెరుస్తున్నాయి, కానీ మెరుపులో అక్కడక్కడ తేడా కనిపిస్తుంది. కొందరి మెరుపు చాలా శక్తివంతంగా ఉంది, కొందరి మెరుపు మధ్యమంగా ఉంది. భాగ్యవిధాత బాబా పిల్లలందరికీ సమాన భాగ్యాన్ని ఇచ్చారు. ఎవరికీ విశేషంగా ఇవ్వలేదు. పాలన ఒకే విధంగా ఇచ్చారు, చదువు కూడా ఒకరి ద్వారానే చెప్తున్నారు. వరదానం కూడా అందరికీ ఒకే విధంగా లభించింది. విశ్వం అంతటి మూలమూలల్లో కూడా చదువు ఒక్కటే కదా! మురళీ ఒక్కటే, ఒకే తారీఖు మరియు ఒకే అమృతవేళలో చదువుకుంటారు. దేశాలను బట్టి కాలం మారవచ్చు కానీ అదే సమయం. ఇలా చదువు మరియు వరదానం, స్లోగన్ అన్నీ ఒకటే అయినా కానీ తేడా ఎందుకో ఆశ్చర్యం కదా! చదువులో తేడా ఏమైనా ఉంటుందా? అమెరికాలో చదువు మరియు లండన్‌లో చదువుకి తేడా ఉంటుందా? ఉండదు. మరి అయితే తేడా ఎందుకు వస్తుంది?

నలువైపుల అమృతవేళ అందరికీ ఒకే బాబా పాలన ఇస్తున్నారు. నిరంతర స్మృతి యొక్క విధి కూడా అందరికీ ఒకేవిధంగా లభిస్తుంది, అయినా నెంబరువారీగా ఎందుకు తయారవుతున్నారు? విధి ఒక్కటే కానీ సిద్ధి లభించే విషయంలో తేడా ఎందుకు వస్తుంది? నలువైపుల ఉన్న పిల్లలపై బాప్‌దాదాకి సమానమైన ప్రేమ ఉంది. పురుషార్థంలో చివరి నెంబరు అయినా కానీ బాప్‌దాదా యొక్క ప్రేమ సమానంగానే ఉంటుంది. ఇంకా ప్రేమతో పాటు చివరి నెంబరు వారిపై దయ కూడా ఉంటుంది, వీరు తీవ్ర పురుషార్థం చేసి చివరి నుండి మొదటికి రావాలి అని. మీరందరు దూరదూరాల నుండి వచ్చారు, ఎలా వచ్చారు? పరమాత్మ యొక్క ప్రేమ ఆకర్షించి తీసుకువచ్చింది కదా! ప్రేమ అనే బంధనకి బందీ అయి వచ్చారు. అంటే అందరికీ బాప్‌దాదాకి అందరిపై ప్రేమ ఉంది కదా! నాపై ప్రేమ ఉందో లేక తక్కువగా ఉందేమో అనే ప్రశ్న వస్తుందా? బాప్‌దాదాకి పిల్లలందరిపై ఒకరి కంటే ఒకరిపై ఎక్కువ ప్రేమ ఉంది. ఈ పరమాత్మ ప్రేమయే పిల్లలందరి పాలనకి విశేష ఆధారం. ప్రతి ఒక్కరు ఏమని భావిస్తున్నారు? నాకు అందరి కంటే ఎక్కువగా బాబాపై ప్రేమ ఉంది అని భావిస్తున్నారా లేక ఇతరులకి ఎక్కువ, నాకు తక్కువగా ఉంది అంటారా? నాకే ఎక్కువ ప్రేమ ఉంది అని అంటారు కదా! అంటారు కదా! పాండవులకి ఉందా? ప్రతి ఒక్కరు నా బాబా అంటారు. సెంటర్ ఇన్‌చార్జి యొక్క బాబా, దాదీ యొక్క బాబా, జానకీ దాదీ యొక్క బాబా అని అనరు కదా! నా బాబా అంటారు. బాబా నా వాడు అన్నారు, మీరు నా వారు అని బాబా అన్నారు. నా బాబా అనే ఒకే మాట ద్వారా పిల్లలు బాబా వారిగా అయిపోయారు మరియు బాబా పిల్లల వారిగా అయిపోయారు. దీనిలో శ్రమ అనిపించిందా? అనిపించిందా?

Created by Universal Document Converter

కొంచెం కొంచెం శ్రమ చేశారా? లేదా? అప్పుడప్పుడు అనిపిస్తుందా? అనిపించటం లేదా? అనిపిస్తుంది. శ్రమ చేసి ఎలా అయిపోతున్నారు? అలసిపోతున్నారా? 1.హృదయంతో మరియు ప్రేమతో నా బాబా అనండి, శ్రమ అనేది ప్రేమలోకి మారిపోతుంది. “నా బాబా” అనగానే బాబా దగ్గరకి మీ మాట చేరుకుంటుంది మరియు బాబా విశేష సహాయం చేస్తారు. కానీ హృదయంతో అనాలి. నోటితో కాదు. ఇది మనస్సు యొక్క వ్యాపారం. మనస్సుతో వ్యాపారం చేయటంలో తెలివైనవారు కదా! వ్యాపారం చేయటం వస్తుంది కదా! వెనుక కూర్చున్న వారికి వస్తుంది కదా! అందువలనే వచ్చారు కదా! కానీ అందరి కంటే దూరదేశి ఎవరు? అమెరికా వాళ్ళు దూరదేశీలా లేక బాబా దూరదేశీయా? అమెరికా అయితే ఈ ప్రపంచంలోనే ఉంది కానీ బాబా మరో ప్రపంచం నుండి వస్తున్నారు. కనుక అందరి కంటే దూరదేశి ఎవరు? అమెరికా దూరదేశం కాదు. అందరి కంటే దూరదేశి బాప్‌దాదా. ఒకరు (బ్రహ్మబాబా) ఆకారి వతనం నుండి వస్తున్నారు, మరొకరు (శివబాబా) పరంధామం నుండి వస్తున్నారు. వాటి కంటే అమెరికా దూరమే కాదు.

కనుక ఈరోజు దూరదేశి బాబా ఈ సాకార ప్రపంచంలో దూరదేశి పిల్లలను కలుసు కుంటున్నారు. నషా ఉంది కదా! ఈరోజు బాబా మా కోసం వచ్చారు అనే నషా ఉంది కదా! భారతవాసీయులు అయితే బాబా వారే కానీ డబల్ విదేశీయులను చూసి బాప్‌దాదా విశేషంగా సంతోషిస్తున్నారు. ఎందువలన? భారతదేశంలో అయితే బాబా అవతరించారు అందువలన భారతవాసీయులకు ఇది విశేష నషా. కానీ డబల్ విదేశీయులపై ప్రేమ ఎందువలనంటే భిన్న - భిన్న సంస్కృతులకు చెందిన వారు అయి ఉండి కూడా బ్రాహ్మణ సంస్కృతిలోకి పరివర్తన అయ్యారు. అయ్యారు కదా? ఇది భారతవాసీయుల సంస్కృతి, మాది వేరే సంస్కృతి అనే సంకల్పం రావటం లేదు కదా! బాప్‌దాదా చూస్తున్నారు అందరూ ఒకే సంస్కృతికి చెందిన వారిగా అయిపోయారు. సాకార శరీరం ద్వారా భిన్న - భిన్న దేశాలలో ఎక్కడ ఉన్నా కానీ ఆత్మ బ్రాహ్మణ సంస్కృతిలో ఉంటుంది కదా! డబల్ విదేశీయుల యొక్క ఒక విషయం బాప్‌దాదాకి చాలా ఇష్టం అనిపిస్తుంది అది ఏమిటో తెలుసా? (త్వరగా సేవ చేయటంలో నిమగ్నం అయిపోయారు) ఇంకా చెప్పండి! (ఉద్యోగం చేస్తారు మరియు సేవ కూడా చేస్తారు) అలాంటి వారు భారతదేశంలో కూడా ఉన్నారు. (ఏది జరిగినా కానీ సత్యతతో తమ బలహీనత చెప్పేస్తారు, స్పష్టవాదిగా ఉంటారు) మంచిది. భారతవాసీయులు స్పష్టవాదులు కాదా?

బాప్‌దాదా ఏమి చూశారంటే దూరంగా ఉన్నా కానీ బాబాపై ప్రేమలో మెజారిటీ పాస్ అయిపోయారు. భారతదేశానికి భాగ్యం ఉండనే ఉంది. కానీ మీరు దూరంగా ఉంటూ కూడా బాబాపై ప్రేమలో అందరూ పాస్ అయిపోయారు. బాబాపై ప్రేమలో ఎవరికి అయినా శాతం ఉందా? 100 శాతం ప్రేమ ఉన్న వారు చేతులెత్తండి. 100 శాతం ఉందా? భారతవాసీయులు ఎత్తటం లేదు. భారతదేశానికి అయితే భాగ్యం లభించింది. బాబా భారతదేశంలో అవతరించారు. కనుక చాలా గొప్ప భాగ్యం. ఈ విషయంలో బాప్‌దాదాకి అమెరికా ఇష్టం అనిపించలేదు. భారతదేశమే ఇష్టమనిపించి అవతరించారు. మీరు దూరంగా ఉన్నా కానీ ప్రేమలో మంచిగా ఉన్నారు. సమస్య వచ్చినా కానీ బాబా, బాబా అంటూ తొలగించుకుంటారు. ప్రేమలో అయితే బాప్‌దాదా పాస్ చేసేశారు, ఇప్పుడిక దేనిలో పాస్ అవ్వాలి? అవ్వాలి కదా! అయ్యారు మరియు అవ్వాలి కూడా. వర్తమాన సమయ ప్రమాణంగా బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అంటే స్వ

Created by Universal Document Converter

పరివర్తన యొక్క శక్తిలో కూడా 100 శాతం పాస్ అవ్వాలి. ప్రేమ అనే శక్తిలో మీరు అందరు 100 శాతం అని చేతులెత్తారు కదా. అంతగానే స్వ పరివర్తనలో తీవ్ర వేగం ఉందా? ఈ విషయంలో సగమే చేయి ఎత్తుతారా లేక పూర్తిగా ఎత్తుతారా? ఎలా ఎత్తుతారు? పరివర్తన అవుతున్నారు కానీ సమయం పడుతుంది. 2. సమయం యొక్క సమీపత అనుసారంగా స్వ పరివర్తన యొక్క శక్తి ఎంత తీవ్రంగా ఉండాలి అంటే కాగితంలో బిందువు పెట్టడానికి ఎంత సమయం పడుతుందో అంత సమయం పట్టాలి. బిందువు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది? సెకను కూడా పట్టదు. అవును కదా! మరి అటువంటి తీవ్ర వేగం స్వ పరివర్తనలో ఉందా? దీనిలో సగమే చేతులెత్తుతారు. సమయం యొక్క వేగం తీవ్రంగా ఉంది కనుక స్వ పరివర్తన యొక్క శక్తి కూడా ఇంత వేగంగానే ఉండాలి. పరివర్తన అనే మాట చెప్తున్నప్పుడు పరివర్తన ముందు స్వ అనే పదాన్ని స్మృతిలో ఉంచుకోండి. కేవలం పరివర్తన కాదు, స్వ పరివర్తన. బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంది, పిల్లలు ఒక సంవత్సరంలో సంస్కారాల పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేస్తాం అని ప్రతిజ్ఞ చేశారు. జ్ఞాపకం ఉందా? సంస్కారాల పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన అనే సంవత్సరాన్ని జరుపుకున్నారు. విశ్వం యొక్క వేగం అతిలోకి వెళ్తుంది కానీ సంస్కారాల యొక్క వేగం ఇంత తీవ్రంగా ఉందా? సాధారణ రూపంగా కూడా విదేశీయులు వేగంగా ఉంటారు. వేగంగా చేస్తారు. మరి సంస్కారాల పరివర్తన అనే విషయంలో వచ్చేస్తుంది కదా? ఎందుకు అనే ప్రశ్న వచ్చినప్పుడు దాని ఓహో! ఓహో అని పరివర్తన చేసుకోండి. ఎవరు ఏమి చేసినా, చెప్పినా ఓహో, ఓహో డ్రామా ఓహో అనుకోండి. వీరు ఎందుకు చేశారు, వీరు ఎందుకు అన్నారు అనకండి. వీరు చేస్తే నేను చేస్తాను అని కూడా అనకండి.

ఈరోజుల్లో బాప్‌దాదా ఒక విషయం చూశారు, చెప్పమంటారా? పరివర్తన చేసుకోవాలి కదా! భారతదేశంలో మరియు విదేశంలో రెండు వైపుల ఒక విషయం యొక్క అల ఉంది అది ఏమిటి? ఇది అవ్వాలి, ఇది కావాలి, ఇది వీరు చేయాలి ...... నేను ఏదైతే ఆలోచిస్తానో లేదా అంటున్నానో అది జరగాలి .... ఇలా కావాలి, అవ్వాలి అనే సంకల్పాలు మనస్సులో ఏవైతే ఉన్నాయో అవి వ్యర్థ సంకల్పాలు. వ్యర్థ సంకల్పాలు సమర్థంగా కానివ్వవు. అందరి యొక్క కొద్ది సమయం యొక్క వ్యర్థ చార్టుని బాప్‌దాదా గమనించారు. పరిశీలించారు. బాప్‌దాదా దగ్గర చాలా శక్తివంతమైన యంత్రాలు ఉన్నాయి. మీ యొక్క కంప్యూటర్ వంటివి కావు. మీ యొక్క కంప్యూటర్ అయితే అపశబ్దాలను కూడా ఇస్తుంది. కానీ బాప్‌దాదా దగ్గర చాలా వేగవంతమైన పరిశీలనా పరికరాలు ఉన్నాయి. 3. బాప్‌దాదా చూశారు, ఎక్కువ మందికి మధ్య మధ్యలో వ్యర్థ సంకల్పాలు నడుస్తున్నాయి. వ్యర్థ సంకల్పాల యొక్క బరువు ఎక్కువ అయిపోతుంది, సమర్థ సంకల్పాల యొక్క బరువు తక్కువ అయిపోతుంది. మధ్యమధ్యలో నడిచేది కనుక అది తన వైపుకి లాక్కుంటుంది. అందువలన శుభసంకల్పాలు స్వ ఉన్నతికి లిఫ్ట్ లాంటివి. మెట్లు కాదు, లిఫ్ట్. శుభ సంకల్పాలు తక్కువగా ఉన్న కారణంగా శ్రమ అనే మెట్లు ఎక్కవలసి వస్తుంది. కేవలం రెండు మాటలను జ్ఞాపకం ఉంచుకోండి - వ్యర్థాన్ని సమాప్తి చేసేటందుకు అమృతవేళ నుండి రాత్రి వరకు రెండు మాటలను సంకల్పం, మాట, కర్మలోకి తీసుకురండి, కార్యంలో ఉపయో గించండి. ఆ రెండు మాటలు - స్వమానం మరియు సన్మానం. స్వమానంలో ఉండాలి మరియు సన్మానం (గౌరవం) ఇవ్వాలి. ఎవరు ఎలా ఉన్నా కానీ మనం గౌరవించాలి. గౌరవించాలి మరియు

Created by Universal Document Converter

స్వమానంలో స్థితులవ్వాలి. అప్పుడప్పుడు స్వమానంలో ఎక్కువగా ఉంటున్నారు, అప్పుడు గౌరవం ఇవ్వటంలో లోపం వచ్చేస్తుంది. వారు గౌరవం ఇస్తే నేను గౌరవం ఇస్తాను అని అనుకోకండి. నేను దాతగా అవ్వాలి అనుకోండి. శివశక్తి పాండవసేన అయిన మీరు దాత యొక్క పిల్లలు, దాతలు. వారు ఇస్తే నేను ఇస్తాను అంటే కూడా వేగంగా ఉన్నారా అని బాబా అడుగుతున్నారు. కనుక స్వ పరివర్తన యొక్క వేగాన్ని బాప్‌దాదా ఇప్పుడు తీవ్రంగా చూడాలనుకుంటున్నారు. బాప్‌దాదా ఏమి కోరు కుంటున్నారు అని అందరు అడుగుతున్నారు కదా! పరస్పర ఆత్మిక సంభాషణలో కూడా బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అని అనుకుంటున్నారు కదా! కనుక బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు. సెకనులో బిందువు పెట్టినంత సహజంగా మరియు దాని కంటే తీవ్రంగా అయదార్థతని తొలగించి పరివర్తనను తీసుకురావాలి. బిందువు పెట్టడం వస్తుందా? వస్తుంది కదా! కానీ అప్పుడప్పుడు అది ప్రశ్నార్థకం అయిపోతుంది. పెట్టడం అయితే బిందువే పెడుతున్నారు కానీ అది ప్రశ్నార్థకం అయిపోతుంది. ఇది ఎందుకు? ఇది ఏమిటి? ఇలా ఎందుకు, ఏమిటి..... అనేవి బిందువుని ప్రశ్నార్థకంలోకి మార్చేస్తున్నాయి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – అయ్యో! అయ్యో! అనకండి, ఓహో! ఓహో!! అనండి లేదా ఎగిరిపోండి, ఎందుకు, ఎందుకు అనకండి. ఎందుకు అని ప్రశ్నించటం త్వరగా వస్తుంది కదా! అది వ్యాపారం అయ్యింది కదా! దాత అయినట్లు కాదు కదా! మీరు వ్యాపారులా లేక దాతలా? దాతలు ఎప్పుడూ తీసుకోరు. 4. నేను చేయాలి కానీ ఇతరులు కాదు అనేది సదా వృత్తి మరియు దృష్టిలో ఉంచుకోండి. నేను సదా ప్రతి ఆత్మ పట్ల వారు అజ్ఞాని అయినా, జ్ఞాని అయినా శుభ భావన ఉంచుకోవాలి అని. అజ్ఞాని ఆత్మల పట్ల శుభభావన ఉంచుకుంటున్నారు కానీ జ్ఞాని ఆత్మల పట్ల సదా శుభ భావన, శుభకామన పెట్టుకోవాలి. వృత్తి మరియు దృష్టి ఈ విధంగా తయారైపోవాలి. స్థూలమైన కంటిలో కనుగ్రుడ్డు లేకపోతే ఏమౌతుంది? చూడగలరా? ఎలా అయితే కంటిలో కనుగ్రుడ్డు ఉంటుందో అదేవిధంగా దృష్టిలో సదా ఆత్మ మరియు బాబా యొక్క బిందు రూపం నిండి ఉండాలి. కన్నుల ద్వారా చూసే గ్రుడ్డు ఎప్పుడూ మాయం అవ్వదో అదేవిధంగా ఆత్మ మరియు బాబా స్మృతి యొక్క బిందువు వృత్తి మరియు దృష్టి నుండి మాయం అవ్వకూడదు. తండ్రిని అనుసరించాలి కదా! బాబా యొక్క దృష్టి మరియు వృత్తిలో ప్రతి పిల్లవానికి స్వమానం ఉంటుంది మరియు గౌరవం ఉంటుంది అదేవిధంగా మీ దృష్టి మరియు వృత్తిలో కూడా స్వమానం మరియు సన్మానం. వీరు మారాలి, ఇది చేయకూడదు, వీరు ఇలా ఉన్నారు..... అనుకుంటున్నారు కదా! కానీ అది శిక్షణ ద్వారా జరుగదు. గౌరవాన్ని ఇస్తే ఇలా జరగాలి, వీరు మారాలి, వీరు ఇలా చేయాలి అని మీ మనస్సుకి ఎలా అనిపిస్తుందో అలా వారు చేయటం మొదలుపెడతారు. వృత్తి ద్వారా మారతారు కానీ మాటల ద్వారా మారరు. కనుక ఏమి చేస్తారు? స్వమానం మరియు సన్మానం రెండూ జ్ఞాపకం ఉంటాయి కదా! లేక కేవలం స్వమానమే జ్ఞాపకం ఉంటుందా? గౌరవం ఇవ్వటం అంటే గౌరవాన్ని తీసుకోవటం. ఎవరికైనా గౌరవాన్ని ఇవ్వటం అంటే గౌరవనీయంగా అవ్వటం. 5. ఆత్మిక ప్రేమకి గుర్తు – ఇతరుల లోపాన్ని మీ శుభ భావన, శుభ కామన ద్వారా పరివర్తన చేయాలి. దాదా అంతిమ సందేశం కూడా పంపిచారు – వర్తమాన సమయంలో మీ స్వరూపం దయాహృదయంగా తయారు చేస్కోండి. అంతిమ జన్మలో కూడా మీ జడ చిత్రాలు దయా సాగరులుగా అయి భక్తులపై దయ చూపిస్తున్నాయి. చిత్రమే ఇంత దయా స్వరూపంగా ఉంటే

Created by Universal Document Converter

చైతన్యం అయిన వారు ఎంతగా ఉండాలి? చైతన్యమైన మీరు దయా ఖజానాలు. దయా ఖజానాగా అవ్వండి. ఎవరు వచ్చినా దయ చూపించాలి, ఇదే ప్రేమకి గుర్తు. చేయాలి కదా? లేక కేవలం వినటమేనా? చేయాల్సిందే మరియు తయారవ్వాల్సిందే. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అనే ప్రశ్నకి సమా ధానం ఇస్తున్నాను. మీరు ప్రశ్నిస్తున్నారు కదా కనుక బాప్‌దాదా జవాబు ఇస్తున్నారు.

ఎన్నో దేశాల నుండి వచ్చారు, బాప్‌దాదాకి చాలా సంతోషం ఉంది. భిన్న భిన్న దేశాల నుండి మధువనం వచ్చారు. బాప్‌దాదా గత సంవత్సరం మీకు ఒక పని ఇచ్చారు, జ్ఞాపకం ఉందా? ఉందా జ్ఞాపకం? ఎవరికి జ్ఞాపకం ఉంది? పాండవులకా, శక్తులకా? ఈ సంవత్సరం వారసులను లేదా మైక్‌ను తయారుచేయండి అని చెప్పారు, సంవత్సరం పూర్తి అయిపోయింది కనుక వారసులను మరియు మైక్ వంటి వారిని బాప్‌దాదా ఎదురుగా తీసుకురావాలి. ఎంతమంది వారసులను తయారు చేశారు? ఆస్ట్రేలియా వారు చెప్పండి. ఎంతమంది వారసులు వచ్చారు? అమెరికా నుండి ఎంత మంది వారసులు వచ్చారు? మైక్ తయారవుతూ ఉన్నారా? బాబా ఎదురుగా రాలేదా? మీరు వచ్చేశారు కానీ మైక్ మరియు వారసులను తీసుకురాలేదు. వచ్చారా? క్రొత్త వారసులు ఏ దేశం నుండి వచ్చారు? పాతవారు అయితే ఉండనే ఉన్నారు. ఏ దేశం వారైనా చేతులెత్తండి. ఎన్ని దేశాల నుండి వచ్చారు? (ఒక అక్కయ్య వచ్చారు) వీరు వారసులుగా అయి వచ్చారా! శుభాకాంక్షలు. చాలా మంచిది. ఏ దేశం నుండి వచ్చారు? (కొలంబియా) ఇంకా ఎక్కడి నుండి వచ్చారు? (బ్రెజిల్ నుండి ఒకరు వచ్చారు) శుభాకాంక్షలు. ఇంకా ఎక్కడ నుండి వచ్చారు? (కెనడా, అర్జెంటీనా, హాంగ్‌కాంగ్, అమెరికా, న్యూజిలాండ్, జర్మనీల నుండి వచ్చారు) చాలా మంచిది, శుభాకాంక్షలు. హాంగ్‌కాంగ్ నుండి నలుగురు వచ్చారు. మంచిది, పక్కా వారసులేనా? మంచిది, బ్రాహ్మణులుగా అయి వచ్చారు. చాలా మంచిగా సేవలో వృద్ధి చేశారు. చాలా మంచిది. వర్తమాన సమయంలో సేవలో బాగా వృద్ధి జరుగుతుంది. భారతదేశంలో మరియు విదేశాలలో కూడా అవుతుంది. కానీ బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అంటే విశేష కార్యం చేసి చూపించే నిమిత్త ఆత్మను ఎవరొకరిని తయారు చేయండి. ఇప్పుడు ఏదైతే చేయాలను కుంటున్నారో అది చేసి చూపించే సహయోగి ఆత్మను తయారుచేయండి. చాలా కార్యక్రమాలు చేశారు, ఎక్కడ ఏ కార్యక్రమాలు చేశారో వారందరికీ బాప్‌దాదా ధన్యవాదములు చెప్తున్నారు. ఇప్పుడు ఇంకా నవీనతను చూపించండి. 6. మీ వైపు నుండి మీ సమానంగా వారు బాబాని ప్రత్యక్షం చేయాలి. ఇది పరమాత్మని చదువు అని నోటి నుండి రావాలి. బాబా, బాబా అనే మాట హృదయం నుండి రావాలి. సహయోగిగా అయితే అవుతున్నారు కానీ ఒక్కరే, ఒక్కరే, ఒక్కరే అనే ధ్వని వ్యాపించాలి. బ్రహ్మకుమారీలు మంచి పని చేస్తున్నారు మరియు చేయగలరు అనే వరకు వచ్చారు కానీ ఇది ఒక్కటే, పరమాత్మ యొక్క జ్ఞానం అని చెప్పాలి. బాబాని ప్రత్యక్షం చేసేవారు నిర్భయంగా మాట్లాడాలి. పరమాత్మ కార్యం చేయిస్తున్నారు, ఇది పరమాత్మ యొక్క కార్యం అని మీరు చెప్తున్నారు కానీ ఏ పరమాత్మను అయితే అందరూ పిలుస్తున్నారో ఆ పరమాత్ముని జ్ఞానం ఇది అని వారు చెప్పాలి. ఇప్పుడు ఈ అనుభవం చేయించండి. మీ మనస్సులో ప్రతి సమయం ఏమి ఉంటుంది? బాబా, బాబా, బాబా అనే మాట...... ఇలా వారికి కూడా స్మృతి ఉండే గ్రూపు తయారయ్యారా? మంచిగా చేస్తున్నారు, చేయగలరు ఇంత వరకు సరే. పరివర్తన జరిగింది. కానీ అంతిమ పరివర్తన - ఒక్కరే, ఒక్కరే, ఒక్కరే. అది ఎప్పుడు జరుగుతుంది అంటే బ్రాహ్మణు

Created by Universal Document Converter

పరివారం ఏకీరసస్థితి గల వారిగా తయారు అయినప్పుడు. ఇప్పుడు స్థితి మారుతూ ఉంది, ఏకీరస స్థితియే ఒకనిని ప్రత్యక్షం చేస్తుంది. సరేనా! కనుక డబల్ విదేశీయులుగా ఉదాహరణగా అవ్వండి. నెంబరు పొందండి. మోహజీత్ పరివారం యొక్క కథ చెప్తారు కదా! వాళ్ళ నౌకర్లు అందరూ మోహజీత్‌లు అని చెప్తారు. అలా ఎక్కడికి వెళ్ళినా, అమెరికా వెళ్ళినా, ఆస్ట్రేలియా వెళ్ళినా ప్రతి దేశంలో ఏకీరస స్థితి, ఏకమతం. స్వమానంలో ఉండేవారు మరియు సన్మానం ఇచ్చేవారు ఉండాలి. దీనిలో నెంబరు తీస్కోండి. తీసుకోగలరు కదా? తీస్కోండి. నెంబరు తీసుకోవాలా? నెంబరు తీసుకుని చూపిస్తే బాబా రెండవసారి వస్తారు. కానీ ఫలితం చూసినప్పుడే. చప్పట్లు కొట్టండి కానీ ఫలితం చూస్తాను. మంచిది. అందరూ ఎగురుతున్నారు కదా! ఎగిరేకళ గల వారు కదా! పైకి, క్రిందకి దిగకండి, అలసిపోతారు. ఎగురుతూ ఉండండి మరియు ఎగిరింపజేయండి. మంచిది.

బాప్‌దాదా చూశారు – ఇక్కడికి రానటువంటి పిల్లలు ప్రియస్మృతులు పంపారు. ఉత్తరాలు కూడా చాలా మంది పంపారు. దూరంగా కూర్చుని కూడా చూస్తున్నారు. కానీ బాబా అంటున్నారు వారు దూరంగా లేరు, హృదయంలో ఉన్నారు. అన్నింటికంటే సమీపమైనది మనస్సు కదా! అందువలన ఎక్కడ కూర్చున్నా కానీ చూడకపోతున్నా కానీ మనస్సుతో చూస్తున్నారు. సాధనాల ద్వారా చూడలేనివారు మనస్సుతో చూడగలరు కదా! ఇలా మనస్సుతో చూసేవారు, దూరంలో ఉన్న వారు అందరూ బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనంపై ఉన్నారు. మనస్సుతో ప్రియస్మృతులు పంపారు, తమ సమాచారం పంపారు. కనుక బాప్‌దాదా కూడా అందరికీ ప్రియస్మృతులతో పాటూ వరదానం కూడా ఇస్తున్నారు – జరిగిపోయిందేదో జరిగిపోయింది అని బిందువు పెట్టేయండి. బిందువుగా అయ్యి బిందువైన బాబాని జ్ఞాపకం చేయండి. ఇక్కడికి పంపిన సమాచారం మరియు ప్రియస్మృతులకి బాప్‌దాదా జవాబు ఇస్తున్నారు. మొదటి అవకాశం డబల్ విదేశీయులు తీసుకున్నారు. కనుక మొదటి నెంబరులోకి కూడా రావాలి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అదేవిధంగా మీరు కూడా తండ్రిని అనుసరించి సదా సంతోషంగా ఉండండి. మంచిది. ఇలా బాబా యొక్క నయనాలలో లీనమైపోయిన నలువైపుల ఉన్న నయన రత్నాలకు, సదా ఏకీరస స్థితిలో స్థితులయ్యే పిల్లలకు, సదా భాగ్య సితార మెరుస్తూ ఉండే భాగ్యవంతులైన ఆత్మలకు, సదా స్వమానం మరియు సన్మానం రెండింటినీ వెనువెంట ఉంచుకునే పిల్లలకు, సదా తీవ్ర వేగవంతమైన పురుషార్థం చేసే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు మరియు నమస్తే. స్వ ఉపకారిగా అయ్యి అపకారికి కూడా ఉపకారం చేయండి.

## ప్రశ్నలు

**1.** శ్రమను సమాప్తి చేసుకునే యుక్తి ఏమిటి?

**2.** వర్తమాన సమయ ప్రమాణంగా స్వపరివర్తన యొక్క వేగం ఎంత ఉండాలి?

**3.** స్వ ఉన్నతి కొరకు ఏ రెండు విషయాలను స్మృతిలో ఉంచుకోవాలి?

**4.** వృత్తి ద్వారా ఇతరులను ఏ విధంగా పరివర్తన చేయాలి?

**5.** వర్తమాన సమయంలో మన స్వరూపం ఏవిధంగా ఉండాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు?

**6.** సేవలో ఏ నవీనతను తీసుకురావాలి? ఆ నవీనత ఎప్పుడు రాగలదు?

Created by Universal Document Converter

# సర్వ శక్తి, సర్వగుణ సంపన్నమైన సన్మాన దాతలు కండి ...... 12-11-04

ఈరోజు స్నేహసాగరుడు నలువైపుల ఉన్న తన యొక్క స్నేహి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. సాకార రూపంలో ఎదురుగా కూర్చున్నా, స్థూల రూపంలో దూరంగా కూర్చున్నా కానీ అందరు స్నేహంతో బాబా దగ్గర కూర్చున్నాం అనే అనుభవం చేసుకుంటున్నారు. స్నేహం ప్రతి పిల్లవాడికి బాబాని సమీపంగా అనుభవం చేయిస్తుంది. పిల్లలైన మీరందరు కూడా బాబాపై స్నేహంతో ఎదురుగా వచ్చారు. బాప్‌దాదా చూసారు – ప్రతి ఒక పిల్లవాని మనస్సులో బాప్‌దాదా యొక్క స్నేహం నిండి ఉంది. ప్రతి ఒకరి మనస్సులో " నా బాబా " అనే స్నేహం యొక్క పాట మ్రోగుతుంది. స్నేహమే ఈ దేహం మరియు దేహం యొక్క సంబంధాల నుండి అతీతంగా చేస్తుంది. స్నేహమే మాయాజీత్‌గా తయారుచేస్తుంది. ఎక్కడ మనస్సు యొక్క స్నేహం ఉంటుందో అక్కడ మాయ దూరం నుండే పారిపోతుంది. స్నేహం అనే సబ్జక్టులో పిల్లలందరు పాస్ అయిపోయారు. ఒకటి – స్నేహం, రెండు – సర్వశక్తివాన్ బాబా నుండి సర్వశక్తుల యొక్క ఖజానా. ఈరోజు బాప్‌దాదా ఒకవైపు స్నేహాన్ని చూస్తున్నారు, రెండవవైపు శక్తిసేన యొక్క శక్తులను చూస్తున్నారు. ఎంత స్నేహం నిండి ఉందో అంతగా సర్వశక్తులు కూడా నిండి ఉన్నాయా? బాప్‌దాదా పిల్లలందరికీ ఒకే విధంగా సర్వశక్తులను ఇచ్చి మాస్టర్ సర్వశక్తివాన్‌గా తయారుచేసారు. కొందరిని సర్వ శక్తివంతులుగా, కొందరిని శక్తివంతులుగా తయారు చేయలేదు. స్వమానం కూడా మాస్టర్ సర్వశక్తివాన్ అని అంటున్నారు కదా! కనుక బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను అడుగుతున్నారు – ప్రతీ ఒక్కరు స్వయంలో సర్వశక్తుల యొక్క అనుభవం చేసుకుంటున్నారా? సదా సర్వశక్తుల పై అధికారిగా ఉన్నారా? సర్వశక్తులు బాప్‌దాదా యొక్క వారసత్వం, మరి మీ యొక్క వారసత్వంపై మీరు అధికారిగా ఉన్నారా? ఉందా అధికారం? టీచర్స్ చెప్పండి – అధికారం ఉందా? ఆలోచించుకుని చెప్పండి. పాండవులకి అధికారం ఉందా? సదా ఉంటుందా లేక అప్పుడప్పుడు ఉంటుందా? 1. ఏ సమయంలో, ఏ శక్తి అవసరమో ఆ శక్తి శక్తిసేన అయిన మీ ఆజ్ఞ ద్వారా హాజరవుతుందా? సమయానికి చిత్తం ప్రభూ! అంటున్నాయా? ఆలోచించండి, చూసుకోండి – ఆర్డర్ చేయగానే శక్తి చిత్తం ప్రభూ! అనాలి. ఏ శక్తిని ఆహ్వానం చేసినా, ఎటువంటి సమయమో, ఎటువంటి పరిస్థితియో అటువంటి శక్తి కార్యంలోకి రావాలి. అటువంటి అధికారి ఆత్మలుగా అయ్యారా? ఎందుకంటే బాబా వారసత్వం ఇచ్చారు మరియు మీరు ఆ వారసత్వాన్ని మీ సొంతం చేసుకున్నారు, చేసుకున్నారు కదా! సొంతవాటిపై అధికారం ఉంటుంది కదా! ఏ సమయంలో ఏ విధి అవసరమో ఆ సమయంలో అది కార్యంలో ఉపయోగ పడాలి. ఉదాహరణకి మీకు ఇముడ్చుకునే శక్తి అవసరం అనుకోండి అప్పుడు మీరు ఇముడ్చుకునే శక్తికి ఆర్డర్ చేస్తే ఆ శక్తి చిత్తం ప్రభూ! అంటూ మీ ఆజ్ఞ అంగీకరించి హాజరవుతుందా? అవుతుందా! చేతులు ఊపండి. అవుతుందా! చేతులు ఊపండి. అవుతుందా? అప్పుడప్పుడు హాజరవుతున్నాయా లేక సదా హాజరు అవుతున్నాయా? ఇముడ్చుకునే శక్తి హాజరవుతుంది కానీ 10 సార్లు ఇముడ్చుకున్న తర్వాత 11వ సారి కొద్దిగా అలజడి చేస్తుందా? సదా మరియు సహజంగా హాజరవ్వాలి. సమయం అయిపోయిన తర్వాత రాకూడదు. ఇలా చేయాలనుకున్నాను కానీ ఇలా జరిగిపోయింది అని అనటం లేదు కదా!

Created by Universal Document Converter

అటువంటి వారినే సర్వ శక్తుల యొక్క అధికారి అంటారు. ఈ అధికారం బాబా అందరికీ ఇచ్చారు కానీ సదా అధికారి అవ్వటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. సదా మరియు సహజంగా, స్వతహాగా, సంస్కారంగా అయిపోవాలి. దానికి విధి - బాబాని ప్రభువు అని కూడా అంటారు కదా! అదేవిధంగా 2. ఏ పిల్లలైతే ప్రతి శ్రీమతాన్ని చిత్తం ప్రభూ! అంటూ నడుస్తారో వారికి సర్వ శక్తులూ హాజరవుతాయి. ప్రతి ఆజ్ఞకి, ప్రతి అడుగులో చిత్తం ప్రభూ! అనాలి. ఒకవేళ ప్రతి శ్రీమతాన్ని పాటించకపోతే ప్రతి శక్తి, ప్రతి సమయం హాజరవ్వలేవు. ఒకవేళ మీరు అప్పుడప్పుడు బాబా యొక్క శ్రీమతం లేదా ఆజ్ఞను పాలన చేస్తే శక్తులు కూడా మీకు అప్పుడప్పుడు మీ ఆజ్ఞను పాటించి హాజరవుతాయి. హాజరు కానీ సమయంలో అధికారికి బదులు ఆధీనం అయిపోతాయి. బాప్‌దాదా ఈ ఫలితం పరిశీలించారు, ఏమి చూశారు? అందరు నెంబర్‌వార్‌గా ఉన్నారు. అందరు నెంబర్‌వన్‌గా లేరు, నెంబర్‌వార్‌గా ఉన్నారు మరియు సదా, సహజంగా కూడా లేరు. అప్పుడప్పుడు సహజం అవుతుంది, అప్పుడప్పుడు కొద్దిగా కష్టంగా శక్తి ప్రత్యక్షం అవుతుంది.

బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాడిని తన సమానంగా చూడాలనుకుంటున్నారు. నెంబర్‌వార్‌గా చూడాలనుకోవటంలేదు మరియు మీ అందరి లక్ష్యం కూడా బాబా సమానంగా అవ్వాలనే కదా! సమానంగా అయ్యే లక్ష్యం ఉందా లేక నెంబర్‌వార్‌గా అయ్యే లక్ష్యం ఉందా? ఒకవేళ అడిగితే అందరు సమానంగా అవ్వాలనుకుంటున్నాము అని చెప్తారు కదా! కనుక పరిశీలించుకోండి - 1. సర్వశక్తులు ఉన్నాయా? సర్వ అనే మాటపై అండర్‌లైన్ చేసుకోండి. 2. సర్వగుణాలు ఉన్నాయా? అప్పుడప్పుడు స్వయం యొక్క స్థితి, అప్పుడప్పుడు పరిస్థితి (పర - స్థితి) విజయం పొందటం లేదు కదా? ఒకవేళ పరిస్థితి విజయం పొందుతుంది అంటే దానికి కారణం తెలుసు కదా! 3. స్థితి బలహీనంగా ఉన్నప్పుడే పరిస్థితి యుద్ధం చేస్తుంది. సదా స్వస్థితి విజయీగా ఉండాలంటే సాధనం - సదా స్వమానం మరియు సన్మానం యొక్క సమానతను ఉంచుకోవాలి. స్వమానధారి ఆత్మ స్వతహాగానే సన్మానం (గౌరవం) ఇచ్చే దాతగా ఉంటుంది. వాస్తవానికి ఎవరికైనా గౌరవం ఇవ్వటం అంటే అది ఇవ్వటం కాదు, తీసుకోవటం అవుతుంది. గౌరవం ఇచ్చేవారు అందరి మనస్సులో స్వతహాగానే గౌరవనీయంగా ఉంటారు. బ్రహ్మాబాబాను చూశారు - ఆదిదేవ్ అయినా, డ్రామాలో ఫస్ట్ ఆత్మ అయినప్పటికీ పిల్లలకు గౌరవాన్ని ఇచ్చేవారు. తన కంటే ఎక్కువ గౌరవాన్ని పిల్లలకు ఆత్మల ద్వారా ఇప్పించేవారు. అందువలనే ప్రతి ఒకరి మనస్సులో బ్రహ్మాబాబా గౌరవనీయంగా అయ్యారు. అంటే గౌరవాన్ని ఇచ్చినట్లా లేక తీసుకున్నట్లా? గౌరవం ఇవ్వటం అంటే ఇతరుల మనస్సులో, మనస్పూర్వక స్నేహం అనే బీజాన్ని నాటడం. ఎప్పుడైతే ఇతరాత్మలకు స్నేహంతో గౌరవాన్ని ఇస్తారో అప్పుడే విశ్వం ముందు విశ్వకళ్యాణకారి ఆత్మగా అనుభవం అవుతారు.

4. బాప్‌దాదా చూశారు వర్తమాన సమయంలో ఒకరికొకరు గౌరవం ఇచ్చుకునే అవసరం ఉంది. గౌరవం ఇచ్చేవారే విధాత ఆత్మగా కనిపిస్తారు. గౌరవం ఇచ్చేవారే బాప్‌దాదా యొక్క శ్రీమతాన్ని (శుభభావన, శుభకామన) పాలన చేసే ఆజ్ఞాకారి పిల్లలు. గౌరవం ఇవ్వటమే ఈశ్వరీయ పరివారంలో మనస్సు యొక్క ప్రేమ. గౌరవం ఇచ్చేవారు స్వమానంలో సహజంగానే స్థితులవ్వగలరు. ఎందువలన? ఏ ఆత్మలకు గౌరవం ఇస్తారో ఆ ఆత్మల ద్వారా ఏవైతే మనస్సు యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయో ఆ ఆశీర్వాదాల యొక్క ఖజానా సహజంగా మరియు స్వతహాగా స్వమానాన్ని స్మృతి

Created by Universal Document Converter

ఇప్పిస్తుంది. అందువలనే బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు విశేష అండర్‌లైన్ చేయిస్తున్నారు – సన్మానం ఇచ్చే దాతగా అవ్వండి.

ఏ పిల్లవాడు ఎలా వచ్చినా, బలహీనంగా అయ్యి వచ్చినా, సంస్కారాలకు వశం అయి వచ్చినా, పాపాల బరువుతో వచ్చినా, కఠిన సంస్కారాలతో వచ్చినా ప్రతి ఒక పిల్లవాడిని బాప్‌దాదా ఏ దృష్టితో చూస్తారు? నా యొక్క ప్రియమైన, గారాభమైన బిడ్డ! ఈశ్వరీయ పరివారంలోని బిడ్డ అనే దృష్టితో చూసారు. సన్మానం ఇచ్చారు మరియు స్వమానధారి అయ్యారు. అదేవిధంగా తండ్రిని అనుసరించండి (ఫాలోఫాదర్). సహజంగా సర్వగుణ సంపన్నంగా అవ్వాలంటే సన్మాన దాతగా అవ్వండి. అర్థమైందా! సహజమే కదా? సహజమా లేక కష్టమా? టీచర్స్ ఏమని భావిస్తున్నారు, సహజమే కదా? కొందరికి సహజంగా, కొందరికి కష్టంగా ఉందా లేక అందరికీ ఇవ్వటం సహజమేనా? మీ టైటిల్ – సర్వ ఉపకారి. అపకారం చేసేవారికి కూడా ఉపకారం చేసేవారు. కనుక సర్వులకు ఉపకారం చేయాలనే దృష్టి, వృత్తి, స్మృతి ఉంటుందా? అని పరిశీలన చేసుకోండి. ఇతరులకు ఉపకారం చేయటమే స్వ ఉపకారిగా అవ్వటం. కనుక ఏమి చేయాలి? గౌరవం ఇవ్వాలి కదా! దీని ద్వారా వేర్వేరు విషయాల ధారణ గురించి ఏదైతే శ్రమ చేస్తున్నారో ఆ శ్రమ నుండి విడిపించబడతారు. ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు – సమయం యొక్క వేగం చాలా తీవ్రం అవుతుంది. సమయం ఎదురుచూస్తుంది, మీరందరు తయారవ్వాలి. సమయం యొక్క నిరీక్షణను సమాప్తి చేయాలి. ఏమి తయారీలు చేయాలి? మీ యొక్క సంపూర్ణత మరియు సమానత యొక్క వేగాన్ని తీవ్రం చేయాలి. చేస్తున్నాము అని కాదు, తీవ్రగతి ఉందా? అని వేగాన్ని పరిశీలించండి.

స్నేహంతో క్రొత్త క్రొత్త పిల్లలు కూడా చేరుకున్నారు. బాప్‌దాదా క్రొత్త, క్రొత్త పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు చేతులు ఎత్తండి! చాలా మంది వచ్చారు. బాబా ఇంటికి అంటే మీ ఇంటికి వచ్చారు శుభాకాంక్షలు. మంచిది.

కర్ణాటక యొక్క సేవా టర్న్ వారితో బాప్‌దాదా మాట్లాడుతున్నారు – కర్ణాటక వారు నిల్చోండి. సేవ యొక్క స్వర్ణిమ అవకాశం తీసుకున్నందుకు శుభాకాంక్షలు. మొదటి నెంబర్ తీసుకున్నారు. మొదటినెంబర్‌గానే ఉండాలి కదా! పురుషార్థంలో విజయీగా అవ్వటంలో మొదటి నెంబర్ తీసుకునేవారు. రెండవ నెంబర్ తీసుకోకూడదు. మొదటి నెంబర్ తీసుకోవాలి. ధైర్యం ఉందా? ధైర్యం ఉందా? ధైర్యం మీది మరియు వేల రెట్లు సహాయం బాబా నుండి లభిస్తుంది. మంచి అవకాశం తీసుకున్నారు. మీ యొక్క పుణ్యఖాతాను చాలా చాలా జమ చేసుకున్నారు. కర్ణాటక వారు పెద్ద ప్రోగ్రామ్ చేసారా? చేసారా? ఎందుకు చేయలేదు? కర్ణాటక అన్నింటిలో మొదటి నెంబర్ తీసుకోవాలి. (బెంగుళూరులో చేస్తాము అని చెప్పారు) ఎవరైతే పెద్ద ప్రోగ్రామ్ చేసారో వారు చేతులెత్తండి! ఎన్ని ప్రోగ్రామ్‌లు జరిగాయి? (8–10 జరిగాయి) బాప్‌దాదా పెద్ద ప్రోగ్రామ్‌కి పెద్దగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎన్ని జోన్‌లు ఉన్నాయి! ప్రతి ఒక జోన్ వారు పెద్ద ప్రోగ్రామ్ చేయాలి. ఎందుకంటే మీ పట్టణంలో ఇక ఎవరు నింద వేయరు. పెద్ద ప్రోగ్రామ్‌లో మీరు అడ్వర్ టేజ్‌మెంట్ కూడా మీడియా ద్వారా, పోస్టర్ ద్వారా ఇలా రకరకాల సాధనాల ద్వారా సేవ చేస్తున్నారు కనుక నింద కూడా తక్కువ అయిపోతుంది. బాప్‌దాదాకి ఈ సేవ ఇష్టమే కానీ .... కానీ అంటే ఇంకా ఏదో ఉంది. పెద్ద ప్రోగ్రామ్ అయితే చేసారు దానికి శుభాకాంక్షలు కానీ

Created by Universal Document Converter

ప్రతి ప్రోగ్రామ్ ద్వారా తక్కువలో తక్కువ 108 మాల తయారవ్వాలి. ఆ సేవ ఎక్కడ జరిగింది? తక్కువలో తక్కువ 108, ఎక్కువలో ఎక్కువ 16,000 తయారవ్వాలి. ఇంత శక్తిని ఉపయోగిస్తున్నారు, ఇంత ధనాన్ని ఉపయోగిస్తున్నారు కనుక దాని ఫలితంలో బాప్‌దాదా తక్కువలో తక్కువ 108 తయారవ్వాలి అనుకుంటు న్నారు. ఎందుకంటే వారి అడ్రస్ మీ దగ్గర ఉండాలి కదా! పెద్ద ప్రోగ్రామ్స్‌లో ఎవరినైతే తీసుకువస్తారో వారి పరిచయం ఉంటుంది కదా వారిని మరలా సమీపంగా తీసుకురావాలి. మేము చేసేసాము అని కాదు దానికి ఫలం రావాలి కదా! పెద్ద ప్రోగ్రామ్ చేసే వారందరు బాప్‌దాదాకి ఈ ఫలితం చూపించాలి. వారు వేర్వేరు సెంటర్స్‌కి వెళ్ళినా, ఏ పట్టణంవారైనా అక్కడికి వెళ్ళాలి ఇలా వారు ఎక్కడికి వెళ్ళినా ఫలితం రావాలి. ఇలా చేస్తారు కదా! కొద్దిగా ధ్యాస పెడితే వచ్చేస్తారు, 108 రావటం ఏమీ కష్టం కాదు. తక్కువలో తక్కువ వారు స్టూడెంట్‌గా అయినా అవ్వాలి ఈ ఫలితం బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు. సహయోగంలో ముందుకి రావాలి కనుక ఈ సీజన్‌లో బాప్‌దాదా ఈ ఫలితం చూడాలనుకుంటున్నారు. మంచిదే కదా? పాండవులు మంచిగా ఉన్నారా? ఎవరు నెంబర్‌వన్‌గా అవుతారో చూస్తాను. ఎంత మందినైనా తయారుచేయండి కానీ తయారు చేయాలి. ప్రోగ్రామ్ అయితే చేసేస్తున్నారు కానీ తర్వాత సంపర్కంలోకి తీసుకు రావటంలో ధ్యాస తక్కువ అయిపోతుంది. తీసుకురావటం ఏమీ కష్టం కాదు. బాప్‌దాదా పిల్లల యొక్క ధైర్యం చూసి సంతోషిస్తున్నారు. అర్థమైందా! మంచిది.

ఇండోర్ హస్టల్‌లో మరియు సభలో ఉన్న కుమారీలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు - చాలా మంచిది. ఎంతమంది కుమారీలు వచ్చారో వారిలో సహయోగులుగా ఎంతమంది అవుతారు? కుమారీలు బాప్‌దాదా కుడిభుజంగా కాగలరు. స్వర్ణిమ అవకాశం ఉంది. ఎంత మంది ఉన్నారు! ఎంత మంది కుమారీలు ఉన్నారో తెలుసా? వీరి పేర్లు నోట్ చేసుకోండి వీరిలో ఎంతమంది కుమారీలు కుడిభుజాలుగా అయ్యారు అనే ఫలితం చూడాలి. చేతులు ఎత్తండి! సెంటర్స్‌లో ఉండేవారు కాదు. కుడిభుజంగా అవుతాం అనే వారు చేతులెత్తండి. వీరికి వీడియో తీయండి. ఎందుకంటే మీకు తెలుసు కదా - సెంటర్స్ తెరవడానికి చాలా మంది ఆహ్వానిస్తున్నారు కానీ సహయోగులు తక్కువగా ఉన్నారు. మిమ్మల్ని అడుగుతారు. అందువలన కుమారీలు త్వరత్వరగా సేవకి కుడిభుజాలుగా అవ్వాలి. చిన్న చిన్న వారి విషయం వదిలేయండి కానీ ఎవరైతే సేవ చేస్తున్నారోవారు సమయం అనుసరించి తొందరగా తయారవ్వాలి. వరకట్నం తయారుగా ఉంది, సెంటరే కట్నం, వరుడు కూడా ఉన్నారు మరియు కట్నం కూడా తయారుగా ఉంది. కనుక మీరు తయారవ్వండి. పెద్ద పెద్ద వారు రాగలరు కదా త్వరత్వరగా వచ్చేవారు చేతులు ఎత్తండి! ఎంతమంది కుమారీలు చేతులు ఎత్తుతున్నారో చూడండి. వీడియో తీస్తున్నారు. మంచిది, శుభాకాంక్షలు, ముందుగానే శుభాకాంక్షలు ఇస్తున్నాను. మంచిది.

అన్నివైపుల నుండి స్నేహి పిల్లలు బాప్‌దాదాని మనస్సులో జ్ఞాపకం చేస్తున్నారు, ఉత్తరాల ద్వారా, ఈ మెయిల్స్ ద్వారా ప్రియస్మృతులు పంపించారు ఆ పిల్లలందరినీ బాప్‌దాదా దూరంగా చూడటం లేదు కానీ తన హృదయసింహాసనంలో చూస్తున్నారు. అన్నింటికంటే సమీపమైనది - హృదయం. ఎవరైతే మనస్సుతో ప్రియస్మృతులు పంపించారో వారికి బాప్‌దాదా ప్రియస్మృతులు పంపిచడమే కాదు తన హృదయసింహాసనంలో చూస్తున్నారు. తిరిగి జవాబు ఇస్తున్నారు. బదులు ఇస్తున్నారు దూరంగా కూర్చున్నప్పటికీ నెంబర్‌వన్ తీవ్రపురుషార్థులు!

Created by Universal Document Converter

మంచిది - ఇప్పుడు అందరు ఒక సెకనులో, ఒక నిమిషం కూడా కాదు, ఒక సెకనులో నేను ఫరిస్తా నుండి దేవతను - ఈ మనస్సు యొక్క డ్రిల్ అనుభవం చేసుకోండి. ఇటువంటి డ్రిల్ (వ్యాయామం) రోజంతటిలో ఒక సెకనులో మాటిమాటికి చేయండి. ఎలా అయితే శారీరక వ్యాయామం శరీరాన్ని శక్తిశాలిగా చేస్తుందో అదేవిధంగా ఈ మనస్సు యొక్క వ్యాయామం మనస్సుని శక్తిశాలిగా చేస్తుంది. నేను ఫరిస్తాను, ఈ పాత ప్రపంచం, పాత దేహం, పాత దేహం యొక్క సంస్కారాలకు అతీతమైన ఫరిస్తాను అనే డ్రిల్ చేయాలి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి అతి స్నేహి, సదా స్నేహ సాగరంలో లవలీనమై ఉండే పిల్లలకు, సదా సర్వశక్తుల యొక్క అధికారి శ్రేష్టాత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే బాబాకి ప్రియమైన ఆత్మలకు, సదా స్వమానంలో ఉంటూ ప్రతి ఆత్మకు స్వమానాన్ని ఇచ్చేవారికి, సర్వుల ద్వారా గౌరవనీయంగా అయ్యే ఆత్మలకు, సదా సర్వ ఉపకారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క మనస్సు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

**1. సర్వశక్తులకు అధికారి అని ఎవరిని అంటారు?**
**2. సదా సర్వశక్తులకు ఎవరికి హాజరవుతాయి?**
**3. సదా విజయీగా అయ్యేటందుకు యుక్తి ఏమిటి?**
**4. సన్మానదాతల గుర్తు ఏమిటి?**

## ఇప్పుడు మీ నడవడిక మరియు ముఖం ద్వారా బ్రహ్మాబాబా సమానంగా అవ్యక్త రూపాన్ని చూపించండి, సాక్షాత్కారమూర్తిగా అవ్వండి ...... 30-11-2004

ఈరోజు భాగ్యవిధాత బాబా నలువైపుల ఉన్నటువంటి తన యొక్క శ్రేష్ఠభాగ్యవంతులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. కల్పం మొత్తంలో ఇటువంటి శ్రేష్ఠభాగ్యం ఎవరికీ ఉండదు. కల్పకల్పం పిల్లలైన మీరే ఈ భాగ్యం యొక్క అధికారాన్ని పొందుతారు. కల్పకల్పం పొందిన భాగ్యం యొక్క అధికారం స్మృతి ఉందా? ఈ భాగ్యం సర్వ శ్రేష్ఠభాగ్యం ఎందువలన? ఎందుకంటే స్వయం భాగ్యవిధాత ఈ శ్రేష్ఠ భాగ్యవంతమైన దివ్యజన్మ పిల్లలైన మీకు ఇచ్చారు. జన్మయే భాగ్యవిధాత ద్వారా లభించింది అంటే దాని కంటే శ్రేష్ఠ భాగ్యం మరేదీ ఉండదు. మీ భాగ్యం యొక్క నషా స్మృతిలో ఉంటుందా? మీ భాగ్యం యొక్క లిస్ట్ తీస్తే ఎంత పెద్దది ఉంటుంది? భాగ్యవంతమైన మీ బ్రాహ్మణ జీవితంలో అప్రాప్తి వస్తువనేది ఏదీ లేదు. భాగ్యం యొక్క లిస్ట్ మీ అందరి మనస్సులో స్మృతిలోకి వచ్చింది కదా! స్మృతిలోకి తెచ్చుకోండి, వచ్చిందా స్మృతి? మనస్సులో ఏ పాట పాడుతున్నారు? ఓహో భాగ్యవిధాత! మరియు ఓహో నాభాగ్యం!! అని. ఈ శ్రేష్ఠభాగ్యం యొక్క విశేషత ఏమిటంటే - ఒకే భగవంతుని ద్వారా మూడు సంబంధాలు ప్రాప్తిస్తున్నాయి.

Created by Universal Document Converter

ఒకని ద్వారా ఒకనిలో మూడు సంబంధాలు, జీవితంలో ఏవైతే విశేష సంబంధాల యొక్క మహిమ ఉందో - తండ్రి, శిక్షకుడు, సద్గురువు ఇలా ఎవరికీ ఒకని ద్వారా విశేష సంబంధాలు మరియు ప్రాప్తి ఉండదు. మీరు నిశ్చయంతో చెప్తున్నారు - మాకు బాబా తండ్రి కూడా, టీచర్ కూడా మరియు సద్గురువు కూడా అని. బాబా ద్వారా సర్వఖజానాల యొక్క భండారా లభించింది. ఖజానాల యొక్క లిస్ట్ కూడా స్మృతిలోకి వచ్చింది కదా! బాబా ద్వారా ఏమేమి ఖజానాలు లభించాయో స్మృతిలోకి తెచ్చుకోండి. లభించినవా లేక లభించాలా? ఏమంటారు? పిల్లల నుండి యజమానులు కదా! శిక్షకుని ద్వారా లభించిన శిక్షణ ద్వారా శ్రేష్ఠ పదవి యొక్కప్రాప్తి లభించింది. ప్రపంచంలో కూడా రాజ్యపదవిని అన్నింటికంటే ఉన్నతమైన పదవి అనే మహిమ ఉంది. మీరైతే డబల్ రాజులుగా అయిపోయారు. వర్తమానంలో స్వరాజ్యాధికారి మరియు భవిష్యత్తులో అనేక జన్మల రాజ్యపదవికి అధికారిగా అయ్యారు. చదువు ఒక జన్మయే, అది కూడా చిన్న జన్మ కానీ పదవి యొక్క ప్రాప్తి అనేక జన్మలు మరియు రాజ్యం కూడా అఖండంగా, నిశ్చలంగా, నిర్విఘ్న రాజ్యం ఉంటుంది. ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారి నిశ్చింతాచక్రవర్తులు కదా? అవునా? నిశ్చింతా చక్రవర్తులుగా అయ్యారా? ఎవరు నిశ్చింతగా ఉన్నారో వారు చేతులు ఎత్తండి? నిశ్చింతగా ఉన్నారా, కొద్దిగా కూడా చింత లేదా? మాయ యొక్క బొమ్మలాట ఎదురుగా వస్తే చింత వస్తుందా? మాయ యొక్క బొమ్మలాట  ఎదురుగా వస్తుందా లేక లేదా? కొద్దికొద్దిగా చింత ఉంటుందా? కొద్దిగా చింత, చింతన నడుస్తుందా లేక నడవటం లేదా? శ్రేష్ఠ భాగ్యం ఇప్పటి నుండి నిశ్చింతా చక్రవర్తిగా తయారుచేస్తుంది. ఇప్పుడు వచ్చే చిన్న చిన్న విషయాలు ఇక ముందు కొరకు అనుభవీగా, పరిపక్వంగా  తయారుచేస్తాయి.

ఇప్పుడైతే ఈ రకరకాల విషయాల యొక్క అనుభవీగా అయిపోయారు కదా! భయపడటం లేదు కదా? సాక్షిస్థితి అనే సింహాసనంపై విశ్రాంతిగా కూర్చుని పపెట్ షో, కార్టూన్ షో (బొమ్మలాట) చూడండి. అవేమీ కావు, బొమ్మలు అంతే. ఇప్పుడైతే గట్టిగా అయిపోయారు కదా? గట్టిగా అయ్యారు లేక అప్పుడప్పుడు భయపడుతున్నారా? మాయ కాగితపుపులి వలె వస్తుంది. పులిలా వస్తుంది కానీ కాగితం పులి. ఇప్పుడు సమయప్రమాణంగా అనుభవీమూర్తిగా అయ్యి సమయానికి, ప్రకృతికి, మాయకి ప్రతిజ్ఞ చేయండి రండి! మేము విజయీలం అని స్వాగతం చెప్పండి. విజయం యొక్క ప్రతిజ్ఞ చేయండి. (మధ్య మధ్యలో దాదీకి దగ్గు వస్తుంది) ఈరోజు వాయిద్య పరికరం కొద్దిగా బాలేదు. (దాదీ ఆరోగ్యం సరిగా లేదు) కానీ కలుసుకోవాలి కదా!

బాప్‌దాదా దగ్గరికి రెండు గ్రూప్‌లవారు ఎక్కువగా వస్తున్నారు ఎందువలన? మేము తయారుగా ఉన్నాం అని రెండు గ్రూప్‌లు బాప్‌దాదాకి చెప్తున్నాయి. 1.సమయం, ప్రకృతి మరియు మాయ. మాయకి కూడా ఇప్పుడు నా రాజ్యం సమాప్తి అయిపోతుంది అని అర్థమైపోయింది. మరియు రెండవ గ్రూప్ - ఎడ్వాన్స్ పార్టీ. రెండు గ్రూప్‌లవారు డేట్ అడుగుతున్నారు. విదేశాలలో అయితే ఒక సంవత్సరం ముందుగానే డేట్ ఫిక్స్ చేసుకుంటారు కదా? ఇక్కడ 6 నెలలు ముందా? భారతదేశంలో వేగంగా ఉంటారు, 15 రోజులలో ఏ ప్రోగ్రామ్‌కి అయినా డేట్ నిర్ణయం అయిపోతుంది. అలాగే సమాప్తి, సంపన్నత మరియు బాబా సమానత యొక్క డేట్ ఏమిటి? అని వారు బాప్‌దాదాని అడుగుతున్నారు. ఈ డేట్ బ్రాహ్మణులైన మీరే పిల్లలైన నిర్ణయించాలి. చేయగలరా? తారీఖు నిర్ణయించగలరా? పాండవులు చెప్పండి, ముఖ్యులు చెప్పండి. (బాప్‌దాదా

Created by Universal Document Converter

నిర్వైర్ భాయ్, రమేష్ భాయ్, బృజమోహన్ భాయ్‌ని అడుగుతున్నారు) తారీఖు నిర్ణయించగలరా? చెప్పండి? లేక అకస్మాత్తుగా జరుగుతుందా? డ్రామాలో నిర్ణయం అయి ఉంది కానీ దానిని ప్రత్యక్షంలోకి తీసుకురావాలా లేక వద్దా? అది ఏమిటి? చెప్పండి. నిర్ణయం అవుతుందా, అకస్మాత్తుగా జరుగుతుందా? డేట్ ఫిక్స్ అవ్వదా? అవుతుందా? మొదటి లైన్‌లో ఉన్నవారు చెప్పండి? డ్రామాని ప్రత్యక్షంలోకి తీసుకురావాలంటే మనస్సులో తారీఖు యొక్క సంకల్పం చేయాలి అని అనేవారు చేతులు ఎత్తండి! చేయాలా? వీరు చేతులెత్తటం లేదు. అకస్మాత్తుగా జరుగుతుంది నిజమే కానీ మిమ్మల్ని మీరు తయారు చేసుకోవడానికి లక్ష్యం తప్పకుండా పెట్టుకోవాలి. లక్ష్యం లేకపోతే సంపన్నంగా అవ్వటంలో సోమరితనం వచ్చేస్తుంది. మీరు కూడా చూడండి డేట్ నిర్ణయించుకున్నప్పుడే సఫలత లభిస్తుంది కదా! ఏ ప్రోగ్రామ్‌కైనా డేట్ నిర్ణయిస్తారు కదా? తయారవ్వాల్సిందే అనే సంకల్పం అయితే చేయాలి కదా! లేక డ్రామానుసారం స్వతహాగానే అయిపోతుందా? ఏమనుకుంటున్నారు? మొదటి లైన్‌లోవారు చెప్పండి. చేయాల్సి ఉంటుంది, చేయాల్సి ఉంటుంది. జయంతి (అక్కయ్య) చెప్పండి. చేయాల్సి ఉంటుంది. అది ఎప్పుడు అవుతుంది? సమయం వచ్చినప్పుడు అంతిమంలో జరిగిపోతుందా? సమయం మిమ్మల్ని సంపన్నంగా చేస్తుందా లేక మీరు సమయాన్ని సమీపంగా తీసుకువస్తారా?

1. బాప్‌దాదా చూసారు స్మృతిలో జ్ఞానం కూడా ఉంటుంది, నషా కూడా ఉంటుంది, నిశ్చయం కూడా ఉంటుంది కానీ ఇప్పుడు నడవడిక మరియు ముఖం ద్వారా కనిపించాలి. ఇది కలవాలి. బుద్ధిలో అన్నీ జ్ఞాపకం ఉంటున్నాయి, స్మృతిలోకి కూడా వస్తున్నాయి కానీ ఇప్పుడు స్వరూపంలో రావాలి. సాధారణ ప్రజలలో కూడా ఒకవేళ ఎవరైనా గొప్పవృత్తిలో ఉన్నవారు లేదా ధనవంతుల పిల్లలు, చదువుకున్నవారు ఉంటే వారి నడవడిక ద్వారా మీరు ఎవరో గొప్పవారు అని తెలుస్తుంది కదా! వారిలో ఏదో అతీతస్థితి కనిపిస్తుంది. అదేవిధంగా మీ వారసత్వం, చదువు మరియు పదవి కూడా ఉన్నతమైనవి. స్వరాజ్యం అయితే ఇప్పుడు కూడా ఉంది కదా! సర్వప్రాప్తులు ఉన్నాయి. కానీ మీ నడవడిక మరియు ముఖం ద్వారా భాగ్యసితార మస్తకంలో మెరుస్తూ కనిపించాలి. ఇప్పుడు ఇది కలవాలి. ఇప్పుడు ప్రజలకు శ్రేష్టభాగ్యవాన్ మీ ద్వారా వీరు మా యొక్క ఇష్టదేవీ, ఇష్ట దేవతలు అని, వీరు మా వారు అని అనుభవం అవ్వాలి. అవ్వాలి కూడా కాదు, అవుతుంది. బ్రహ్మాబాబాని చూసారు కదా – సాధారణ తనువులో ఉంటూ కూడా అది సమయంలో బ్రహ్మాబాబాలో ఏ రూపం కనిపించేది? కృష్ణుడు కనిపించేవారు కదా! కనిపించేవారు కదా! ఆదిలో బ్రహ్మాబాబా ద్వారా ఆదిలో ఉన్నవారికి అనుభవం అయ్యింది కదా! అనుభవం అయ్యేది. ఇక అంతిమంలో ఏమి కనిపించేది? అవ్యక్తరూపం కనిపించేది కదా! నడవడికలో, ముఖంలో అవ్యక్తరూపం కనిపించేది కదా! కనిపించిందా? ఇప్పుడు బాప్‌దాదా విశేషంగా నిమిత్తమైన పిల్లలకు ఇదే హోమ్‌వర్క్ ఇస్తున్నారు – ఇప్పుడు బ్రహ్మాబాబా సమానంగా మీ అవ్యక్తరూపం కనిపించాలి. నడవడిక మరియు ముఖం ద్వారా తక్కువలో తక్కువ 108 మాలలో పూసవలె కనిపించాలి.

బాప్‌దాదా 108 మాలలోని వారు ఎవరెవరు అని పేర్లు కావాలనుకోవటంలేదు, పేర్లు చెప్పటం లేదు, కానీ వారి నడవడిక మరియు ముఖం స్వతహాగానే ప్రత్యక్షం అవుతుంది. విశేషంగా నిమిత్తమైన పిల్లలకు బాప్‌దాదా ఈ హోమ్‌వర్క్ ఇస్తున్నారు. విన్నారా, మొదటి లైన్ కూర్చున్నవారు అందరు విన్నారా? చేయగలరా? ఎంత సమయం కావాలి? మేము వెనుక వచ్చాము, అని

Created by Universal Document Converter

అనుకోకండి. ఇది సమయం యొక్క విషయం కాదు. మేము వచ్చి కొన్ని సంవత్సరాలే అయ్యింది అని అనుకుంటున్నారు. ఎవరైనా చివరలో వచ్చినా కానీ తీవ్రంగా వెళ్ళి మొదటికి రావచ్చు. (లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్) ఇది బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ. చేయగలరా? ఎవరైని చేయవచ్చు. చివరలో వచ్చినవారు కూడా చేయవచ్చు, చేయాల్సిందే మరియు తయారవ్వాల్సిందే అని లక్ష్యాన్ని పక్కాగా ఉంచుకోండి.

డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి! డబల్ విదేశీయులు ఏమి చేస్తారు? డబల్ ఛాన్స్ తీసుకుంటారు కదా! బాప్‌దాదా పేరు ప్రకటించరు కానీ వారి ముఖం చెప్తుంది. ధైర్యం ఉందా? మొదటి లైన్ వారిని బాప్‌దాదా చూస్తున్నారు. ధైర్యం ఉందా? ధైర్యం ఉంటే చేతులు ఎత్తండి! వెనుక ఉన్న వారు కూడా ఎత్తవచ్చు. ఎవరు చేస్తే వారే అర్జునులు. ఎవరెవరు ఏమేమి పురుషార్థం చేస్తున్నారు అనేది బాప్‌దాదాచూస్తారు. దీని కొరకు బాప్‌దాదా 6 నెలలు సమయం ఇస్తున్నారు. 6 నెలల ఫలితం చూస్తాను అప్పుడు ఫైనల్ చేస్తాను, సరేనా? ఎందుకంటే ఇప్పుడు సమయం యొక్క వేగం తీవ్రంగా వెళ్ళిపోతుంది, రచన వేగంగా వెళ్ళకూడదు. రచయిత వేగంగా ఉండాలి. ఇప్పుడు కొద్దిగా వేగాన్ని తీవ్రం చేయండి, ఇప్పుడు అందరూ ఎగరండి. నడుస్తున్నాము కాదు, ఎగురుతున్నాము అనాలి. జవాబులు అయితే చాలా మంచిగా చెప్తారు – తయారయ్యేది మేమే కదా అంటారు. మేము కాకపోతే ఇంకెవరు అవుతారు అంటారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. కానీ ఇప్పుడు ప్రజలు (ఆత్మలు) చూడాలనుకుంటున్నారు. బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంది – ఆదిలో పిల్లలైన మీరు సేవకి వెళ్ళినప్పుడు పిల్లల ద్వారా కూడా సాక్షాత్కారాలు అయ్యేవి. కనుక ఇప్పుడు సేవ మరియు స్వరూపం రెండింటి యొక్క ధ్యాస ఉండాలి. ఏమి విన్నారు! ఇప్పుడు సాక్షాత్కారమూర్తిగా అవ్వండి. సాక్షాత్ బ్రహ్మాబాబా వలె అవ్వండి. ఈ రోజు క్రొత్త క్రొత్త పిల్లలు కూడా చాలామంది వచ్చారు. మీ స్నేహశక్తితో అందరు చేరుకున్నారు అందువలనే బాప్‌దాదా విశేషంగా ఎవరైతే క్రొత్త క్రొత్త పిల్లలు వచ్చారో వారికి ప్రతి ఒక్కరికీ పేరు పేరున కోటానుకోట్లరెట్లు ప్రియస్మృతులు ఇస్తున్నారు వెనువెంట వరదాతగా వరదానం ఇస్తున్నారు – సదా బ్రాహ్మణజీవితంలో జీవిస్తూ ఉండండి, ఎగురుతూ ఉండండి. మంచిది.

**బాప్‌దాదా నలువైపుల సాకారంగా ఎదురుగా కూర్చున్న పిల్లలకు మరియు తమతమ స్థానాలలో, దేశాలలో బాబాని కలుసుకునే నలువైపుల ఉన్న పిల్లలకు చాలా చాలా సేవ యొక్క స్నేహం యొక్క పురుషార్థం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ 2. పురుషార్థంలో తీవ్రపురుషార్థిగా అయ్యి ఇప్పుడు ఆత్మలను దు:ఖం, అశాంతి నుండి విడిపించే తీవ్రపురుషార్థం చేయండి. దుఖం, అశాంతి, భ్రష్టాచారం అతిలోకి వెళ్తున్నాయి కనుక ఇప్పుడు అతిని అంతిమం చేసి అందరికీ బాబా ద్వారా ముక్తిధామం యొక్క వారసత్వాన్ని ఇప్పించండి. ఇలా ధృఢ సంకల్పం కలిగిన పిల్లలకు ప్రియ స్మృతులు మరియు నమస్తే.**

## ప్రశ్నలు

1. స్వయం ద్వారా ఇతరులకు ఏవిధంగా సాక్షాత్కారం చేయించాలి?
2. ఇప్పుడు ఎటువంటి తీవ్రపురుషార్థం చేయాలి?

Created by Universal Document Converter

# బాప్‌దాదా యొక్క విశేష ఆశ - ప్రతి ఒక్కరు ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి ...... 15-12-2004

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి నిశ్చింతాచక్రవర్తుల యొక్క సభను చూస్తున్నారు. ఈ రాజ్యసభ కల్పం మొత్తంలో ఈ సమయంలోనే ఉంటుంది. ఆత్మిక సంతోషంలో ఉంటున్నారు కనుక మీరు నిశ్చింతా చక్రవర్తులు. ఉదయం మేల్కోవటం నిశ్చింతగా మేల్కొంటున్నారు, నడుస్తూ, తిరుగుతూ కర్మ చేస్తూ కూడా నిశ్చింత మరియు నిద్ర కూడా నిశ్చింతగా నిద్రపోతున్నారు. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా! నిశ్చింతగా ఉన్నారా? అయిపోయారా లేక అవుతున్నారా? అయిపోయారు కదా! నిశ్చింతా చక్రవర్తులు, స్వరాజ్యాధికారులు అంటే ఈ కర్మేంద్రియాలపై రాజ్యం చేసే నిశ్చింతాచక్రవర్తులు. పిల్లలైన మీ సభయే ఈ విధంగా ఉంటుంది. ఏదైనా చింత ఉందా? ఉందా చింత? ఎందుకంటే మీ చింతలన్నీ బాబాకి ఇచ్చేసారు. బరువు దిగిపోయింది కదా! చింత సమాప్తి అయిపోయింది మరియు నిశ్చింతాచక్రవర్తులుగా అయ్యి అమూల్య జీవితాన్ని అనుభవం చేసుకుంటు న్నారు. అందరి తలపై పవిత్రత యొక్క ప్రకాశ కిరీటం స్వతహాగానే మెరుస్తూ ఉంది. నిశ్చింతాచక్రవర్తుల తలపై ప్రకాశకిరీటం ఉంటుంది, ఒకవేళ ఏదైనా చింతలో ఉంటే, ఏదైనా బరువు ఉంటే తలపై ఏమి వస్తుందో తెలుసా? బరువైన తట్ట ఉంటుంది. కిరీటం మరియు తట్ట రెండింటినీ ఎదురుగా తెచ్చుకోండి ఏది ఇష్టమనిపిస్తుంది? బరువు మంచిగా అనిపిస్తుందా లేక ప్రకాశకిరీటం మంచిగా అనిపిస్తుందా? టీచర్స్‌కి ఏది మంచిగా అనిపిస్తుందో చెప్పండి? కిరీటం మంచిగా అనిపిస్తుంది కదా? కర్మేంద్రియాలపై రాజ్యం చేసే చక్రవర్తులు కదా! పవిత్రత ప్రకాశ కిరీటధారిగా చేస్తుంది. అందువలనే మీ యొక్క స్మృతిచిహ్న జడచిత్రాలలో కూడా డబల్ కిరీటం చూపించారు. ద్వాపరయుగం నుండి చక్రవర్తులుగా, రాజులుగా చాలా మంది అయ్యారు కానీ డబల్ కిరీటధారులుగా ఎవరు అవ్వలేదు. నిశ్చింతాచక్రవర్తులుగా కూడా ఎవరు కాలేదు ఎందుకంటే పవిత్రత యొక్క శక్తి మాయాజీత్‌గా, కర్మేంద్రి యాజీత్‌గా తయారుచేస్తుంది. 1. నిశ్చింతాచక్రవర్తుల గుర్తు - స్వయం కూడా సంతుష్టంగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టంగా చేస్తారు. ఏవిధమైన అప్రాప్తి ఉండదు కనుక అసంతుష్టంగా ఉండరు. ఎక్కడ అప్రాప్తి ఉంటుందో అక్కడ అసంతుష్టత ఉంటుంది, ఎక్కడ ప్రాప్తి ఉంటుందో అక్కడ సంతుష్టత ఉంటుంది. ఇలా తయారయ్యారా? పరిశీలన చేసుకోండి - సదా సర్వప్రాప్తి స్వరూపంగా, సంతుష్టంగా ఉన్నానా? అని దేవతలకి ఏ వస్తువు యొక్క అప్రాప్తి ఉండదు అనే కాదు బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి అనేది లేదు. సంతుష్టతయే జీవితానికి శ్రేష్ఠ అలంకరణ, శ్రేష్ఠ విలువ. కనుక సంతుష్ట ఆత్మలు కదా!

బాప్‌దాదా ఈవిధమైన నిశ్చింతాచక్రవర్తులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు - ఓహో నా యొక్క నిశ్చింతాచక్రవర్తి పిల్లలు ఓహో! ఓహో!! అని. ఎవరైతే నిశ్చింతగా ఉన్నారో వారు చేతులు ఎత్తండి! నిశ్చింతగా ఉన్నారా? చింత రావటం లేదా? అప్పుడప్పుడు వస్తుందా? లేదా? మంచిది. 2. నిశ్చింతగా అయ్యే విధి చాలా సహజం, కష్టమైనది కాదు. కేవలం ఒక అక్షరం యొక్క తేడా అంతే, చాలా సహజం. ఆ మాట ఏమిటి అంటే - నాది అనే దానిని నీది అనే దానిలోకి పరివర్తన చేయండి. వారి కాదు, నీది అనండి. హిందీ భాషలో మేరా (నాది) మరియు

Created by Universal Document Converter

తేరా (నీది) పదం వ్రాస్తే కేవలం ఒక అక్షరం తేడా వస్తుంది అంతే. కానీ చాలా తేడా ఉంటుంది. మీరందరు నాది, నాది అనేవారా లేక నీది, నీది అనేవారా? నాది అనేదానిని నీది అనే దానిలోకి పరివర్తన చేసేశారా? చేసుకోకపోతే చేసుకోండి. 3. నాది, నాది అంటే దాసీలుగా, ఉదాసీనంగా అయిపోతాయి. మాయకు దాసీ అయితే ఉదాసీనంగా అయిపోతారు కదా! ఉదాసీనులు అంటే మాయకు దాసులు. అప్పుడప్పుడు ఉదాసీనతను రుచి చూస్తున్నారా, 63 జన్మల నుండి ఉదాసీనత యొక్క అభ్యాసం ఉంది కదా! అప్పుడప్పుడు అది ప్రత్యక్షం అవుతుంది. అందువలనే బాప్‌దాదా ఏమి చెప్పారు? ప్రతి ఒక్కరు నిశ్చింతాచక్రవర్తి అన్నారు. ఒకవేళ ఇప్పుడు కూడా ఎక్కడైనా ఏ మూల అయినా చింత ఉంచు కుంటే దానిని బాబాకి ఇచ్చేయండి. బరువు మీ దగ్గర ఎందుకు ఉంచు కుంటున్నారు? బరువు ఉంచుకునే అలవాటు అయిపోయిందా? మీ బరువు నాకు ఇచ్చేయండి, మీరు డబల్‌లైట్ అయిపోండి అని బాబా అంటుంటే మీకు డబల్‌లైట్‌గా అవ్వటం మంచిదా లేక బరువుగా ఉండటం మంచిదా? బాగా పరిశీలించుకోండి. అమృతవేళ మేల్కొన్నప్పుడు పరిశీలన చేసుకోండి - వర్తమాన సమయంలో మనస్సులోనైనా ఏవిధమైన భారం లేదు కదా! అని. మనస్సులోనే కాదు, కలలో కూడా భారం అనుభవం కాకూడదు. డబల్‌లైట్‌గా ఉండటమే ఇష్టం కదా!

కనుక విశేషంగా ఈ హోమ్‌వర్క్ ఇస్తున్నాను - అమృతవేళ పరిశీలన చేసుకోండి. పరిశీలన చేసుకోవటం వస్తుంది కదా! కానీ కేవలం పరిశీలనయే కాదు, పరిశీలనతో పాటు పరివర్తన కూడా అవ్వాలి. నాది అనే దానిని నీది అనే దానిలోకి పరివర్తన చేయాలి. నాది, నీది. పరిశీలన చేసుకోండి మరియు పరివర్తన చేసుకోండి. ఎందుకంటే బాప్‌దాదా మాటిమాటికి చెప్తున్నారు - సమయం మరియు స్వయం రెండింటినీ చూసుకోండి అని. సమయంయొక్క వేగం మరియు స్వయం యొక్క వేగం రెండింటినీ చూడండి. సమయం ఇంత వేగంగా వెళ్ళిపోతుంది అని మాకు తెలియదు అని అనకండి. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు ఇప్పుడు కొంచెం పురుషార్థం బలహీనంగా ఉన్నా కానీ అంతిమంలో తీవ్రం చేసుకుంటాం అని కానీ చాలా సమయం యొక్క అభ్యాసమే అంతిమంలో సహాయం చేస్తుంది. చక్రవర్తులుగా అయ్యి చూడండి. కొంతమంది అయ్యారు, కొంతమంది అవ్వలేదు. నడుస్తున్నాము, చేస్తున్నాము, సంపన్నంగా అయిపోతాము...... ఇలా కాదు. ఇప్పుడు నడవటం, చేయటం కాదు ఎగరాలి. ఇప్పుడు ఎగిరే వేగం ఉండాలి. రెక్కలు లభించాయి కదా! ఉత్సాహ, ఉల్లాసాలు మరియు ధైర్యం అనే రెక్కలు అందరికీ లభించాయి. మరియు బాబా యొక్క వరదానం కూడా ఉంది, వరదానం జ్ఞాపకం ఉందా? ఒక అడుగు ధైర్యంతో వేస్తే బాబా నుండి వేల అడుగుల యొక్క సహాయం లభిస్తుంది. ఎందుకంటే బాబాకి పిల్లలంటే మనస్సుతో ప్రేమ ఉంది. ప్రియమైన పిల్లల యొక్క శ్రమ బాబా చూడలేరు. ప్రేమలో ఉండండి శ్రమ సమాప్తి అయిపోతుంది. శ్రమ మంచిగా అనిపిస్తుందా? అలసిపోయారు కదా! 63 జన్మలు భ్రమించి భ్రమించి శ్రమ చేసి అలసిపోయారు బాబా తన ప్రేమనిచ్చి భ్రమించటం నుండి విడిపించి మూడు సింహాసనాలకు యజమానిగా చేసారు. మూడు సింహాసనాలు ఏమిటో తెలుసు కదా! తెలియటం ఏమిటి సింహాసనాధికారులుగా అయిపోయారు. బాప్‌దాదా పిల్లలందరినీ సింహాసనాధికారులుగా చూస్తున్నారు. పరమాత్మ హృదయ సింహాసనాన్ని మొత్తం కల్పంలో అనుభవం చేసుకోలేరు. పాండవులు ఏమని భావిస్తున్నారు? చక్రవర్తులేనా? చేతులు ఎత్తుతున్నారు.

Created by Universal Document Converter

సింహాసనాన్ని వదలకూడదు. దేహాభిమానంలోకి వచ్చారు అంటే మట్టిలోకి వచ్చినట్లే. ఈ దేహం అనేది మట్టి. సింహాసనాధికారిగా అయితే చక్రవర్తిగా అవుతారు.

బాప్‌దాదా పిల్లలందరి పురుషార్థం యొక్క చార్ట్ పరిశీలిస్తున్నారు. నాలుగు సబ్జక్టులలో ఎవరెవరు ఎంత వరకు చేరుకున్నారు? అని. బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాని యొక్క చార్ట్ పరిశీలన చేసారు - బాప్‌దాదా ఏవైతే ఖజానాలు ఇస్తున్నారో ఆ సర్వఖజానాలను ఎంత వరకు జమ చేసుకున్నారు? అని. జమ యొక్క ఖాతాను పరిశీలన చేసారు. ఎందుకంటే బాప్‌దాదా అందరికీ ఒకేవిధంగా ఖజానాలన్నీ ఇచ్చారు కొంతమందికి తక్కువ, కొంతమందికి ఎక్కువ ఇవ్వలేదు. ఖజానా జమ అయిన దానికి గుర్తు ఏమిటి? ఖజానాలైతే తెలుసు కదా!

4. అన్నింటికంటే ఉన్నతమైన ఖజానా - శ్రేష్టసంకల్పాల యొక్క ఖజానా. సంకల్పం కూడా ఖజానా. వర్తమాన సమయం కూడా చాలా పెద్ద ఖజానా ఎందుకంటే వర్తమాన సమయంలోనే ఏది చేయాలనుకున్నా, ఏది పొందాలి అనుకున్నా, ఏ వరదానం తీసుకోవాల నుకున్నా, ఎంతగా మిమ్మల్ని శ్రేష్టంగా చేసుకోవాలనుకుంటే అంతగా తయారవ్వవచ్చు. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. సంకల్ప ఖజానా వ్యర్థంగా పోగొట్టుకుంటే అనేక ప్రాప్తులను పోగొట్టుకున్నట్లే. అలాగే సమయం యొక్క ఖజానాలో ఒక సెకను వ్యర్థంగా పోయిన చాలా పోగొట్టుకున్నట్లు. వెనువెంట జ్ఞానఖజానా, గుణాల ఖజానా, శక్తుల ఖజానా మరియు ప్రతి ఆత్మ మరియు పరమాత్మ ద్వారా ఆశీర్వాదాలు ఖజానా. అన్నింటికంటే సహజమైనది పురుషార్థంలో ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి. సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి. దు:ఖం ఇవ్వకండి మరియు దు:ఖం తీసుకోకండి. దు:ఖం ఇవ్వలేదు కదా అనుకోకండి కానీ దు:ఖం తీసుకున్నా కానీ దు:ఖీ అవుతారు కదా! కనుక ఆశీర్వాదాలు ఇవ్వండి, సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి. ఆశీర్వాదాలు ఇవ్వటం వస్తుందా? వస్తుందా? తీసుకోవటం కూడా వస్తుందా? ఎవరికి ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం వస్తుందో వారు చేతులు ఎత్తండి! మంచిది, అందరికీ వస్తుందా? అందరికీ వస్తుందా? మంచిది, డబల్ విదేశీయులకు కూడా వస్తుందా! శుభాకాంక్షలు. తీసుకోవటం మరియు ఇవ్వటం వస్తుంది అంటే శుభాకాంక్షలు. అందరికీ శుభాకాంక్షలు. తీసుకోవటం మరియు ఇవ్వటం రెండూ వస్తే ఇంకేమి కావాలి! 5. ఆశీర్వాదాలు ఇస్తూ, ఆశీర్వాదాలు తీసుకుంటూ వెళ్ళిపోతే సంపన్నం అయిపోతారు. ఎవరైనా మీకు శాపం ఇస్తే ఏమి చేస్తారు? తీసుకుంటారా? వారు మీకు శాపం ఇస్తే మీరు ఏమి చేస్తారు? తీసుకుంటారా? ఒకవేళ ఆ శాపాన్ని మీరు తీసుకున్నారనుకోండి మీలో స్వచ్ఛత ఉన్నట్లా? శాపం అనేది చెడు వస్తువు కదా! శాపాన్ని మీరు తీసుకున్నారు లేదా స్వీకరించారు అంటే మీ లోపల స్వచ్ఛత లేనట్లే కదా! కొంచెం అయినా లోపం ఉంటే పరిపక్వంగా కాలేరు. చెడు వస్తువు ఎవరైనా మీకు ఇస్తుంటే మీరు తీసుకుంటారా? చాలా సుందరమైన ఫలం కానీ పాడైపోయినది ఇస్తే మీరు తీసుకుంటారా? తీసుకోరు కదా! ఎప్పుడైనా ఎవరైనా శాపం ఇచ్చినా కానీ మీ మనస్సులో దానిని ధారణ చేయకండి. ఇది శాపం అని తెలుస్తుంది కానీ మనస్సులో ధారణ చేయకండి. లేకపోతే లోపం వచ్చేస్తుంది. ఇప్పుడు ఈ పాత సంవత్సరం కొద్ది రోజులు ఉన్నాయి కనుక మీ మనస్సులో ధృడసంకల్పం చేసుకోండి, ఇప్పుడు కూడా ఎవరి శాపం అయినా మనస్సులో ఉంటే దానిని తొలగించేయండి, రేపటి నుండి ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి. అంగీకారమేనా? ఇష్టమేనా?

Created by Universal Document Converter

కేవలం ఇష్టమేనా లేక చేస్తారు కూడానా. ఇష్టం సరే కానీ ఏది ఏమైనా కానీ ఈ విషయాన్ని ధారణ చేసి తీరుతాం అనేవారు చేతులు ఎత్తండి! చేయవలసిందే.

ఎవరైతే స్నేహి, సహయోగి ఆత్మలు మొదటిసారి వచ్చారో వారు చేతులు ఎత్తండి! మంచిది, ఒకే వరుసలో కూర్చున్నారు. స్నేహి, సహయోగి ఆత్మలు ఎవరైతే వచ్చారో వారికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు ఎందుకంటే స్నేహి, సహయోగులు కానీ ఈ రోజు మరొక అడుగు వేసి బాబా ఇంటికి లేదా మీ ఇంటికి వచ్చారు కనుక మీ ఇంటికి వచ్చినందుకు శుభాకాంక్షలు. స్నేహి, సహయోగి ఆత్మలు ఎవరైతే వచ్చారో వారు కూడా మేము ఆశీర్వాదాలు ఇస్తాము, ఆశీర్వాదాలు తీసుకుంటాము అని భావిస్తు న్నారా? ధైర్యం పెట్టుకుంటున్నారా? స్నేహి, సహయోగి ఆత్మలు ఎవరైతే ధైర్యం పెట్టుకుంటున్నారో వారు పెద్దగా చేతులు ఎత్తండి! అలాంటి వారికి సహాయం లభిస్తుంది. అయితే మీరు కూడా సంపన్నం అయిపోతారు. శుభాకాంక్షలు. ఎవరైతే రెగ్యులర్ గాడ్లీ స్టూడెంట్స్ ఉన్నారో, బ్రాహ్మణ జీవితంలో మొదటిసారిగా బాబాని కలుసుకోవడానికి వచ్చారు కానీ స్వయాన్ని రెగ్యులర్ గాడ్లీ స్టూడెంట్స్‌గా భావిస్తున్నారు కదా మీలో ఈ విషయాన్ని ధారణ చేయాల్సిందే అని భావించేవారు చేతులు ఎత్తండి! ఆశీర్వాదాలు ఇస్తారా, ఆశీర్వాదాలు తీసుకుంటారా? చేస్తారా? టీచర్స్ ఎత్తుతున్నారా? క్యాబిన్‌లో ఉన్నవారు ఎత్తడం లేదు. మేము ఇస్తూనే ఉన్నాము అని భావిస్తు న్నారా? ఇప్పుడు చేయవలసిందే. 6. ఏది ఏమైనా కానీ ధైర్యం పెట్టుకోండి. ధృడసంకల్పం పెట్టుకోండి. ఒకవేళ ఎప్పుడైనా ఆ శాపం యొక్క ప్రభావం పడినా కానీ ఇంకా 10 రెట్లు ఆశీర్వాదాలను ఇచ్చి దానిని సమాప్తి చేసేయాలి. ఒక శాపం యొక్క ప్రభావానికి పది రెట్లు ఆశీర్వాదాలను ఇచ్చి తేలిక చేసుకోవాలి. అప్పుడు ధైర్యం వచ్చేస్తుంది. తీసుకోవటం వలన మీకే నష్టం వస్తుంది కదా! ఇతరులు అయితే శాపం ఇచ్చి వెళ్ళిపోయారు. కానీమీరు దానిని మనస్సులో పెట్టుకుంటే దు:ఖీగా ఎవరు అవుతారు? ఇచ్చినవారా లేక తీసుకున్నవారా? ఇచ్చిన వారు కూడా అవుతారు కానీ తీసుకున్న వారికి ఎక్కువ దు:ఖం ఉంటుంది. ఇచ్చిన వారు సోమరిగా అయిపోతారు.

ఈరోజు బాప్‌దాదా తన మనస్సు యొక్క విశేష ఆశను వినిపిస్తున్నారు. బాప్‌దాదాకి పిల్లలందరి పట్ల దేశంలో ఉన్నా, విదేశాలలో ఉన్నా సహయోగి పిల్లలైనా ఎందుకంటే సహయోగి పిల్లలకు కూడా పరిచయం లభించింది కదా! పరిచయం లభించింది అంటే పరిచయం ద్వారా ప్రాప్తి లభిస్తుంది కదా! కనుక బాప్‌దాదా యొక్క ఆశ ఏమిటంటే ప్రతి ఒక్కరు ఆశీర్వాదాలను ఇస్తూ ఉండాలి. ఆశీర్వాదాల ఖజానా ఎంత జమ చేసుకోగలిగితే అంత జమ చేసుకుంటూ వెళ్ళండి. ఎందుకంటే ఈ సమయంలో ఎంతగా ఆశీర్వాదాలఖాతాను జమా చేసుకుంటారో అంతగానే మీరు పూజ్యులుగా అయినప్పుడు ఆత్మలకు ఆశీర్వాదాలు ఇవ్వగలరు. ఇప్పుడు కేవలం మీకు మీరు ఇచ్చుకోవటమే కాదు ద్వాపరయుగం నుండి భక్తులుకు కూడా ఆశీర్వాదాలు ఇవ్వాలి. కనుక ఆశీర్వాదాల ఖజానాను ఇంతగా జమ చేసుకోవాలి. రాజా పిల్లలు కదా! బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవానిని రాజా పిల్లవానిగా చూస్తున్నారు. తక్కువగా కాదు. మంచిది.

బాప్‌దాదా యొక్క ఆశను అండర్‌లైన్ చేసుకున్నారా? ఎవరు చేసుకున్నారో వారు చేతులెత్తండి. మంచిది. బాప్‌దాదా ఆరు నెలలకి హోమ్‌వర్క్ ఇచ్చారు జ్ఞాపకం ఉందా? టీచర్స్‌కి జ్ఞాపకం ఉందా? కానీ ఫలితం మాత్రం క్రొత్త సంవత్సరం త్వరలో వచ్చేస్తుంది కదా! అయినను

Created by Universal Document Converter

ఒక నెలలో ధృడసంకల్పం చూస్తాను. ఆరునెలల హోమ్‌వర్క్ సరే కానీ ఈ ఒక నెల యొక్క ఫలితం చూస్తాను. సరేనా? టీచర్స్ సరేనా? పాండవులు సరేనా? మొదటిసారిగా మధుమనం వచ్చినవారు చేతులెత్తండి. చాలా మంచిది. క్రొత్త పిల్లలంటే బాబాకి చాలా ఇష్టం. వృక్షంలో క్రొత్త క్రొత్త పిల్లలు మాయకు కూడా చాలా ప్రియంగా అనిపిస్తారు. అందువలన క్రొత్త పిల్లలైన ప్రతి ఒక్కరు ప్రతి రోజూ మీ యొక్క నవీనతను పరిశీలన చేస్కోండి. ఈరోజు మీలో ఏ నవీనతను తీసుకువచ్చారు అని. ఏ విశేష గుణం లేదా ఏ విశేష శక్తి నాలో ధారణ చేశాను అని పరిశీలన చేసుకుంటూ స్వయాన్ని పరిపక్వంగా చేసుకుంటూ ఉంటే రక్షణగా ఉంటారు. అమరంగా ఉండాలి మరియు అమర పదవిని పొందాలి. మంచిది.

నలువైపుల ఉన్నటువంటి నిశ్చింతా చక్రవర్తులకు, సదా ఆత్మిక సంతోషంలో ఉండే శ్రేష్టాత్మలకు, సదా లభించిన ఖజానాల యొక్క జమ ఖాతాను పెంచుకునే తీవ్ర పురుషార్థి ఆత్మలకు, సదా ఒకే సమయంలో మూడు రకాలైన సేవ చేసే శ్రేష్ట సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

1.నిశ్చింతా చక్రవర్తుల యొక్క గుర్తులు ఏమిటి?
2. నిశ్చింతా చక్రవర్తిగా అయ్యే విధి ఏమిటి?
3. ఉదాసీనత ఎందుకు వస్తుంది?
4. అన్నింటికంటే ఉన్నతమైన ఖజానా ఏమిటి?
5. ఆశీర్వాదాలు తీసుకోవటం అంటే ఏమిటి?
6. శాపం యొక్క ప్రభావాన్ని ఏవిధంగా తొలగించుకోవాలి?

## ఈ సంవత్సర ప్రారంభం నుండే బేహద్ వైరాగ్యవృత్తిని ధారణ చేయండి ముక్తిధామపు ద్వారాన్ని తెరిచే తాళంచెవి ఇదే ...... 31-12-2004

ఈరోజు నవయుగ రచయిత బాప్‌దాదా తన పిల్లలతో క్రొత్త సంవత్సరాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. పరమాత్మని మిలనం చేసుకునేటందుకు వచ్చిన పిల్లల యొక్క స్నేహంతో తన దూరదేశం నుండి సాకార వతనానికి మిలనం కొరకు వచ్చారు. ప్రపంచంలోని వారు పరస్పరం క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలను ఇచ్చుకుంటారు. కానీ బాప్‌దాదా పిల్లలైన మీకు నవయుగం మరియు నవ సంవత్సరం రెండింటి శుభాకాంక్షలను ఇస్తున్నారు. క్రొత్త సంవత్సరాన్ని ఒక్క రోజే జరుపుకుంటారు. క్రొత్తయుగాన్ని అయితే సంగమయుగం అంత సదా జరుపుకుంటూ ఉంటారు. మీరందరూ కూడా పరమాత్మ ప్రేమకి ఆకర్షింపబడి ఇక్కడికి వచ్చారు. కానీ అందరి కంటే దూరదేశం నుండి వచ్చేవారు ఎవరు?డబల్ విదేశీయులా? విదేశాలు అయినా కానీ ఈ సాకార లోకంలోనే ఉన్నాయి కదా! కానీ దూరదేశి అయిన బాప్‌దాదా ఎంత దూరం నుండి వచ్చారు? ఎన్ని మైళ్ళ దూరం నుండి వచ్చారో లెక్కతీయగలరా? మూలదేశి

Created by Universal Document Converter

అయిన బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరినీ కలుసుకునేటందుకు అంటే ఎదురుగా ఉన్న వారిని, డైమండ్ హాలులో కూర్చున్న వారిని, మధువనంలో కూర్చున్న వారిని, జ్ఞానసరోవరంలో కూర్చున్న వారిని, గ్యాలరీలో కూర్చున్న వారిని, దేశవిదేశాలలో దూరంగా కూర్చుని కూడా బాప్‌దాదాని కలుసుకుంటున్నారు బాప్‌దాదా చూస్తున్నారు - అందరూ ఎంతో ప్రేమతో దూరం నుండే చూస్తున్నారు, వింటున్నారు. ఇలా నలువైపుల ఉన్న పిల్లలందరికీ నవయుగం మరియు నవ సంవత్సరం యొక్క కోటానుకోట్ల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. పిల్లలైన మీకు నవయుగం కళ్ళ ఎదురుగా ఉంది కదా! ఈరోజు సంగమయుగంలో ఉన్నారు, రేపు మీ నవయుగంలో రాజ్యాధికారులై రాజ్యం చేస్తారు. ఇంత సమీపంగా అనుభవం అవుతుందా? ఈరోజు మరియు రేపటి విషయం. నిన్న ఉండేది మరియు రేపు మరలా రాబోతుంది. మీ నవయుగం యొక్క స్వర్ణిమ యుగం యొక్క స్వర్ణిమ వస్త్రం ఎదురుగా కనిపిస్తుందా? ఎంత అందంగా ఉంది? స్పష్టంగా కనిపిస్తుంది కదా! ఈరోజు సాధారణ వస్త్రంలో ఉన్నారు రేపు నవయుగం యొక్క సుందర వస్త్రాలలో మెరుస్తూ కనిపిస్తారు. క్రొత్త సంవత్సరం ఒక్కరోజున పరస్పరం బహుమతులు ఇచ్చుకుంటారు. కానీ నవయుగ రచయిత అయిన బాప్‌దాదా మీ అందరికీ బంగారు ప్రపంచాన్ని బహుమతిగా ఇచ్చారు. ఇది అనేక జన్మల బహుమతి. వినాశి బహుమతి కాదు. అవినాశి బహుమతిని పిల్లలైన మీకు బాప్‌దాదా ఇచ్చేసారు. జ్ఞాపకం ఉందా? మర్చిపోలేదు కదా! సెకనులో వచ్చి వెళ్ళగలరు. ఇప్పుడిప్పుడే సంగమయుగానికి, ఇప్పుడిప్పుడే స్వర్ణిమ ప్రపంచానికి వెళ్ళగలుగుతున్నారా? లేక ఆలశ్యం అవుతుందా? మీ రాజ్యం స్మృతిలోకి వస్తుంది కదా!

ఈరోజు వీడ్కోలు ఇచ్చే రోజు. 12 గం॥ల తర్వాత శుభాకాంక్షలు రోజు. వీడ్కోలు రోజున పాత సంవత్సరం యొక్క వీడ్కోలుతో పాటు మీరందరూ ఇంకా వేటిని వీడ్కోలు ఇచ్చారు? సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చారా లేక కొద్ది సమయానికి వీడ్కోలు ఇచ్చారా? పరిశీలన చేసుకున్నారా? బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - సమయం చాలా వేగంగా ముందుకి వెళ్తుంది. కనుక సంవత్సరమంతటి పురుషార్థం తీవ్రంగా ఉందా అని పరిశీలించుకున్నారా? లేక ఒకసారి ఒకవిధంగా, ఇంకోసారి మరోవిధంగా ఉందా? 1. ప్రపంచం యొక్క పరిస్థితుల అనుసారంగా ఇప్పుడు మీ యొక్క రెండు స్వరూపాలను ధారణ చేయండి ఆ రెండు స్వరూపాలు - 1. సర్వుల పట్ల దయాహృదయులుగా అవ్వండి మరియు కళ్యాణకారిగా అవ్వండి 2. దాత యొక్కపిల్లలు కనుక ప్రతీ ఆత్మ పట్ల మాస్టర్ దాతగా అవ్వండి. విశ్వంలోని ఆత్మలు పూర్తిగా శక్తిహీనంగా, దు:ఖీగా, అశాంతితో అరుస్తున్నారు. బాబా ఎదురుగా, పూజ్య ఆత్మలైన మీ ఎదురుగా పిలుస్తున్నారు - కొన్ని సెకనులు మాకు సుఖం ఇవ్వండి అని. శాంతి ఇవ్వండి, ధైర్యం ఇవ్వండి, సంతోషం ఇవ్వండి అని. బాబా, పిల్లల యొక్క దు:ఖాన్ని, అలజడిని చూడలేరు, వినలేరు. పూజ్య ఆత్మలైన మీకు దయ రావటం లేదా? ఇవ్వండి, ఇవ్వండి, ఇవ్వండి... అంటూ అడుగుతున్నారు. దాత యొక్క పిల్లలు కదా కొంచెం సహాయం చేయండి. బాబా కూడా పిల్లలైన మిమ్మల్ని సాథీగా చేసుకుని, మాస్టర్ దాతలుగా చేసి, కుడి భుజంగా చేసుకుని ఇదే సైగ చేస్తున్నారు - విశ్వంలోని ఇంతమంది ఆత్మలకి ముక్తినివ్వాలి కదా! ముక్తిధామానికి వెళ్ళాలి కదా! కనుక ఓ దాత యొక్క పిల్లలూ! మీ యొక్క శుభ సంకల్పం ద్వారా, మనసా శక్తి ద్వారా, లేదా వాచా శక్తి ద్వారా, సంబంధ సంపర్కాల ద్వారా, శుభ భావన, శుభ కామనల ద్వారా, తరంగాల ద్వారా,

Created by Universal Document Converter

వాయుమండలం ద్వారా ఏదొక యుక్తితో ముక్తినివ్వండి. అరుస్తూ ఉన్నారు ముక్తినివ్వండి. బాప్‌దాదా తన కుడి భుజాలకు చెప్తున్నారు - దయ చూపించండి. ఇప్పటి వరకు లెక్క తీయండి. పెద్ద కార్యక్రమాలు చేశారు, కాన్ఫరెన్స్‌లు చేశారు, భారతదేశంలో లేదా విదేశాలలో సేవాకేంద్రాలు కూడా తెరిచారు కానీ మొత్తం విశ్వంలోని ఆత్మలు ఎంతమంది ఉంటారో ఆ లెక్కతో ఎంత శాతం ఆత్మలకి ముక్తిమార్గం చెప్పారు? కేవలం భారతదేశ కళ్యాణకారులా? అయిదు ఖండాలలో ఉన్న విదేశాలలో ఎక్కడెక్కడ సేవాకేంద్రాలు తెరిచారో అక్కడి కళ్యాణకారులేనా లేక విశ్వ కళ్యాణకారులా? విశ్వకళ్యాణం చేసేటందుకు ప్రతి ఒక్కరు బాప్‌దాదాకి భుజాలు, కుడి భుజాలు కదా! ఎవరికైనా ఏదైనా ఇవ్వాలంటే దేనితో ఇస్తాము? చేతులతో ఇస్తారు కదా! అదేవిధంగా బాప్‌దాదాకి మీరు చేతులు కదా! కనుక బాప్‌దాదా తన కుడిభుజాలను అడుగుతున్నారు ఎంత శాతం కళ్యాణం చేశారు అని. చెప్పండి, లెక్క తీయండి, పాండవులు లెక్కలు వేయటంలో తెలివైనవారు కదా! అందువలన బాప్‌దాదా చెప్తున్నారు - ఇప్పుడు స్వ పురుషార్థాన్ని మరియు సేవని భిన్న - భిన్న పద్ధతుల ద్వారా తీవ్రం చేయండి. 2. స్వస్థితిలో కూడా నాలుగు విషయాలు పరిశీలించుకోవాలి - వారినే తీవ్ర పురుషార్థులు అని అంటారు. మొదటి విషయం - నిమిత్తభావం ఉందా? సూక్ష్మమైన నాది అనే భావం ఏదీ లేదు కదా! నాది అనేది లేదు కదా? సాధారణమైన వారికి నేను మరియు నాది అనేవి సాధారణ రూపంలో వస్తాయి. స్థూల రూపంలో వస్తాయి. కానీ బ్రాహ్మణ జీవితంలో నేను మరియు నాది అనే భావం సూక్ష్మంగా వస్తుంది. వారి భాష ఎలా ఉంటుందో తెలుసా? ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, ఇది ఇలా నడుస్తూనే ఉంటుంది, ఇది ఇలా అవ్వాల్సిందే, నడుస్తున్నాము, చేస్తున్నాము .... ఇలా అంటారు. ప్రతి విషయంలో నిమిత్త భావం ఉండాలి. సేవలో అయినా, సంబంధ సంపర్కాలలో అయినా నడవడిక మరియు ముఖంలో నిమిత్త భావం కనిపించాలి. వారి యొక్క మరొక విశేషత - నిర్మానం (గౌరవానికి అతీతం). నిమిత్తం మరియు నిర్మాన భావంతో నవయుగ నిర్మాణం చేయాలి. నిమిత్తం, నిర్మానం మరియు నిర్మాణం మూడు విషయాలు విన్నారు. నాల్గవ విషయం - నిర్వాణం. ఎప్పుడు కావాలంటే అప్పుడు నిర్వాణ ధామానికి (శాంతిధామం) వెళ్ళిపోవాలి. నిర్వాణ స్థితిలో స్థితులైపోవాలి. ఎందుకంటే స్వయం నిర్వాణ స్థితిలో స్థితులైనప్పుడే ఇతరులను నిర్వాణధామానికి తీసుకెళ్ళగలరు. ఇప్పుడు అందరూ ముక్తిని కోరుకుంటున్నారు. విడిపించండి, విడిపించండి అంటూ అరుస్తున్నారు. ఇలా ఈ నాలుగు విషయాలను మంచి శాతంలో జీవితంలో ధారణ చేసిన వారే తీవ్రపురుషార్థి. అప్పుడు బాబా అంటారు - ఓహో పిల్లలూ ఓహో!! అని. మీరు కూడా అంటారు - ఓహో బాబా ఓహో!! ఓహో డ్రామా ఓహో!! ఓహో పురుషార్థం ఓహో!! కానీ ఇప్పుడు ఏమంటున్నారో తెలుసా? తెలుసా? అప్పుడప్పుడు ఓహో అంటున్నారు అప్పుడప్పుడు ఎందుకు అని అంటున్నారు. ఓహో అనడానికి బదులు ఎందుకు అని అంటున్నారు, ఎందుకు అనేది హా హా అయిపోతుంది, కనుక ఎందుకు అనకండి, ఓహో అనండి. మీకు కూడా ఓహో అనేదే ఇష్టం అనిపిస్తుంది కదా! ఓహో అనటం ఇష్టమనిపిస్తుందా లేక ఎందుకు అనటం ఇష్టమనిపిస్తుందా? ఏమి ఇష్టమనిపిస్తుంది? ఓహో. అప్పుడప్పుడు ఎందుకు అనటం లేదా? పొరపాటున వచ్చేస్తుందా? ఎందుకు ఎందుకు? అని డబల్ విదేశీయులు అంటున్నారా? అంటున్నారా? అప్పుడప్పుడు అంటున్నారా? ఎందుకు అని అననివారు చేతులెత్తండి. డబల్ విదేశీయులు చేతులెత్తారు. చాలా కొద్దిమంది ఉన్నారు. మంచిది,

Created by Universal Document Converter

భారతవాసీయులలో కూడా ఓహో ఓహో అనడానికి బదులు ఎందుకు? ఏమిటి అనేవారు చేతులెత్తండి. ఎందుకు, ఏమిటి అని అంటున్నారా? అలా అనమని ఎవరు మీకు చెప్పారు? సంస్కారమా? పాత సంస్కారం మిమ్మల్ని ఎందుకు అని అనమంటుంది కానీ బాబా ఓహో ఓహో అని అనమంటారు. ఎందుకు, ఎందుకు అని అనకూడదు. ఇప్పుడు క్రొత్త సంవత్సరంలో ఏమి చేస్తారు? ఓహో ఓహో అనాలి. అంటారా? లేక అప్పుడప్పుడు ఎందుకు అని అనడానికి అనుమతి ఇవ్వమంటారా? ఎందుకు అనేది మంచిది కాదు. ఎందుకు అనకండి. ఓహో ఓహో అనండి. అనండి ఓహో ఓహో ఓహో. మంచిది. దూరదేశంలో ఉండి వింటున్నారు, చూస్తున్నారు, భారతదేశంలో మరియు విదేశాలలో కూడా దూరంగా ఉంటూ వినే పిల్లలందరినీ అడుగుతున్నాను – ఓహో ఓహో అంటున్నారా లేక ఎందుకు ఎందుకు అని అంటున్నారా? ఈ రోజు వీడ్కోలు పలికే రోజు కదా! పాత సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చే చివరి రోజు. కనుక అందరూ సంకల్పం చేయండి – ఎందుకు అని అనము, ఆలోచించము కూడా. ప్రశ్నార్థకం పెట్టకూడదు. ఆశ్చర్యార్థకం పెట్టకూడదు. బిందువు పెట్టాలి. ప్రశ్నార్థకం వ్రాస్తే ఎంతో వంకరగా ఉంటుంది కానీ బిందువు ఎంతో సహజం. కనుక నయనాలలో బిందువైన బాబాని నింపుకోండి. బాబాని నయనాలలో ఇముడ్చుకోవటం వస్తుందా? వస్తుందా? లేక అమరటం లేదా? పైకి క్రిందకి అవుతుందా? అమరుతుందా? సరే ఏమి చేస్తారు? వేటికి వీడ్కోలు ఇస్తారు? ఎందుకు అనే దానికి వీడ్కోలు ఇచ్చేయాలి. ఎప్పుడూ కూడా ఆశ్చర్యార్థకం కూడా రాకూడదు. ఇది ఎందుకు? ఇలా కూడా జరుగుతుందా, ఇలా జరగకూడదు కానీ ఎందుకు జరుగుతుంది? ఇలా ప్రశ్నార్థకం ఉండకూడదు. ఆశ్చర్యార్థకం కూడా ఉండకూడదు. కేవలం బాబా మరియు నేను అంతే. కొంతమంది పిల్లలు అంటున్నారు ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది అని. బాప్‌దాదాకి చాలా రమణీయ విషయాలను ఆత్మిక సంభాషణలో చెప్తున్నారు. ఎదురుగా అయితే చెప్పలేదు కదా! కనుక ఆత్మిక సంభాషణలో అన్నీ చెప్తారు. కనుక ఏది ఎలా నడిచినా మిమ్మల్ని మీరు అలా నడిపించుకోకూడదు. మీరు ఎగరాలి కనుక నడిచే విషయాలను ఎందుకు చూస్తున్నారు? 3. వగరండి మరియు ఎగిరింపచేయండి. మధ్యలో ఎందుకు అనేది రాకుండా శుభభావన, శుభకామన శక్తిశాలిగా ఉండాలి. అప్పుడు ఎంతటి అశుభభావనలో ఉన్న వారిని అయినా శుభ భావనలోకి మార్చగలరు. పరివర్తన చేయగలిగేటంత శక్తిశాలి శుభ భావన ఉందా? ఒకవేళ వారిని మీరు మార్చలేకపోయినా కానీ మీ శుభభావన, శుభకామన అప్పుడప్పుడు కాకుండా అవినాశిగా ఉంటే మీపై వారి అశుభ భానవ యొక్క ప్రభావం పడదు. కానీ ఇది ఎందుకు జరుగుతుంది, ఎంత వరకు ఇలా జరుగుతుంది, ఎలా జరుగుతుంది. ..... ఇలా ప్రశ్నార్థకంలోకి వెళ్ళిపోతున్నారు దీని వలన శుభ భావన యొక్క శక్తి తగ్గిపోతుంది. వాస్తవానికి శుభభావన లేదా శుభకామన యొక్క సంకల్పానికి చాలా శక్తి ఉంటుంది. చూడండి మీరందరూ బాబా దగ్గరకి వచ్చారు కదా! మీ మొదటి రోజుని జ్ఞాపకం చేస్కోండి బాప్‌దాదా ఏమి చేశారు? పతితులు వచ్చినా, పాపాత్ములు వచ్చినా, సాధారణమైనవారు వచ్చినా, భిన్న – భిన్న వృత్తి కలిగిన వారు వచ్చినా భిన్న భిన్న భావనలు గల వారు వచ్చినా బాప్‌దాదా ఏమి చేశారు? శుభ భావన పెట్టుకున్నారు కదా! మీరు నావారు, మాస్టర్ స్వరశక్తివంతులు, హృదయసింహాసనాధికారులు అని శుభ భావన పెట్టుకున్నారు కదా! శుభ కామన పెట్టుకున్నారు కదా! అప్పుడు మీ మనస్సు ఏమన్నది? నా బాబా. బాబా ఏమన్నారు? నా

Created by Universal Document Converter

పిల్లలూ! అదేవిధంగా మీరు కూడా శుభభావన, శుభకామన పెట్టుకుంటే వారు ఎలా కనిపిస్తారు? కల్పపూర్వపు నా ప్రియ సోదరుడు లేదా సోదరి అని అనిపిస్తుంది. పరివర్తన అయిపోతారు.

ఈ సంవత్సరం విశేషంగా ఏదొకటి చేసి చూపించాలి. కేవలం చేతులెత్తటం కాదు. చేతులెత్తటం చాలా సహజం. మనస్సు యొక్క చేయి ఎత్తాలి. ఎందుకు చాలా పని మిగిలి ఉంది? బాప్‌దాదాకి అయితే విశ్వంలోని ఆత్మల పట్ల చాలా దయాదృష్టి ఉంటుంది. 4. ఇప్పుడు ప్రకృతి కూడా విసిగిపోయింది. ప్రకృతి విసిగిపోయి ఏమి చేస్తుంది? ఆత్మలను విసిగిస్తుంది. బాబా పిల్లలను చూసి దయా భావంలోకి వస్తున్నారు. మీ అందరికీ దయ రావటం లేదా? కేవలం వార్తలు విని నిశ్శబ్దం అయిపోతున్నారా? ఇంతమంది ఆత్మలు శరీరాలను వదిలేశారు అనుకుంటున్నారు అంతేనా? ఆ ఆత్మలు సందేశం నుండి వంచితం అయిపోయాయి కదా! ఇప్పుడు దాతగా అవ్వండి. దయాహృదయులు అవ్వండి. ఈ దయ ఎప్పుడు వస్తుంది అంటే ఈ సంవత్సరం యొక్క ప్రారంభం నుండీ మీలో బేహద్ వైరాగ్యవృత్తిని ధారణ చేయండి. బేహద్ వైరాగ్యవృత్తి కావాలి. ఈ దేహం, దేహ స్మృతి ఉంది అంటే బేహద్ వైరాగ్య వృత్తి లోపంగా ఉంది. చిన్న చిన్న హద్దులోని విషయాలు స్థితిని అలజడి చేస్తున్నాయి, కారణం ఏమిటి? బేహద్ వైరాగ్య వృత్తి లోపంగా ఉంది, తగుల్పాటు ఉంది. వైరాగ్యం లేదు, తగుల్పాటు ఉంది. ఎప్పుడైతే పూర్తిగా బేహద్ వైరాగిగా అవుతారో అనగా వృత్తిలో బేహద్ వైరాగ్యం, దృష్టిలో బేహద్ వైరాగ్యం, సంబంధ సంపర్కాలలో, సేవలో అన్నింటిలో బేహద్ వైరాగిగా అవ్వాలి అప్పుడే ముక్తిధామం యొక్క తలుపులు తెరుచుకుంటాయి. ఇప్పుడు వచ్చే ఆత్మలు మరలా జన్మ తీసుకుంటాయి అంటే తిరిగి దు:ఖీగా అవుతాయి. ముక్తిధామం యొక్క ద్వారాలు తెరిచే నిమిత్తులు మీరే కదా! బ్రహ్మాబాబాకి సహాయకారులు కదా! ముక్తిధామపు ద్వారాలు తెరిచే తాళంచెవి - బేహద్ వైరాగ్యం.

ఇప్పుడు ఇంకా తాళం తెరుచుకోలేదు, అసలు తాళమే తయారవ లేదు. బ్రహ్మాబాబా కూడా ఎదురుచూస్తున్నారు, అడ్వాన్స్‌పార్టీ వాళ్ళు కూడా ఎదురు చూస్తున్నారు. ప్రకృతి కూడా ఎదురుచూస్తుంది. ప్రకృతి బాగా విసిగిపోయింది. మాయ కూడా తన రోజులను లెక్కపెట్టుకుంటుంది. కనుక ఓ మాస్టర్ సర్వశక్తివంతులూ! ఇప్పుడు ఏమి చేయాలో చెప్పండి.

ఈ సంవత్సరం ఏదొక నవీనత చేసి చూపిస్తారు కదా! క్రొత్త సంవత్సరం అంటున్నారు కదా అంటే కొత్తదనం చూపిస్తారు కదా! ఇప్పుడు బేహద్ వైరాగ్యవృత్తిని ధారణ చేయండి. ముక్తిధామం యొక్క తాళంచెవిని తయారు చేయండి. మీరందరు కూడా మొదట ముక్తిధామానికి వెళ్ళాలి కదా! బ్రహ్మాబాబాతో ప్రతిజ్ఞ చేశారు కదా - వెంటే వెళ్తాం, వెంట వస్తాం, వెంటే రాజ్యం చేస్తాం, వెంటే భక్తి చేస్తాం .... అని. కనుక ఇప్పుడు తయారీలు చేయండి. ఈ సంవత్సరంలో చేస్తారా లేక మరో సంవత్సరం కావాలా? ఈ సంవత్సరంలో మాటిమాటికి ధ్యాస పెట్టుకుంటాం అనే వారు చేతులెత్తండి. చేస్తారా? అప్పుడు అడ్వాన్స్‌పార్టీ వాళ్ళు మీకు శుభాకాంక్షలు ఇస్తారు. వారు కూడా అలసిపోయారు. మంచిది. టీచర్స్ ఏమంటారు? ముందు వరుసలో కూర్చున్నవారు ఏమంటారు? ముందు వరుసలో కూర్చున్న పాండవులు మరియు శక్తులలో ఎవరు చేస్తారో వారు చేతులెత్తండి. సగం చేయి ఎత్తటం కాదు, సగం ఎత్తితే సగమే చేస్తారని అర్థం. చేయి పూర్తిగా ఎత్తండి. మంచిది. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. డబల్ విదేశీయులలో కూడా పరస్పరం చూస్కోండి ఎవరు చేయి ఎత్తలేదో చూడండి. దూరం నుండి కనిపించదు కదా! మంచిది. సింధ్ గ్రూపు వారు

Created by Universal Document Converter

కూడా చేతులెత్తుతున్నారు, అద్భుతం. మీరు కూడా చేస్తారా? సింధీ గ్రూపు వారు చేస్తారా? అయితే డబల్ శుభాకాంక్షలు. చాలా మంచిది. ఒకరికొకరు సహయోగం ఇచ్చుకుంటూ, శుభ భావనతో సైగ చేసుకుంటూ చేయి చేయి కలుపుకుని చేయాల్సిందే. (సభలో ఎవరో పెద్దగా అరిచారు) అందరూ కూర్చోండి. కొత్తదేమీ కాదు. మంచిది. మధువనంవారు చేతులెత్తండి. మంచిది పైనుండి వినేవారు కూడా చేతులెత్తుతున్నారు. దేశవిదేశాల వారు కూడా చేతులెత్తుతున్నారు. మంచిది. సంఘటనలో శక్తి ఉంటుంది. ఒకరికొకరు శుభ భావనతో సైగ చేస్కోండి కానీ నోటితో చెప్పవద్దు. చెప్తే గొడవ జరుగుతుంది. కనుక శుభ భావనతో సైగ చేయండి. శుభ భావనతో సైగ ఎలా చేయాలో తెలుసు కదా! చేయగలరా? మంచిది. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, బాప్‌దాదా ఏదైతే డైమండ్ హాల్ తయారు చేయించారో అది సఫలం చేస్తున్నారు. అందువలన సఫలత భవ!

5. ప్రతి సెకనుని, ప్రతి సంకల్పాన్ని, ప్రతి మాటని, ప్రతి అడుగుని, ప్రతి వస్తువుని సఫలం చేస్కోండి మరియు చేయించండి. 12 గంటల తర్వాత క్రొత్త సంవత్సరంలో బాప్‌దాదా ద్వారా లభించు మొదటి వరదానం - సఫలత భవ! సంకల్పం కూడా అసఫలం కాకూడదు. ఎందుకంటే మీ యొక్క ఒక శుభ సంకల్పం విశ్వకళ్యాణం చేసేది. అంత అమూల్యమైనది. ఒక సెకను కూడా విశ్వ కళ్యాణానికి ఆధారం. అందువలన సఫలం చేస్కోండి, సఫలతామూర్తులు అవ్వండి. ఏదైతే సెకను గడిచిందో, ఏదైతే సంకల్పం నడిచిందో అది సఫలం అయ్యిందా? అని పరిశీలన చేసుకోండి. ఎక్కువమంది అందరూ పట్టాపై కూర్చున్నారు. వారు పట్టపురాణులు. వీరు కుర్చీరాణులు (కుర్చీపై కూర్చున్నవారు). వీరు కూర్చీరాజులు మరియు రాణులు మీరు పట్టారాణులు. మజాగా ఉంది కదా! అలసిపోలేదు కదా? ఎందుకంటే ఈ రోజు చాలా సమయం కూర్చున్నారు కదా! మధ్యాహ్నం మూడు గంటల నుండే స్థలం వెతుక్కుని కూర్చున్నారు. బాప్‌దాదా అన్నీ చూస్తూ ఉంటారు. ఎవరైతే మూడు, నాలుగు గంటలకే హాల్‌లోకి వచ్చి కూర్చున్నారో వారు చేతులెత్తండి. టీ.వి.లో చూడండి ఎంతమంది ఉన్నారో! అందరూ చేతులెత్తుతున్నారు. కొందరు మూడు గంటలకి వచ్చారు, కొందరు నాలుగు గంటలకి వచ్చారు. మూడు గంటలకి వచ్చిన వారికి వరదానం - త్రిలోకనాథులు. భక్తిలో చాలా శ్రమ చేశారు కదా! సంవత్సరంలో ఒక్కసారి ఇక్కడ కూడా చేస్తున్నారు. మీ రాజ్యంలో ఇలా ఉండదు. అక్కడ బాబా రారు, మీరూ రారు. ఇక కూర్చునేది ఏముంటుంది? కనుక ఇప్పుడే దీనిలోని మజా పొందండి. పట్టాపై కూర్చోలేదు మీరు, బాబాఅయితే తన హృదయ సింహాసనంపై ఉన్నట్లు చూస్తున్నారు. దృశ్యం మాత్రం చాలా బావుంది. అందరూ బిందువులుగా అయ్యి కూర్చున్నారు. చలి అనిపిస్తుందా? చలి పారిపోయింది కదా? మంచిది.

ఇప్పుడిప్పుడే సెకనులో బిందువుగా అయ్యి బిందువైన బాబాని జ్ఞాపకం చేయండి. మిగిలిన విషయాలకు బిందువు పెట్టేయండి. పెట్టగలుగుతున్నారా? కేవలం ఒక్క సెకనులో నేను బాబా వాడిని, బాబా నావాడు అంతే. మంచిది.

**నలువైపుల ఉన్న నవయుగ యజమానులైన సర్వ పిల్లలకు, నలువైపుల క్రొత్త సంవత్సరం జరుపుకోవాలనే ఉత్సాహ ఉల్లాసాలలో ఉన్న పిల్లలకు, సదా ఎగురుతూ, ఎగిరింపచేస్తూ ఎగిరే కళలో ఉండే పిల్లలకు, సదా తీవ్ర పురుషార్థం ద్వారా విజయీమాలలో మణులుగా అయ్యే విజయీరత్నాలకు బాప్‌దాదా యొక్క నవ సంవత్సరం మరియు నవయుగ యొక్క ఆశీర్వాదాలతో పాటు కోటానుకోట్ల శుభాకాంక్షలు పళ్ళాలతో నింపి ఇస్తున్నారు. శుభాకాంక్షలు. ఒక చేతి చప్పట్లు కొట్టండి. మంచిది.**

Created by Universal Document Converter

## ప్రశ్నలు

1. ప్రపంచం యొక్క పరిస్థితుల అనుసారంగా ఇప్పుడు ఏ రెండు స్వరూపాలను ధారణ చేయాలి?
2. తీవ్ర పురుషార్థానికి ఏ నాలుగు విషయాలను ధారణ చేయాలి?
3. అశుభం యొక్క ప్రభావం నుండి రక్షించుకునే సాధనం ఏమిటి?
4. ప్రకృతి అలజడి చేసినప్పుడు ఆ సమయంలో ఏ స్వరూపం ద్వారా సేవ చేయాలి? దానికి ఆధారం ఏమిటి?
5. ఈ సంవత్సరంలో బాప్‌దాదా ద్వారా లభించిన [illegible] కానుక ఏమిటి?

Created by Universal Document Converter